# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ఎనిమిదవ కాండము

**[ తెలుగు ]**

## ترجمة معاني القرآن الكريم - الجزء 8

[اللغة التلغو ]


**రబువ జాలియాత్**

**الجاليات بالربوة**

**అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్**

**ترجمة: - إقبال أحمد**

**పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ**

**مراجعة: مولانا عبد السلام أمري**



**రబువ జాలియాత్ - రియాద్**

**المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض**

**2009 –1430**



islamhouse.com

**8**

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# ఎనిమిదవ భాగం - వలౌఅన్ననా

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

**ఇ దా ర  ఫి క్రె  ఆ ఖి ర త్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

**8**

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)*
*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''*

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# ఎనిమిదవ భాగం - వలౌఅన్ననా

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ



ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

111-127

(111) ఒకవేళ మేము వారి వైపు దైవ దూతలను అవతరింపజేసినా, శవాలు వారితో మాట్లాడినా, సమస్త వస్తువుల్నీ వారి ముందు ప్రోగు చేసిపెట్టినా కూడా వారు విశ్వసించేవారు కారు. అయితే అల్లాహ్ సంకల్పిస్తే తప్ప. కాని వారిలో చాలా మంది ప్రగల్భాలు పలికేవారున్నారు. (112) ఇదే విధంగా మేము ప్రతి ప్రవక్తకు మానవుల మరియు జిన్నాతుల నుండి షైతానులను శత్రువులుగా చేసాము. ప్రజలను మోసగించే ఉద్దేశంతో వారు సంతోషకరమైన మాటలను పరస్పరం వినిపించుకుంటు ఉంటారు. ఒక వేళ నీ ప్రభువు సంకల్పిస్తే, వారు ఎన్నటికీ అలా చెయ్యలేరు కనుక వారినీ వారి ప్రగల్భాలను వదలి పెట్టు. (113) ఎందుకంటే పరలోకాన్ని విశ్వసించని హృదయాలు ఆ వైపునకు మొగ్గు చూపాలని, వారు దాన్ని ఇష్టపడాలని, వారు చేస్తున్న పాపాలను చేస్తూ పోవాలని. (114) నేను అల్లాహ్‌ను కాదని తీర్పు చెప్పే ఇతరుల కోసం వెతకాలా ? వాస్తవానికి ఆయన మీ వద్దకు వివరంగా ఉన్న గ్రంథాన్ని అవతరింపజేసినప్పటికీ ? మేము గ్రంథం ప్రసాదించిన వారికి తెలుసు'' ఈ గ్రంథం సత్యం ఆధారంగా నీ ప్రభువు తరవు నుండే అవతరించిందని, కనుక నీవు అనుమానించే వారిలో చేరిపోకు. (115) నీ ప్రభువు వాక్కు సత్యంగా ధర్మంగా సంపూర్ణమైనది. ఆయన ఆదేశాలను మార్చేవారు ఎవరూ లేరు. ఆయన అన్నీ వినేవాడు, అన్నీ తెలిసిన వాడు. (116) ఓ ప్రవక్తా ! ఒక వేళ నీవు భూమిపై నివసించేవారిలో అధిక సంఖ్యాకులకు విధేయత చూపితే, వారు నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తారు. కేవలం వారు అనుమానాలను ఊహలను మాత్రమే అనుసరిస్తున్నారు. (117) వాస్తవం ఏమిటంటే నీ ప్రభువుకే బాగా తెలుసు, ఎవరు అతని మార్గం నుండి తప్పుకుంటున్నారో, ఇంకెవరు రుజుమార్గం పై ఉన్నారో. (118) మీరు అల్లాహ్ ఆయతులను

وَلَوْ أَنَّنَا نَزَّلْنَا إِلَيْهِمُ الْمَلٰٓئِكَةَ وَكَلَّمَهُمُ الْمَوْتٰى
وَحَشَرْنَا عَلَيْهِمْ كُلَّ شَيْءٍ قُبُلًا مَّا كَانُوا لِيُؤْمِنُوٓا
إِلَّآ أَنْ يَّشَآءَ اللّٰهُ وَلٰكِنَّ أَكْثَرَهُمْ يَجْهَلُونَ ﴿١١١﴾
وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا شَيٰطِينَ الْإِنْسِ
وَالْجِنِّ يُوحِي بَعْضُهُمْ إِلٰى بَعْضٍ زُخْرُفَ الْقَوْلِ
غُرُورًا ۚ وَلَوْ شَآءَ رَبُّكَ مَا فَعَلُوهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ ﴿١١٢﴾
وَلِتَصْغٰٓى إِلَيْهِ أَفْئِدَةُ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْاٰخِرَةِ
وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوا مَا هُمْ مُّقْتَرِفُونَ ﴿١١٣﴾ أَفَغَيْرَ
اللّٰهِ أَبْتَغِي حَكَمًا وَّهُوَ الَّذِيٓ أَنْزَلَ إِلَيْكُمُ
الْكِتٰبَ مُفَصَّلًا ۚ وَالَّذِينَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ
يَعْلَمُونَ أَنَّهُ مُنَزَّلٌ مِّنْ رَّبِّكَ بِالْحَقِّ فَلَا تَكُونَنَّ
مِنَ الْمُمْتَرِينَ ﴿١١٤﴾ وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَّ
عَدْلًا ۚ لَا مُبَدِّلَ لِكَلِمٰتِهِ ۚ وَهُوَ السَّمِيعُ
الْعَلِيمُ ﴿١١٥﴾ وَإِنْ تُطِعْ أَكْثَرَ مَنْ فِي الْأَرْضِ
يُضِلُّوكَ عَنْ سَبِيلِ اللّٰهِ ۚ إِنْ يَّتَّبِعُونَ إِلَّا الظَّنَّ
وَإِنْ هُمْ إِلَّا يَخْرُصُونَ ﴿١١٦﴾ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ
مَنْ يَّضِلُّ عَنْ سَبِيلِهِ ۚ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿١١٧﴾
فَكُلُوا مِمَّا ذُكِرَ اسْمُ اللّٰهِ عَلَيْهِ إِنْ كُنْتُمْ بِاٰيٰتِهِ
مُؤْمِنِينَ ﴿١١٨﴾ وَمَا لَكُمْ أَلَّا تَأْكُلُوا مِمَّا ذُكِرَ اسْمُ
اللّٰهِ عَلَيْهِ وَقَدْ فَصَّلَ لَكُمْ مَّا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا
مَا اضْطُرِرْتُمْ إِلَيْهِ ۚ وَإِنَّ كَثِيرًا لَّيُضِلُّونَ بِأَهْوَآئِهِمْ
بِغَيْرِ عِلْمٍ ۚ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِالْمُعْتَدِينَ ﴿١١٩﴾
وَذَرُوا ظَاهِرَ الْإِثْمِ وَبَاطِنَهُ ۚ إِنَّ الَّذِينَ يَكْسِبُونَ
الْإِثْمَ سَيُجْزَوْنَ بِمَا كَانُوا يَقْتَرِفُونَ ﴿١٢٠﴾ وَلَا تَأْكُلُوا
مِمَّا لَمْ يُذْكَرِ اسْمُ اللّٰهِ عَلَيْهِ وَإِنَّهُ لَفِسْقٌ ۚ وَإِنَّ
الشَّيٰطِينَ لَيُوحُونَ إِلٰٓى أَوْلِيٰٓئِهِمْ لِيُجَادِلُوكُمْ ۚ وَإِنْ

أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ لَمُشْرِكُونَ ﴿١٢١﴾ أَوَمَنْ كَانَ مَيْتًا
فَأَحْيَيْنَاهُ وَجَعَلْنَا لَهُ نُورًا يَمْشِي بِهِ فِي النَّاسِ
كَمَنْ مَثَلُهُ فِي الظُّلُمَاتِ لَيْسَ بِخَارِجٍ مِنْهَا ۚ
كَذَٰلِكَ زُيِّنَ لِلْكَافِرِينَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٢٢﴾ وَكَذَٰلِكَ
جَعَلْنَا فِي كُلِّ قَرْيَةٍ أَكَابِرَ مُجْرِمِيهَا لِيَمْكُرُوا فِيهَا ۖ
وَمَا يَمْكُرُونَ إِلَّا بِأَنْفُسِهِمْ وَمَا يَشْعُرُونَ ﴿١٢٣﴾ وَإِذَا
جَاءَتْهُمْ آيَةٌ قَالُوا لَنْ نُؤْمِنَ حَتَّىٰ نُؤْتَىٰ مِثْلَ مَا
أُوتِيَ رُسُلُ اللَّهِ ۘ اللَّهُ أَعْلَمُ حَيْثُ يَجْعَلُ رِسَالَتَهُ ۗ
سَيُصِيبُ الَّذِينَ أَجْرَمُوا صَغَارٌ عِنْدَ اللَّهِ وَعَذَابٌ
شَدِيدٌ بِمَا كَانُوا يَمْكُرُونَ ﴿١٢٤﴾ فَمَنْ يُرِدِ اللَّهُ أَنْ
يَهْدِيَهُ يَشْرَحْ صَدْرَهُ لِلْإِسْلَامِ ۖ وَمَنْ يُرِدْ أَنْ
يُضِلَّهُ يَجْعَلْ صَدْرَهُ ضَيِّقًا حَرَجًا كَأَنَّمَا يَصَّعَّدُ
فِي السَّمَاءِ ۚ كَذَٰلِكَ يَجْعَلُ اللَّهُ الرِّجْسَ عَلَى الَّذِينَ
لَا يُؤْمِنُونَ ﴿١٢٥﴾ وَهَٰذَا صِرَاطُ رَبِّكَ مُسْتَقِيمًا ۗ
قَدْ فَصَّلْنَا الْآيَاتِ لِقَوْمٍ يَذَّكَّرُونَ ﴿١٢٦﴾ لَهُمْ دَارُ
السَّلَامِ عِنْدَ رَبِّهِمْ ۖ وَهُوَ وَلِيُّهُمْ بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٢٧﴾

విశ్వసించేవారే అయితే, అల్లాహ్ పేరు స్మరించబడిన వాటినే తినండి. (119) మీరు అల్లాహ్ పేరు స్మరించబడిన వస్తువును తినకపోవటానికి అసలు కారణం ఏమిటి ? గత్యంతరం లేని పరిస్థితుల్లో తప్ప, అల్లాహ్ నిషేధించిన వస్తువులన్నింటి గూర్చి తెలియజేసాడు. చాలా మంది జ్ఞానం లేకపోయినా కేవలం తమ మనోకాంక్షలకు లోనయి ఇతరులను మార్గభ్రష్టులుగా చేస్తారు. మితిమీరి ప్రవర్తించే ఇలాంటి వారిని గురించి నీ ప్రభువుకు బాగా తెలుసు. (120) మీరు బహిరంగమైన మరియు రహస్యమైన పాపాలకు దూరంగా ఉండండి. పాపాలు చేసేవారు తమ సంపాదనకు ప్రతి ఫలం తప్పకుండా పొంది తీరుతారు. (121) అల్లాహ్ పేరు స్మరింపబడని వాటిని తినకండి. ఎందుకంటే ఇది మహాపాపం. మీతో కయ్యానికి దిగటానికి గాను షైతానులు తమ సహచరుల మనస్సులలో అనుమానాలను, అపోహలను ప్రేరేపిస్తారు. ఒక వేళ మీరు వారి పట్ల విధేయత చూపితే నిస్సందేహంగా మీరూ ముష్రికులే. (122) చచ్చిపడి ఉన్న వ్యక్తిని మేము ప్రాణం పోసి జ్యోతిని ప్రసాదించగా, దాని ద్వారా ప్రజల మధ్య జీవితం గడిపే వ్యక్తీ, అంధకారాల్లో కూరుకు పోయి వాటి నుండి బయటకు రాలేని వ్యక్తీ సమానులా ? ఈ విధంగా అవిశ్వాసులకు వారి పాపాలు ఆకర్షణీయమైనవిగా చేయబడ్డాయి (123) ఇంకా ఇదే విధంగా ప్రతి పట్టణంలోనూ, దానిలో ఉన్న మహా నేరస్తులను అక్కడ తమ కుతంత్రాలనూ, మోసాలను పన్నటానికి నియమించాము, వాస్తవానికి వారు తమకు తామే మోసానికి గురి చేసుకుంటారు. కాని వాళ్ళు దాన్ని గమనించరు. (124) వారి వద్దకు ఏదైనా వాక్యం వచ్చినపుడు వారు'' అల్లాహ్ ప్రవక్తలకు ఇవ్వబడినటువంటిదే మాకూ ఇవ్వబడనంతవరకు, మేము విశ్వసించము.'' అని అంటారు. తన సందేశ ప్రచార బాధ్యత ఎవరి ద్వారా తీసుకోవాలో అల్లాహ్‌కే బాగా తెలుసు. త్వరలోనే నేరస్తులు తమ పన్నాగాలకు ఫలితంగా అల్లాహ్ వద్ద తీవ్ర పరాభవము, కఠిన శిక్షా చవి చూస్తారు. (125) ఎందుకంటే అల్లాహ్ తాను రుజుమార్గం చూపదలచిన వ్యక్తి హృదయాన్ని ఇస్లామ్ కొరకు తెరచివేస్తాడు. తాను మార్గభ్రష్టుడుగా చేయదలచిన వ్యక్తి హృదయాన్ని ఇరుకుగా చేసి అతనికి ఎత్తైన ప్రదేశం వైపు ఎక్కుతున్నట్లు అనిపిస్తుంది. ఈ విధంగా అల్లాహ్ సత్యం నుండి వెను తిరిగే, ద్వేషించే మనస్తత్వం అనే మాలిన్యాన్ని అవిశ్వాసులపై రుద్దుతాడు. (126) వాస్తవమేమిటంటే ఇది నీ ప్రభువు యొక్క రుజుమార్గం. మేము వాక్యాలను హితబోధను స్వీకరించేవారి కొరకు స్పష్టపరిచాము. (127) వారి ప్రభువు వద్ద వారి కొరకు శాంతి నిలయం ఉంది. వారి సరియైన ప్రవర్తన కారణంగా ఆయన వారి సంరక్షకుడుగా ఉంటాడు.

వెనుకటి వాక్యాల్లో ఏకత్వం, తీర్పుదినం మరియు దైవదౌత్యం యొక్క నమ్మకాలను సాక్ష్యాధారాల ద్వారా నిరూపించడం జరిగింది. కాని అవిశ్వాసులు, విగ్రహారాధకులు దాన్ని తిరస్కరించారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో మనసులో అంధకారం ఉన్న వారి ముందు మహిమలైనా, స్పష్టమైన సాక్ష్యాధారాలైనా ఏ మాత్రం పని చేయవని చెప్పటం జరిగింది. ఎందుకంటే సూర్యుని వెలుగులో కూడా ఒక అంధుడు ఏ వస్తువునూ చూడలేడు. అయితే సూర్యుని వెలుగులో ప్రతి వస్తువూ కనబడుతుంది. అందువల్ల అదే విధంగా అంధమనస్కులు స్పష్టమైన సాక్ష్యాధారాల మరియు, దైవ మహిమల వెలుగులో సత్యాన్ని చూడలేరు.

<u>వ్యాఖ్యానం :</u> 112,113 – వహీ అంటే రహస్యం అని అర్థం, మానవులనూ, జిన్నాతులనూ, మార్గభ్రష్టులుగా చేసేందుకు పరస్పరం కుతంత్రాలను నేర్పుతారు. దీని ద్వారా ప్రజలను మోసాలకు, కుతంత్రాలకు గురి చేయడానికి, ఈ సాధారణమైన విషయాన్ని మనం చూస్తూ ఉంటాం చెడు కార్యాల్లో ప్రజలు పరస్పరం సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఈ విధంగా చెడు చాలా తొందరగా వ్యాపిస్తుంది. అల్లాహ్ మాత్రం షైతానుల ప్రయత్నాలను విఫలం చేసే శక్తి గలవాడు. కాని ఆయన బలవంతంగా అలా చేయడు. ఎందుకంటే అలా చేయడం దైవ నియమావళికి విరుద్ధం. అతను తన శక్తి ద్వారా అవలంభించాడు. దాని రహస్యాలను గురించి కేవలం అతనికే తెలుసు.

113–లో ఇలాంటి వారే షైతానీ ఆలోచనలకు గురవుతారని ఇంకా, తీర్పు దినాన్ని విశ్వసించని వారే దానికి ఇష్టపడతారని ఇంకా దాని ప్రకారం అమలు చేస్తారని, వాస్తవం ఏమిటంటే ఏ విధంగా ప్రజల్లో తీర్పు దినం గురించి నమ్మకం తగ్గుతుందో అదే విధంగా ప్రజలు షైతాను వలలో చిక్కుకుపోతున్నారు.

116 లో ఖుర్ఆన్ బోధించిన వస్తవాన్ని కూడా ప్రతి కాలంలో దర్శించవచ్చు. ఇంకోచోట అల్లాహ్ ఇలా ఆదేశించాడు. అరబిక్ ........................ మీరు కోరుతున్నా చాలా మంది విశ్వసించేవారు కారు. దీని వల్ల తెలిసిందేమిటంటే రుజుమార్గం పై నడిచేవారు ఎప్పుడూ అల్పంగానే ఉంటారు. దీని వల్ల కూడా తెలిసిన విషయం ఏమిటంటే సత్యాసత్యాల ప్రామాణికత సాక్ష్యాధారాల ద్వారా జరుగుతుంది. ప్రజల అధిక సంఖ్య, అల్పసంఖ్య ప్రామాణికతకు మూలాలు కావు. అధిక సంఖ్యాకులు అవలంభించింది సత్యం కాదు. అల్ప సంఖ్యాకులు అవలంభించింది. అసత్యం కాదు. ఈ వాక్యం ద్వారా ఇంకోవిషయం అంటే సత్యవంతులు అల్పసంఖ్యలో ఉంటారని అసత్యవంతులు అధిక సంఖ్యలో ఉంటారని తెలువబడింది. దీన్ని సమర్థించడానికి ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' నా ఉమ్మత్ 73 వర్గాలుగా విభజించబడుతుంది. వీటిలో కేవలం ఒక్క వర్గం స్వర్గంలో ప్రవేశిస్తుంది. మిగతా వారందరూ నరకంలోనికి వెళతారు. ఆ వర్గం చిహ్నం ఏమిటంటే నా మరియు నా సహాబాల పద్ధతిపై అమలు చేస్తారు. (అబూదావూద్, తిర్మిజీ).

ఇదే విధంగా ఈనాడు ప్రజాస్వామ్యం గురించి చాలా చర్చలు వింటున్నాము. ఖుర్ఆన్ వివరించిన ఈ నియమాల వల్ల ప్రజాస్వామ్యానికి వ్యతిరేకత కూడా తెలుస్తుంది. అందువల్ల ప్రజాస్వామ్యం అధిక సంఖ్యాకుల నిర్ణయం మరియు వారి మనోకాంక్షల పేరని మరియు ప్రజల్లో అధిక సంఖ్య రుజు మార్గానికి దూరమైన వాళ్ళదేనని తెలుస్తుంది. అందువల్ల వారి వెనుక నడిచే వారు కూడా మార్గభ్రష్టులే అయి ఉంటారు. రుజుమార్గంలో ఉన్నవారు కాదు. (అహ్సనుల్‌బయాన్)

122 లో అరబిక్................... ఇలా ఉంది. ఇక్కడ మరణం అంటే అజ్ఞానం మరియు ఊహాశక్తి లేకపోవటం అని అర్థం. ఇంకా జీవితం అంటే జ్ఞానం, గ్రహణశక్తి, సత్యప్రియత్వం, ఏ వ్యక్తికి తప్పొప్పులను గ్రహించే శక్తి ఉండదో, ఇంకా ఎవరికి రుజుమార్గం అంటే ఏమిటో తెలియదో అలాంటి వ్యక్తి చూడ్డానికి బ్రతికున్నా అలాంటి వ్యక్తి మానవ జీవితం గడపలేడు. అతన్ని బతికున్న జంతువు అనగలము. కాని బ్రతికున్న ఒక మానవుడు అనలేము. వాస్తవంగా మానవుడే సత్యాసత్యాలను గ్రహిస్తాడు. పాపపుణ్యాలను గూర్చి ఆలోచిస్తాడు.

125 వ వాక్యం - అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ఈ వాక్యం అవతరించబడినపుడు ప్రవక్త (స) సహాబాలతో ఇలా అన్నారు. ''అల్లాహ్ విశ్వాసుని మనసులో వెలుగును ప్రసాదింపజేస్తాడు. దాని ద్వారా అతని మనసు సత్యాన్ని చూడటానికి, అర్థం చేసుకోటానికి, స్వీకరించటానికి తెరచుకుంటుంది. ''దీనికి సహాబాలు ఇలా ప్రశ్నించారు. '' దీని గురించి ఏదైనా సూచన ఉందా ?'' దాని ద్వారా అతను పోల్చుకోబడటానికి'' ప్రవక్త (స) ఇలా అన్నారు. '' అవును ఉంది అతని ఆలోచనలు, కోరికలు అన్నీ తీర్పుదినం మరియు దాని అనుగ్రహాలవైపే ఉంటాయి. ప్రాపంచిక మనోకాంక్షలకూ, సుఖాలకు దూరంగా ఉంటాడు. ఇంకా చావు రాకముందే చావుకు సన్నాహాలు చేస్తూ ఉంటాడు. ఇంకా ఇలా అన్నారు.'' అతని మనస్సు చిన్నదవడం అంటే అందులో సత్యానికీ, సత్కార్యాలకు ఎలాంటి చోటు ఉండదు.'' ఇంకా అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''అతనికి అల్లాహ్ బోధనలు వింటున్నప్పుడు, భయంగా ఉంటుంది. ఇంకా విగ్రహారాధన మరియు తిరస్కారానికి సంబంధించిన విషయాలు విన్నప్పుడు ఆశక్తికరంగా ఉంటుంది.''

---

**128-140 వాక్యాలు**

(128) అల్లాహ్ వారందరినీ సమావేశపరిచే దినమున జిన్నాతులను ఉద్దేశిస్తూ ఇలా అంటారు. ''ఓ జిన్నాతులారా ! మీరు మానవజాతిని పూర్తిగా వాడుకున్నారు.'' మానవులలోని వారి మిత్రులు ఇలా విన్నవించుకుంటారు.'' ఓ మా ప్రభూ ! మేమంతా పరస్పరం బాగా లాభం పొందాము. నీవు మా కొరకు నిర్ణయించిన సమయానికి మేము చేరుకున్నాము.'' అల్లాహ్ అంటాడు.'' అగ్ని మాత్రమే మీ నివాసం అందులో మీరు ఎల్లప్పుడూ ఉంటారు.'' కాని అల్లాహ్ కోరినంత కాలం. నిస్సందేహంగా నీ ప్రభువు వివేకవంతుడు, జ్ఞానవంతుడూను. (129) ఈ విధంగా మేము దుర్మార్గులను పరస్పరం సహచరులుగా చేస్తాము. వారి సంపాదనకు కారణంగా, (130) ఓ జిన్నాతులారా ! ఓ మానవులారా ! మా వాక్యాలను మీకు వినిపించే మరియు ఈనాటి కలయిక గురించి హెచ్చరించే ప్రవక్తలు మీ వద్దకు మీ నుండే రాలేదా ? వారు ఇలా

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا ۚ يٰمَعْشَرَ الْجِنِّ قَدِ اسْتَكْثَرْتُمْ
مِّنَ الْإِنْسِ ۚ وَقَالَ أَوْلِيٰٓؤُهُمْ مِّنَ الْإِنْسِ رَبَّنَا
اسْتَمْتَعَ بَعْضُنَا بِبَعْضٍ وَّبَلَغْنَآ أَجَلَنَا الَّذِيٓ
أَجَّلْتَ لَنَا ۚ قَالَ النَّارُ مَثْوٰىكُمْ خٰلِدِيْنَ فِيْهَآ إِلَّا
مَا شَآءَ اللّٰهُ ۗ إِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ۝ وَكَذٰلِكَ
نُوَلِّيْ بَعْضَ الظّٰلِمِيْنَ بَعْضًا بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝
يٰمَعْشَرَ الْجِنِّ وَالْإِنْسِ أَلَمْ يَأْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ
يَقُصُّوْنَ عَلَيْكُمْ اٰيٰتِيْ وَيُنْذِرُوْنَكُمْ لِقَآءَ يَوْمِكُمْ
هٰذَا ۗ قَالُوْا شَهِدْنَا عَلٰٓى أَنْفُسِنَا وَغَرَّتْهُمُ
الْحَيٰوةُ الدُّنْيَا وَشَهِدُوْا عَلٰٓى أَنْفُسِهِمْ أَنَّهُمْ كَانُوْا

كٰفِرِيْنَ ﴿١٣٠﴾ ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ مُهْلِكَ الْقُرٰى
بِظُلْمٍ وَّ اَهْلُهَا غٰفِلُوْنَ ﴿١٣١﴾ وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا
عَمِلُوْا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿١٣٢﴾ وَرَبُّكَ
الْغَنِيُّ ذُو الرَّحْمَةِ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَسْتَخْلِفْ
مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ
قَوْمٍ اٰخَرِيْنَ ﴿١٣٣﴾ اِنَّ مَا تُوْعَدُوْنَ لَاٰتٍ ۙ وَّمَآ اَنْتُمْ
بِمُعْجِزِيْنَ ﴿١٣٤﴾ قُلْ يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ
عَامِلٌ ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ تَكُوْنُ لَهٗ عَاقِبَةُ
الدَّارِ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿١٣٥﴾ وَجَعَلُوْا لِلّٰهِ مِمَّا
ذَرَاَ مِنَ الْحَرْثِ وَالْاَنْعَامِ نَصِيْبًا فَقَالُوْا هٰذَا
لِلّٰهِ بِزَعْمِهِمْ وَهٰذَا لِشُرَكَآئِنَا ۚ فَمَا كَانَ لِشُرَكَآئِهِمْ
فَلَا يَصِلُ اِلَى اللّٰهِ ۚ وَمَا كَانَ لِلّٰهِ فَهُوَ يَصِلُ اِلٰى
شُرَكَآئِهِمْ ؕ سَآءَ مَا يَحْكُمُوْنَ ﴿١٣٦﴾ وَكَذٰلِكَ زَيَّنَ لِكَثِيْرٍ
مِّنَ الْمُشْرِكِيْنَ قَتْلَ اَوْلَادِهِمْ شُرَكَآؤُهُمْ لِيُرْدُوْهُمْ
وَلِيَلْبِسُوْا عَلَيْهِمْ دِيْنَهُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ مَا فَعَلُوْهُ
فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿١٣٧﴾ وَقَالُوْا هٰذِهٖۤ اَنْعَامٌ
وَّحَرْثٌ حِجْرٌ ۖ لَّا يَطْعَمُهَآ اِلَّا مَنْ نَّشَآءُ بِزَعْمِهِمْ
وَاَنْعَامٌ حُرِّمَتْ ظُهُوْرُهَا وَاَنْعَامٌ لَّا يَذْكُرُوْنَ
اسْمَ اللّٰهِ عَلَيْهَا افْتِرَآءً عَلَيْهِ ؕ سَيَجْزِيْهِمْ بِمَا
كَانُوْا يَفْتَرُوْنَ ﴿١٣٨﴾ وَقَالُوْا مَا فِيْ بُطُوْنِ هٰذِهِ
الْاَنْعَامِ خَالِصَةٌ لِّذُكُوْرِنَا وَمُحَرَّمٌ عَلٰٓى اَزْوَاجِنَا ۚ
وَاِنْ يَّكُنْ مَّيْتَةً فَهُمْ فِيْهِ شُرَكَآءُ ؕ سَيَجْزِيْهِمْ
وَصْفَهُمْ ؕ اِنَّهٗ حَكِيْمٌ عَلِيْمٌ ﴿١٣٩﴾ قَدْ خَسِرَ الَّذِيْنَ
قَتَلُوْۤا اَوْلَادَهُمْ سَفَهًا بِغَيْرِ عِلْمٍ وَّحَرَّمُوْا مَا
رَزَقَهُمُ اللّٰهُ افْتِرَآءً عَلَى اللّٰهِ ؕ قَدْ ضَلُّوْا وَمَا كَانُوْا
مُهْتَدِيْنَ ﴿١٤٠﴾

అంటారు.'' అవును వచ్చారు, మాకు వ్యతిరేకంగా స్వయంగా మేమే సాక్ష్యం ఇస్తున్నాము. వాస్తవం ఏమిటంటే ప్రాపంచిక జీవితం వారిని మోసానికి గురి చేసింది. కాని ఆనాడు తాము అవిశ్వాసులమని స్వయంగా వారే సాక్ష్యమిస్తారు. (131) ఇలా ఎందుకంటే, ప్రజలు ఏమీ తెలియని స్థితిలో ఉన్నపుడు నీ ప్రభువు వారి పట్టణాలను అధర్మంగా నాశనం చెయ్యడు. (132) ప్రతి వ్యక్తి స్థానం అతడు చేసే పనులను బట్టి ఉంటుంది. నీ ప్రభువు ప్రజల పనులు తెలియకుండా లేడు. (133) నీ ప్రభువు అక్కరలేనివాడు, దయాగుణం గలవాడు. ఒక వేళ ఆయన తలచుకుంటే మిమ్మల్ని తొలగించి, మీ స్థానంలో తాను కోరిన వారిని తీసుకువస్తాడు మిమ్మల్ని వేరే ప్రజల సంతతి నుండి ప్రభవింపజేసిన విధంగా. (134) మీకు వాగ్దానం చేయబడుతున్న విషయం తప్పకుండా వస్తుంది. అల్లాహ్ ను శక్తి హీనుడుగా చేసే శక్తి మీకు లేదు. (135) ఓ ప్రవక్తా ! ఇలా అను '' నా జాతి ప్రజలారా ! మీరు మీ పని చేస్తూ ఉండండి. నేను కూడా నా పని చేస్తూ ఉన్నాను. ఎవరి ఫలితం మేలైనదో త్వరలోనే మీకు తెలిసిపోతుంది.'' ఏది ఏమైనా దుర్మార్గులు సాఫల్యం పొందలేరు అనేదే వాస్తవం. (136) ఈ ప్రజలు అల్లాహ్ కొరకు ఆయన సృష్టించిన పొలాల నుండీ, పశువుల నుండి ఒక భాగాన్ని కేటాయించారు. ఇది అల్లాహ్ కొరకు, ఇది మేము నిలబెట్టిన భాగస్వాముల కొరకు అని అంటున్నారు. వారి భాగస్వాములకు చెందిన భాగం అల్లాహ్‌కు ఎంత మాత్రం చేరదు. కాని అల్లాహ్ కు చెందినది మాత్రం వారి భాగస్వాములకు చేరిపోతుంది. ఎంతటి తప్పుడు నిర్ణయాలు చేస్తున్నారు. వీళ్ళు (137) ఇదే విధంగా చాలా మంది ముష్రికులకు తమ సంతాన హత్యను, వారి భాగస్వాములు ఆకర్షణీయంగా కనిపించేలా చేసారు. వారిని నాశనం చెయ్యటానికి, వారికి వారి ధర్మం అనుమానాస్పదమైనదిగా చేయటానికి, అల్లాహ్

తలచుకుంటే, వారు ఆ విధంగా చేసి ఉండేవారు కారు. అందువల్ల వారిని ప్రగల్భాలు పలకటానికి వదలి వెయ్యండి. (138) ఇంకా ఇలా అంటున్నారు.'' ఈ జంతువులు ఈ పొలాలు ప్రత్యేకించబడ్డాయి. మేము తినిపించదలచినవారే వీటిని తినగలుగుతారు.'' మరికొన్ని జంతువులు స్వారీ చేయటాన్ని, వాటిచే బరువు ఎత్తించటం నిషేధించబడింది. మరి కొన్ని జంతువుల పై అల్లాహ్ నామం ఉచ్చరించేవారు కారు, ఇవన్నీ అల్లాహ్‌కు వారు అంటగట్టిన అసత్యాలు. త్వరలోనే అల్లాహ్ వారి అసత్యాలకు తగిన ప్రతిఫలం ఇస్తాడు. (139) ఇంకా ఇలా అన్నారు. ఈ జంతువుల గర్భంలో ఉన్నది. మా పురుషులకు సమ్మతించబడింది. మా స్త్రీలకు నిషిద్ధం అయితే ఒక వేళ అది మరణించినదైతే ఇద్దరూ కలసి దానిని తినవచ్చును. వారు కల్పించుకుంటున్న ప్రగల్భాలకు అల్లాహ్ తప్పకుండా వారికి ప్రతిఫలం ఇస్తాడు. నిస్సందేహంగా అతను వివేకవంతుడు, సర్వజ్ఞానీను. (140) మూఢత్వం వల్ల తమ సంతానాన్ని హత్య చేసినవారూ అల్లాహ్ పై అబద్ధాలు ఆపాదించి వారికి ప్రసాదించిన ఆహారాన్ని నిషేధించుకున్న వారూ, నిస్సందేహంగా నష్టానికి గురయ్యారు. నిశ్చయంగా వారు మార్గభ్రష్టులయ్యారు. వీరు ఎన్నటికీ రుజు మార్గం పొందలేరు.

---

వెనుకటి ఆయతుల్లో మానవులు రెండు విధాలుగా ఉన్నారని (1) సన్మార్గం పొందినవారు. (2) మార్గభ్రష్టులు, ఒకరు మంచివారు, ఇంకొకరు చెడ్డవారు, ఎవరి మనస్సు సజీవంగా, దాని కళ్ళు తెరచి ఉన్నాయో అటువటివారు సాక్ష్యాధారాల వెలుగులో సత్యాన్ని స్వీకరిస్తారు. మరెవరి మనస్సు మనోకాంక్షలకు లోనయి వక్రమార్గాన్ని అనుసరిస్తారో అలాంటివారు మార్గభ్రష్టులౌతారు.

ఇప్పుడు ఈ ఆయతుల్లో తీర్పుదినం నాడు అల్లాహ్ అందరినీ సమావేశపర్చుదుడని, పుణ్యాత్ములకు స్వర్గంలో, పాపాత్ములకు నరకంలో పడవేస్తాడని పేర్కొనబడింది.

128- మానవులు మరియు జిన్నులు పరస్పరం లాభం పొందారు. అయితే ఆ లాభం ఏమిటి ? దీన్ని రెండు విధాలుగా పేర్కొనడం జరిగింది. జిన్నులు మానవుల నుండి లాభం పొందడం అంటే మానవుల్ని తమ అనుచరులుగా చేసి సంతోష పడటం. ఇంకా మానవులు జిన్నుల నుండి లాభం పొందడం అంటే షైతానులు పాపకార్యాలను చాలా అందంగా అలంకరింపజేసారు. వాటిని మానవులు స్వీకరించారు.

పాపాల రుచిలో చిక్కుకున్నారు. రెండవ అర్థం ఏమిటంటే షైతానుల, జిన్నాతుల నుండి జ్యోతిష్యంగా జాతకంగా, మంత్రంగా ప్రచారం చేయబడిన అగోచరాల్ని మానవులు ధృవీకరించేవారు, అంటే జిన్నాతులు మానవుల్ని మోసం చేసి లాభం పొందారు. ఇంకా మానవుల లాభం పొందడం అంటే మానవులు జిన్నాతులు చెప్పిన అసత్యాలను, ప్రగల్భాలను విని సంతోషించేవారు. జ్యోతిష్కుల్లాంటి వారు దీని వల్ల ప్రాపంచిక లాభాన్ని పొందేవారు. ఇలాంటి మానవులనూ, జిన్నాతులను నరకంలో వేయబడుతుంది.

130 వ వాక్యంలో తీర్పుదినం నాడు అవిశ్వాసులు అల్లాహ్ ప్రవక్తలను పంపించి తన బాధ్యత పూర్తి చేసాడని అంగీకరిస్తారని తెలియజేయబడింది. అప్పుడు అల్లాహ్ అవిశ్వాసులకు వారి ప్రాపంచిక జీవితం మోసగించిందని అంటారు. ఆ తరువాత అల్లాహ్ అవిశ్వాసల సాక్ష్యాన్ని ఒక దాన్ని మీ ముందుంచుతున్నాడు. వారు ప్రవక్తల దైవదౌత్యం గురించి విశ్వసించలేదని వక్రమార్గాన్ని అవలంభించారని పేర్కొన్నాడు.

135 వ వాక్యంలో ప్రవక్త (స) ద్వారా అవిశ్వాసులను హెచ్చరించబడింది. మీరు మీ మార్గాన్ని అవలంభించండి. నాకు ఏ మాత్రం మీ అవిశ్వాసం గురించి, పరవాలేదు. నేను కూడా ఇస్లాం పై నిలకడగా ఉంటాను. రుజు మార్గం పై ఎవరున్నారనేది మీరు త్వరలోనే తెలుసుకుంటారు. ఇంకా సాఫల్యం పొందేది మీరా మేమా అనేది తేలిపోతుంది. ఈ విధంగా అల్లాహ్ తన ప్రవక్తతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాడు. మక్కా జయించబడింది. ఇస్లాం శత్రువులు ఓడిపోయారు. ఇంకా ప్రవక్త (స) జీవితకాలంలోనే అరబ్ భూభాగామంతా ఇస్లాం స్వీకరించింది. ప్రవక్త (స) గతించిన తరువాత ఖలీఫాల కాలంలో విజయాల పరంపర మొదలయింది. చివరికి పారిస్, రూమ్, వీటి తరువాత భారతదేశ భూభాగంలోనూ ఇస్లాం వ్యాపించింది.

136 వ వాక్యంలో అవిశ్వాసుల మూఢ విశ్వాసాల ఉదాహరణ ఇవ్వబడింది. వారు పంటల్లో, పశువుల్లో నుండి కొంత భాగం అల్లాహ్‌కు కొంత భాగం తాము కల్పించుకున్న భాగస్వాములకు ప్రత్యేకించేవారు. అల్లాహ్ భాగాన్ని, అతిథుల్లో, బంధువుల్లో, పేదల్లో దానం చేసేవారు, భాగస్వాముల భాగాన్ని పూజారులకు దానం చేసేవారు. ఒకవేళ భాగస్వాముల భాగం అనుకున్నదానికి తక్కువగా ఉంటే అల్లాహ్ భాగం నుండి తీసి వీరి భాగం కలిపేవారు. దీనికి వ్యతిరేకంగా జరిగితే భాగస్వాముల భాగం నుండి ఏ మాత్రం తీయకుండా అల్లాహ్ అక్కరలేనివాడు అని అనేవారు. అల్లాహ్ భాగంలో తక్కువ పడితే భాగస్వాముల భాగం నుండి దానం చేయరు. అంటే అల్లాహ్ కన్నా విగ్రహాలను గొప్పగా భావించేవారు వాటికి భయపడేవారు. ఇలాంటివన్నీ ఈనాటి విగ్రహారాధకుల్లో సర్వసాధారణం.

137 వ వాక్యంలో వాళ్ళు తమ కూతుళ్ళను సజీవంగా ఖననం చేయటాన్నీ ఇంకా, విగ్రహాల ముందు బలి ఇవ్వటాన్ని అరబ్బుల్లో ఉన్న బాల హత్యలను గురించి సూచించడం జరిగింది.

1. కూతుళ్ళ హత్య :- ఇతరులు వారి అల్లుడు కాకూడదని, వర్గాల యుద్ధాల్లో వారు ఇతరుల చేతికి చిక్కకూడదని, ఇతర గౌరవమర్యాదల దృష్ట్యా కూడా,

2. బాలహత్యలు : - వారిని పోషించటం కష్టం అవుతుందని, ఆహారభారం పెరుగుతుందని,

3 పిల్లలను తమ విగ్రహాల ప్రసన్నత కొరకు బలి ఇచ్చుట :-

138-139 వాక్యాల్లో అజ్ఞాన కాలం నాటి మూఢాచారాలను గురించి వివరించడం జరిగింది. ఇది మొదటి విధానం. ఈ జంతువు ఫలానా భాగం నుండి పెరిగింది. దీన్ని ఉపయోగించటం నిషిద్ధం. దాన్ని కేవలం మేము ఆజ్ఞాపించినవారే తినాలి. ఈ అవకాశం పూజారికి అతని సహాయకులకు మాత్రమే వచ్చేది. రెండవ విధానం. ఇందులో అనేక రకాల జంతువులను భాగస్వాముల పేర్లపై విడిచిపెట్టే వారు. వాటితో ఎలాంటి పని చేయించేవారు కారు. మూడవ విధానం. ఇందులో జంతువులను బలి ఇచ్చేటప్పుడు అల్లాహ్ పేరును స్మరించేవారు కారు. భాగస్వాముల పేర్లు స్మరించేవారు. కొందరు విధ్వాంసులు వాటిపై కూర్చొని హజ్‌కు వెళ్ళేవారు కారని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనాఇవన్నీ వారు కల్పించుకున్నవే. కాని వాటి ని మేము అల్లాహ్ ఆజ్ఞలని అబద్ధం పలికేవారు. ఇంకో విషయం ఏమిటంటే భాగస్వాములకు ప్రత్యేకించిన జంతువుల గురించి వీటి పాలు, వీటి కడుపు నుండి సజీవంగా ఉండే బిడ్డను కేవలం మగవాళ్ళే తినగలరు. ఇవి స్త్రీలకు నిషేధించబడినవి. ఒకవేళ

చచ్చిజన్మిస్తే దాన్ని ఇద్దరూ తినవచ్చని'' అని అనేవారు. అయితే అల్లాహ్ వీరు పలుకుతున్న ప్రగల్భాలకు అసత్యాలకు, త్వరలో అల్లాహ్ వారిని శిక్షిస్తాడని, అతను తన తీర్పులో వివేకం గలవాడని, తన దాసుల గురించి అన్నీ తెలిసినవాడని, తన వివేకం ద్వారా తన దాసుల ప్రతిఫలం, శిక్షలకు ఏర్పాట్లు చేస్తాడు.'' అని అన్నాడు.

---

**141-150 అనువాదం:**

అల్లాహ్‌యే పొడవైన చెట్లు గల అనేక రకాల తోటలనూ, ద్రాక్షతోటలనూ, ఖర్జూరపు తోటలను, సృష్టించాడు, పొలాలను పండించాడు వాటి ద్వారా రకరకాల ఆహారపదార్థాలు లభిస్తాయి. జైతూను చెట్లనూ, దానిమ్మ చెట్లనూ, ప్రభవింపజేసాడు. వాటి పండ్లురూపంలో ఒక్కటే. కాని రుచిలో వేరు. అవి పండినపుడు వాటిని తినండి. వాటి పంటను కోసేసినపుడు అల్లాహ్ హక్కును చెల్లించండి. మితిమీరకండి, మితిమీరే వారిని అల్లాహ్ ప్రేమించడు. (142) పశువులలో స్వారీ చేయటానికి, సామాన్లు మోయటానికి, పరుచుకోడానికి కూడా ఉపయోగపడే జంతువులను సృష్టించాడు. అల్లాహ్ మీకు ప్రసాదించిన వాటిని తినండి. షైతాను అడుగుజాడలను అనుసరించకండి. వాడు మీకు బద్ధ శత్రువు (143) మొత్తం అన్నీ కలిపి ఎనిమిది. రెండు గొర్రె జాతి నుండి, రెండు మేక జాతి నుండి ఓ ప్రవక్తా ! వారిని అడుగు అల్లాహ్ నిషేధించింది మగ జంతువులనా లేక ఆడజంతువులనా లేక ఆ గుర్రెల గర్భాలలో, మేక గర్భాలలో ఉన్న పిల్ల జంతువులనా ? మీరు సత్యవంతులే అయితే సరియైన జ్ఞానంతో తెలుపండి. (144) అదే విధంగా రెండు ఒంటె జాతి నుండి, మరొక రెండు ఆవు జాతి నుండి, వారిని అడుగువీటిలో అల్లాహ్ నిషేధించింది మగ పశువులా లేక ఆడపశువులా లేక ఒంటెల, ఆవుల గర్భాలలో ఉన్న పిల్ల పశువులా ? వీటిని నిషేధిస్తూ అల్లాహ్ ఆజ్ఞాపించే సమయంలో మీరు ఉన్నారా ? జ్ఞానం లేకుండా ప్రజలను మార్గ భ్రష్టులుగా చేసే ఉద్దేశంతో అల్లాహ్ పై అసత్యాలను ఆపాదించే వ్యక్తి కంటే మించిన దుర్మార్గుడెవడు ? నిస్సందేహంగా అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గం చూపడు.

وَهُوَ الَّذِيْٓ اَنْشَاَ جَنّٰتٍ مَّعْرُوْشٰتٍ
وَّغَيْرَ مَعْرُوْشٰتٍ وَّالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا اُكُلُهٗ
وَالزَّيْتُوْنَ وَالرُّمَّانَ مُتَشَابِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ؕ
كُلُوْا مِنْ ثَمَرِهٖٓ اِذَآ اَثْمَرَ وَاٰتُوْا حَقَّهٗ يَوْمَ حَصَادِهٖ ۖ
وَلَا تُسْرِفُوْا ؕ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ۙ وَمِنَ
الْاَنْعَامِ حَمُوْلَةً وَّفَرْشًا ؕ كُلُوْا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ
وَلَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ۙ
ثَمٰنِيَةَ اَزْوَاجٍ ۚ مِنَ الضَّاْنِ اثْنَيْنِ وَمِنَ الْمَعْزِ
اثْنَيْنِ ؕ قُلْ ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا
اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ نَبِّئُوْنِيْ بِعِلْمٍ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۙ وَمِنَ الْاِبِلِ اثْنَيْنِ وَمِنَ
الْبَقَرِ اثْنَيْنِ ؕ قُلْ ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ
اَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ اَمْ كُنْتُمْ
شُهَدَآءَ اِذْ وَصّٰىكُمُ اللّٰهُ بِهٰذَا ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنِ
افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا لِّيُضِلَّ النَّاسَ بِغَيْرِ عِلْمٍ ؕ اِنَّ
اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ۙ قُلْ لَّآ اَجِدُ فِيْ
مَآ اُوْحِيَ اِلَيَّ مُحَرَّمًا عَلٰى طَاعِمٍ يَّطْعَمُهٗٓ اِلَّآ اَنْ
يَّكُوْنَ مَيْتَةً اَوْ دَمًا مَّسْفُوْحًا اَوْ لَحْمَ خِنْزِيْرٍ فَاِنَّهٗ
رِجْسٌ اَوْ فِسْقًا اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ
بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ رَبَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ۙ وَعَلَى الَّذِيْنَ
هَادُوْا حَرَّمْنَا كُلَّ ذِيْ ظُفُرٍ ۚ وَمِنَ الْبَقَرِ وَالْغَنَمِ
حَرَّمْنَا عَلَيْهِمْ شُحُوْمَهُمَآ اِلَّا مَا حَمَلَتْ ظُهُوْرُهُمَآ
اَوِ الْحَوَايَآ اَوْ مَا اخْتَلَطَ بِعَظْمٍ ؕ ذٰلِكَ جَزَيْنٰهُمْ بِبَغْيِهِمْ ۖ
وَاِنَّا لَصٰدِقُوْنَ ۙ

فَإِنْ كَذَّبُوكَ فَقُلْ رَبُّكُمْ ذُو
رَحْمَةٍ وَاسِعَةٍ ۚ وَلَا يُرَدُّ بَأْسُهُ عَنِ الْقَوْمِ
الْمُجْرِمِينَ ﴿١٤٧﴾ سَيَقُولُ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ
اللَّهُ مَا أَشْرَكْنَا وَلَا آبَاؤُنَا وَلَا حَرَّمْنَا مِنْ شَيْءٍ ۚ
كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ مِنْ قَبْلِهِمْ حَتَّىٰ ذَاقُوا
بَأْسَنَا ۗ قُلْ هَلْ عِنْدَكُمْ مِنْ عِلْمٍ فَتُخْرِجُوهُ لَنَا ۖ
إِنْ تَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ أَنْتُمْ إِلَّا تَخْرُصُونَ ﴿١٤٨﴾
قُلْ فَلِلَّهِ الْحُجَّةُ الْبَالِغَةُ ۖ فَلَوْ شَاءَ لَهَدَاكُمْ
أَجْمَعِينَ ﴿١٤٩﴾ قُلْ هَلُمَّ شُهَدَاءَكُمُ الَّذِينَ يَشْهَدُونَ
أَنَّ اللَّهَ حَرَّمَ هَٰذَا ۖ فَإِنْ شَهِدُوا فَلَا تَشْهَدْ مَعَهُمْ ۚ
وَلَا تَتَّبِعْ أَهْوَاءَ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَالَّذِينَ لَا
يُؤْمِنُونَ بِالْآخِرَةِ وَهُمْ بِرَبِّهِمْ يَعْدِلُونَ ﴿١٥٠﴾

(145) ఓ ప్రవక్తా! వారితో ఇలా పలుకు: నా వద్దకు వచ్చిన వహీలో, తినేవారి కొరకు ఏ వస్తువూ నిషేధించబడినట్లు లేదే అయితే చచ్చిన జంతువు, వెలువడిన రక్త, పంది మాంసము, ఇవి అపరిశుద్ధం గనుక, లేక ఫిస్క్ అంటే అల్లాహ్ పేరుతోగాక ఇతరులతో జబహ్ చేయబడింది. తప్పు కాని ఎవరైనా గత్యంతరం లేని పరిస్థితుల్లో అవిధేయతా ఉద్దేశం లేకుండా, అవసరానికి మించకుండా, నిశ్చయంగా నీ ప్రభువు మన్నించేవాడు. కరుణించేవాడు. (146) యూదుమతం స్వీకరించిన వారికి మేము గోళ్ళు ఉన్న అన్నీ జంతువులనూ నిషేధించాము. ఆవు, మేకల క్రొవ్వును కూడా, వాటి వీపునకూ లేక ప్రేగులకూ లేక ఎముకలకు అంటి ఉన్నది తప్ప. ఇది వారి తలబిరుసుతనానికిగాను మేము విధించిన శిక్ష, ఇంకా మేము సత్యమే పలుకుతున్నాము. (147) ఒక వేళ నిన్ను వారు తిరస్కరిస్తే, నీవు వారితో ఇలా చెప్పు. ''మీ ప్రభువు దయాగుణం విశాలమైనది. ఆయన శిక్షను అపరాధులపై పడకుండా ఆపటం అసాధ్యం '' (148) ఈ ముష్రికులు ''ఒకవేళ అల్లాహ్ కోరితే'' మేమూ మా పూర్వీకులూ షిర్కు చేసి ఉండేవారమే కాదు. ఇంకా మేము దేనినీ నిషేధించి కూడా ఉండేవారం కాదు. ఇదే విధంగా వారికి పూర్వం వారు కూడా సత్యాన్ని తిరస్కరించారు. చివరికు మా శిక్షను రుచి చూసారు. వారితో ఇలా పలుకు ''మీకు ఏమైనా జ్ఞానం ఉందా ? మాముందు పెట్టటానికి ? మీరు కేవలం ఊహలను అనుసరిస్తున్నారు. మీరు చేస్తున్నవన్నీ పచ్చి అనుమానాలే ? '' (149) ఇలా అను, ''సత్యమైన వాదన అల్లాహ్ వద్ద ఉంది. అల్లాహ్ తలచుకుంటే మీ అందరికీ సన్మార్గం ప్రసాదించేవాడు. (150) వారికి ఇలా అడుగు, ''అల్లాహ్ మాత్రమే ఈ వస్తువులను నిషేధించాడు. అని సాక్ష్యమిచ్చే మీ సాక్షులను తీసుకురండి. వారు ఒక వేళ అలా సాక్ష్యమిస్తే, నీవు వారితో కలిసి సాక్ష్యం ఇవ్వకు. మా వాక్యాలను అసత్యాలుగా చిత్రించి తిరస్కరించే వారి, పరలోకాన్ని విశ్వసించనివారి, ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిలబెట్టిన వారి మనోకాంక్షలను నీవు ఎంత మాత్రం అనుసరించకు.

---

వెనుకటి ఆయతుల్లో హలాల్, హరామ్ అని ఆదేశించే అధికారం కేవలం అల్లాహ్ కే ఉందని, ఇతరులకు ఈ అధికారం లేదని, హెచ్చరించబడింది. అవిశ్వాసులు, ముష్రికులు జంతువు లేదా పంటను నిషేధిస్తూ మేము అనుమతించిన వారే దాన్ని తినగలరు. ఇంకా ఈ అనుమతి కేవలం విగ్రహాల సేవకులకు, పుజారులకు ఇవ్వబడేది. అనేక రకాల జంతవులను విగ్రహాల పేరు మీద విడిచి పెట్టేవారు. వాటిని ప్రయాణం కొరకు ఉపయోంచేవారు కారు. ఇంకా వాటిని సామాన్లు మోయటానికి కూడా ఉపయోగించేవారు కారు. వాటిని జబహ్ చేసేటప్పుడు

విగ్రహాలను తలచుకునేవారు. అల్లాహ్ పేరు పలికేవారు కారు. ఇంకోవిధంగా కొన్ని జంతువులను విగ్రహాల పేరిట వదలి పెట్టేవారు ఇంకా ''వీటి పాలు వీటి కడుపులో ఉన్న బిడ్డ మగవారికి అనుమతించబడ్డాయి. స్త్రీలకు నిషేధించబడ్డాయి. ఒకవేళ బిడ్డ చచ్చిపుడితే దాన్ని పురుషులు, స్త్రీలు ఇద్దరూ తినవచ్చును.'' అని శాసించేవారు.

ఈ వాక్యాల్లో అల్లాహ్ మాత్రమే మీ ఆహార ప్రదాత అని అతని అనుగ్రహాలను తిని అతనికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని, అనవసరంగా ఖర్చు చేయరాదని, మీకు ప్రసాదించిన దానిలో నుంచి జకాత్ చెల్లించాలని, అల్లాహ్ సమ్మతించిన జంతువును అతని పేరుతో జబహ్ చేయాలని, చచ్చిన జంతువు, రక్తం, పందిమాసం, ఇతరుల పేరుతో జబహ్ చేయ్యబడిన జంతువు. తినకూడదని ఆదేశించబడింది.

142 వ వాక్యంలో పంటలో భాగం మాదిరిగా జంతువుల్లో కూడా మీరు మీ ఇష్టం వచ్చినట్లు హలాల్, హరామ్ అని విధించుకోకండి. ఈ విధంగా మూఢవిశ్వాసాలను కల్పించడం షైతానీ పనులని హెచ్చరించబడింది.

143 వ వాక్యంలో పేక మేకపోతు, గొర్రె, గొర్రెపోతు, ఒంటె ఆడ ఒంటె ఆవు ఎద్దు ఇవి మొత్తం 8 జంతువులు ప్రతి ఒక్కటి జతలుగా ఉన్నాయి. నాలుగు మగవి, నాలుగు ఆడవి. ఈ నాలుగు జతలే అరబ్‌లో ఉండేవి. ఈ ఆయత్‌లో అల్లాహ్ వారి మూఢాచారాలను ఖండించాడు. ఒక వేళ వాటిలో ఏ జంతువైనా ధర్మసమ్మతమైతే అందులో మగది, ఆడది రెండూ అవ్వాలి. ఒక వేళ మగదైనా లేక ఆడదైనా హలాలైనా, హరామైనా ఇది అన్నిటికీ వర్తించాలి. ఆడది అందరికీ హలాలే కాని దాని గర్భంలో ఉన్న బిడ్డ ఒకరికి హలాలు మరొకరికి హరామ్ ఇలా ఎందువల్ల ? బుద్ధిని ఉపయోగించి మాట్లాడండి అని బోధించడం జరిగింది.

145 వ వాక్యంలో రక్తం అంటే జంతువును జబహ్ చేసేటప్పుడు, జంతువు శరీరం నుండి వెలువడే రక్తం, ఈ ఆయత్‌లో పేర్కొన్న నిషిద్ధాలే కాకుండా మరి కొన్నింటిని ప్రవక్త (స) పేర్కొన్నారు. క్రూర జంతువులను, గోళ్ళు ఉన్న పక్షులను నిషేధించారు. అంటే మీరు తింటున్న వాటిలో ఇవే కొన్ని నిషేధించబడ్డాయి. మీరు నిషేధించినవి హరామ్ గా పరిగణించబడవు. షరీఅత్ హలాల్ హరామ్ ని గురించి ఆరోగ్యపరంగా, వైద్యపరంగా వాటి వల్ల మానవుల పై గల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదేశించింది. మరణం తరువాత కూడా దాని శరీరం నుండి రక్తం వెలువడకపోతే అలాంటి దేన్నయినా షరీఅత్ హరామ్‌గా పరిగణిస్తుంది.

రక్తంలో ఎలాంటి క్రిములుంటాయంటే అవి మానవ శరీరానికి హాని కలిగిస్తాయి. అంతేకాకుండా జబహ్ చేయబడిన జంతువు కన్నా ముందుగా పీక పిసికి చంపబడిన జంతువు త్వరగా కృశించి పోతుంది. జంతువుల్లో పంది అన్నింటికంటే అపరిశుద్ధ జంతువు. ఆడపంది తో శారీరక సంబంధం ఉన్న మగపందికి ఆ ఆడపందితో ఇతర ఎన్ని మగపందులు శారీరక సంబంధం పెట్టుకున్నా ఎలాంటి అభ్యంతరం ఉండదు. అల్లాహ్ ఈ నాలుగు విషయాలను తన దాసులకు నిషేధించాడు. (1) చనిపోయిన జంతువు దాని రక్తం వెలువడదు అందువల్ల అది అపరిశుద్ధమౌతుంది. (2) వెలువడిన రక్తం, (3) పంది మాంసం (అది అపరిశుద్ధ పదార్థాలు తింటుంది గనుక) (3) విగ్రహాల పేర్లతో జబహ్ చేయబడిన జంతువు. ఇతరుల పేర్లు పలికి జబహ్ చేయబడిన జంతువు. దీన్ని ఖుర్ఆన్ ''ఫిస్ఖ్'' గా పేర్కొంది. అంటే ఇస్లాం సరిహద్దులు దాటుట. అంటే అల్లాహ్ తప్ప ఇతరుల పేర్లతో

జబహ్ చేయుటం వల్ల ఒక వ్యక్తి ఇస్లాం నుండి బహిష్కరించబడతాడు. ఆ తరువాత ఒక వేళ ఎవరైనా నిస్సహాయస్థితిలో ప్రాణరక్షణకు వాటిలో నుండి ఏదైనా ఉపయోగిస్తే అలాంటి వ్యక్తిని అల్లాహ్ శిక్షించడు. అని అల్లాహ్ ఉపదేశించాడు. ప్రవక్త (స) యొక్క సత్యమైన హదీసు ద్వారా గోర్లు ఉన్న జంతువుల, గోర్లు ఉన్న పక్షుల, కంచరగాడిదల, కుక్కల నిషేధం నిరూపించడం జరిగింది. ఎందుకంటే ఈ వాక్యం అవతరించబడిన తర్వాత ఖుర్ఆన్ లేదా ప్రవక్త ద్వారా నిషేధించబడిన వన్నీ ఇస్లాం లో నిషిద్ధంగానే పరిగణించబడతాయి.

146 వ వాక్యంలో ముస్లిముల కొరకు నిషేధించబడిన వస్తువుల తర్వాత ఇపుడు యూదులపై నిషేధించబడిన వాటి గురించి వివరించడం జరిగింది. అల్లాహ్ తఆలా ''మేము యూదులపై గోర్లు ఉన్న ప్రతి జంతువును నిషేధించాము అని అన్నాడు. గోర్లు ఉన్నవి అంటే పంజా వున్న జంతువులన్నీ దీని పరిధిలోనికి వస్తాయి. అందువల్ల ఒంటే, ఆవు, మేక, అడవికోడి, బాతు మొదలైనవి అయితే ప్రత్యేకంగా వారి కోసం మేక, ఆవుల మాంసం హలాల్ చేయబడింది. కేవలం వారి కొరకు కొవ్వు నిషేధించబడింది. అంటే వీపుకి తగిలి వున్న క్రొవ్వు. (పేగులకు తగిలి ఉన్న క్రొవ్వు కాదు దుమ్ములకు తగిలి వున్న క్రొవ్వు తోక, కాళ్ళు, ప్రక్కటెముకులకు, తల, కళ్ళు మొదలైనవి) ఇదంతా వారు చేసిన ధిక్కారానికి తగిన శిక్ష పడింది. ఇంకా అల్లాహ్ వారి పట్ల న్యాయంగా ధర్మంగా వ్యవహరించాడు. ఇబ్నె జరీర్ (అ) ఈ విధంగా వ్యాఖ్యానించారు. ''ఓ ముహమ్మద్ వారి కొరకు వీటిని నిషేధించామని ఇచ్చిన వార్త సత్యమైనది. వారు యాఖుబ్ (అ) తనపై వాటిని నిషేధించామని ఇచ్చిన వార్త సత్యమైనది. వారు యూఖుబ్ (అ) తనపై వాటిని నిషేధించుకున్నారని అనుమానిస్తున్నది నిజం కాదు. వీళ్ళు అతని అనుసరణలో వాటిని తినుట లేదు. బుఖారీ, ముస్లిమ్‌లో అబూహురైరా ఉల్లేఖన ఇలా ఉంది. ''అల్లాహ్ యూదులను శిక్షించుగాక, వారి కొరకు క్రొవ్వు పదార్థాలు నిషేధించబడినపుడు దాన్ని కరిగించి అమ్మేవారు దాని ధరను తినేవారు.

147 వ వాక్యంలో ప్రవక్త (స) ను ఉద్దేశించి ఇలా ఆదేశించబడుతుంది. ''ఒకవేళ ముష్రికులు, యూదులు మిమ్మల్ని తిరస్కరించి, ''హలాల్ హరామ్‌కి సంబంధించిన ఆదేశాలు అల్లాహ్‌వని అంటున్నావు. ఈ విషయంలో మాకు సత్యంగా కనబడ్డంలేదు.'' అని అంటే, ''అల్లాహ్ చాలా దయామయుడని మీ అవిధేయతలకు ఫలితంగా శిక్షించడానికి తొందరపడటం లేదని, కాని శిక్ష ఆలస్యంగా రావటాన్ని శిక్ష రాదని, శిక్షను మనం దూరం చేయగలమని ఎంత మాత్రం భావించరాదు. అల్లాహ్ జ్ఞానం ప్రకారం. అది వచ్చేస్తే దాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదు. మరో విధంగా వ్యాఖ్యానం ఇలా ఉంది. ఒక వేళ ప్రపంచంలో శిక్ష అవతరించకపోతే తీర్పు దినం నాడు వారి నుండి శిక్షను ఎవరూ తొలగించలేరు.

148 వ వాక్యంలో అల్లాహ్ తఆలా ముష్రికుల ఒక అనుమానాన్ని ఖండించాడు. వారు ప్రవక్త (స) తో ''మేము అల్లాహ్‌కి సాటి కల్పిస్తున్నాము. ఇంకా కొన్ని వస్తువులను మేము స్వయంగా నిషేధిస్తున్నాము. ఇది అల్లాహ్‌కు తప్పకుండా తెలుసు. మరియు పరిస్థితి మార్చడెందుకు ? ఇంకా మా మనసుల్లో విశ్వాసాన్ని ప్రవేశింపజేయడెందుకు ? ఇలా జరగటం లేదు కాబట్టి తెలిసిన విషయం ఏమిటంటే అంతా అతని ఇష్ట ప్రకారమే జరుగుతుంది. ఇంకా మేమంటే అతనికి ఎంతో ఇష్టం. అల్లాహ్ (త) ఇలా అన్నాడు. ''ఈ అనుమానం వలన ముందుకూడా చాలా మంది మార్గభ్రష్టులయ్యారు. ఇంకా ఇది పనికిరాని ఆధారం. మీ మాటే నిజమైతే అల్లాహ్

మిమ్మల్ని నరకంలో ఎందుకు పడవేస్తాడు. అని అన్నాడు. ఆ తరువాత అల్లాహ్ ప్రవక్త (స) ను ఉద్దేశించి ఇలా ఆదేశించాడు. ముష్రికులతో ఇలా అనండి. ''మీరంటునట్లు అల్లాహ్‌కి మేమంటే ఎంతో ఇష్టం'' ఇది సత్యమనడానికి సంబంధించిన వివరాలు ఏమైనా ఉంటే నాకు చూపించండి.'' ఆ తరువాత అల్లాహ్ స్వయంగా ఇలా ఆదేశించాడు. ''ఓ ముష్రికులారా ! మీ వద్ద అనుమానాలు, ఆలోచనలు, మూఢనమ్మకాలు తప్ప మరేమీ లేవు. మీరు అల్లాహ్‌కి చాలా సులభంగా అబద్ధాలు అంటగడుతున్నారు. (తైసీరుల్‌ఖుర్ఆన్).

---

## 151-165 అనువాదం

(151) ఓ ప్రవక్తా ! వారితో ఇలా పలుకు. ''రండి మీ ప్రభువు మీ పై విధించిన కట్టుబాట్లను మీకు వినిపిస్తాను. ఇతరులను ఆయనకు భాగస్వాములుగా నిలబెట్టరాదు. తల్లిదండ్రులతో మంచిగా ప్రవర్తించండి. పేదరికానికి భయపడి మీ సంతానాన్ని చంపకండి. మేము మీకు వారికీ ఉపాధినిస్తాము. అశ్లీల విషయాల దరిదాపులకు కూడ పోకండి. అవి బహిరంగంగానైనా, గోప్యంగానైనా సరే. న్యాయంగా తప్ప అల్లాహ్ పవిత్రంగా నిర్ణయించిన ఏ ప్రాణాన్నీ హతమార్చకండి. ఈ విషయాలనే పాటించమని ఆయన మీకు ఉపదేశించాడు. మీరు ఆలోచించి అర్థం చేసుకుంటారని. (152) అనాథల సొమ్ము దరిదాపులకు పోకండి. ఉత్తమమైన విధంగా తప్ప, వారు యుక్తవయస్సుకు చేరే వరకు, కొలతల్లో, తూనికల్లో పూర్తిగా న్యాయం చేయండి. మేము ప్రతి మనిషినీ అతని శక్తి మేరకే బాధ్యతల్ని మోపుతాము. పలికితే న్యాయమే పలకండి. సమస్య మీ బంధువుదైనా సరే. అల్లాహ్‌తో చేసిన ఒప్పందాలను నెరవేర్చండి. ఈ మాటలనే అల్లాహ్ మీకు ఉపదేశిస్తున్నాడు. మీరు హితబోధను స్వీకరిస్తారని (153) ఇదే నా రుజుమార్గం, కనుక మీరు దీనినే అవలంభించండి. ఇతర మార్గాలను అవలంభించకండి. అవి మిమ్మల్ని ఆయన మార్గం నుండి వేరు చేస్తాయి. మీ ప్రభువు మీకు చేసిన హితోపదేశం ఇదే. మీరు వక్రమార్గాలకు దూరంగా ఉంటారని. (154) మేము మూసాకు సంపూర్ణ గ్రంథాన్ని ప్రసాదించాము. అది మంచి వైఖరి అవలంభించే వారిపై అనుగ్రహ పరిపూర్తి, సకల

قُلْ
تَعَالَوْا اَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ اَلَّا تُشْرِكُوْا بِهٖ
شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا ۚ وَلَا تَقْتُلُوْٓا اَوْلَادَكُمْ
مِّنْ اِمْلَاقٍ ؕ نَحْنُ نَرْزُقُكُمْ وَاِيَّاهُمْ ۚ وَلَا تَقْرَبُوا
الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ ۚ وَلَا تَقْتُلُوا
النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالْحَقِّ ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ
بِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿١٥١﴾ وَلَا تَقْرَبُوْا مَالَ الْيَتِيْمِ اِلَّا
بِالَّتِيْ هِيَ اَحْسَنُ حَتّٰى يَبْلُغَ اَشُدَّهٗ ۚ وَاَوْفُوا
الْكَيْلَ وَالْمِيْزَانَ بِالْقِسْطِ ۚ لَا نُكَلِّفُ نَفْسًا اِلَّا
وُسْعَهَا ۚ وَاِذَا قُلْتُمْ فَاعْدِلُوْا وَلَوْ كَانَ ذَا قُرْبٰى ۚ
وَبِعَهْدِ اللّٰهِ اَوْفُوْا ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ
تَذَكَّرُوْنَ ﴿١٥٢﴾ وَاَنَّ هٰذَا صِرَاطِيْ مُسْتَقِيْمًا
فَاتَّبِعُوْهُ ۚ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَنْ
سَبِيْلِهٖ ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿١٥٣﴾ ثُمَّ
اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ تَمَامًا عَلَى الَّذِيْٓ اَحْسَنَ وَ
تَفْصِيْلًا لِّكُلِّ شَيْءٍ وَّهُدًى وَّرَحْمَةً لَّعَلَّهُمْ بِلِقَآءِ
رَبِّهِمْ يُؤْمِنُوْنَ ﴿١٥٤﴾ وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ
فَاتَّبِعُوْهُ وَاتَّقُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿١٥٥﴾ اَنْ تَقُوْلُوْٓا
اِنَّمَآ اُنْزِلَ الْكِتٰبُ عَلٰى طَآئِفَتَيْنِ مِنْ قَبْلِنَا ۪

విషయాల వివరణ, మార్గదర్శకం, కారుణ్యం వారు తమ ప్రభువును కలుసుకోవటాన్ని విశ్వసించాలని. (155) ఇదే విధంగా మేము ఈ గ్రంథాన్ని అవతరింపజేసాము. శుభాలు గల గ్రంథమిది. అందువల్ల మీరు దీన్ని అనుసరించండి. భయభక్తుల వైఖరిని అవలంభించండి. మీరు కరుణకు అర్హులు కావచ్చు. (156) అయితే మీరు "మాకు పూర్వం రెండు వర్గాలకు గ్రంథం ఇవ్వబడింది. వారు ఏమి పఠించేవారో, ఏమి బోధించేవారో మాకు తెలియదు. అని అనలేరు. (157) ఇంకా మీకు "మా పై గనుక గ్రంథాన్ని అవతరింపజేసి ఉన్నట్లయితే, మేము వారిని మించిన సన్మార్గగాములుగా అయి ఉండేవారము." అనే సాకులు చెప్పుకునే అవకాశం కూడా లేదు. మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుండి ఒక స్పష్టమైన ప్రమాణం, మార్గదర్శకం, కారుణ్యం వచ్చి ఉంది. ఇక అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవాడి కంటే వాటి నుండి అడ్డగించే వాడి కంటే పరమ దుర్మార్గుడెవడు? మా వాక్యాల పట్ల విముఖులయ్యేవారికి వారి ముఖ్య కారణంగా నీచమైన శిక్షను విధించి తీరుతాము. (158) దైవదూతలు వారి ముందు వచ్చి నిలబడాలనీ లేదా నీ ప్రభువే స్వయంగా రావాలనీ, లేదా నీ ప్రభువు యొక్క కొన్ని నిదర్శనాలు ప్రత్యక్షం కావాలనీ, వాళ్ళు నిరీక్షిస్తున్నారా ? నీ ప్రభువు యొక్క కొన్ని సూచనలు ప్రత్యక్షమయ్యే రోజున పూర్వం విశ్వసించకుండా ఉండే వక్తకీ, లేదా విశ్వసించి కూడా ఏ పుణ్యాన్ని సంపాదించుకోని వ్యక్తికీ ఎటువంటి లాభమూ చేకూరదు. ఓ ప్రవక్తా! ఇలా అను "అయితే, మంచిది మీరూ వేచి వుండండి. మేము వేచి ఉంటాము. (159) తమ ధర్మాన్ని ముక్కలుగా జేసి, వర్గాలుగా చీలిపోయిన వారితో నీకు ఎలాంటి సంబంధమూ లేదు. వారి వ్యవహారం కేవలం అల్లాహ్ అధీనంలో ఉంది. వారు ఏమి చేసేవారో ఆయనే వారికి తెలుపుతాడు. (160) అల్లాహ్ వద్దకు సత్కార్యాన్ని తీసుకువచ్చే వారి కొరకు పదింతలు పుణ్యం ఉంది.

وَإِنْ كُنَّا عَنْ دِرَاسَتِهِمْ لَغَافِلِينَ ۝ أَوْ تَقُولُوا لَوْ
أَنَّا أُنْزِلَ عَلَيْنَا الْكِتَابُ لَكُنَّا أَهْدَىٰ مِنْهُمْ ۚ
فَقَدْ جَاءَكُمْ بَيِّنَةٌ مِنْ رَبِّكُمْ وَهُدًى وَرَحْمَةٌ ۚ
فَمَنْ أَظْلَمُ مِمَّنْ كَذَّبَ بِآيَاتِ اللَّهِ وَصَدَفَ
عَنْهَا ۗ سَنَجْزِي الَّذِينَ يَصْدِفُونَ عَنْ آيَاتِنَا
سُوءَ الْعَذَابِ بِمَا كَانُوا يَصْدِفُونَ ۝ هَلْ يَنْظُرُونَ
إِلَّا أَنْ تَأْتِيَهُمُ الْمَلَائِكَةُ أَوْ يَأْتِيَ رَبُّكَ أَوْ يَأْتِيَ
بَعْضُ آيَاتِ رَبِّكَ ۗ يَوْمَ يَأْتِي بَعْضُ آيَاتِ رَبِّكَ
لَا يَنْفَعُ نَفْسًا إِيمَانُهَا لَمْ تَكُنْ آمَنَتْ مِنْ قَبْلُ
أَوْ كَسَبَتْ فِي إِيمَانِهَا خَيْرًا ۗ قُلِ انْتَظِرُوا إِنَّا
مُنْتَظِرُونَ ۝ إِنَّ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا
شِيَعًا لَسْتَ مِنْهُمْ فِي شَيْءٍ ۚ إِنَّمَا أَمْرُهُمْ إِلَى اللَّهِ
ثُمَّ يُنَبِّئُهُمْ بِمَا كَانُوا يَفْعَلُونَ ۝ مَنْ جَاءَ بِالْحَسَنَةِ
فَلَهُ عَشْرُ أَمْثَالِهَا ۖ وَمَنْ جَاءَ بِالسَّيِّئَةِ فَلَا
يُجْزَىٰ إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ ۝ قُلْ إِنَّنِي
هَدَانِي رَبِّي إِلَىٰ صِرَاطٍ مُسْتَقِيمٍ ۚ دِينًا قِيَمًا
مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۚ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ۝
قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ
رَبِّ الْعَالَمِينَ ۝ لَا شَرِيكَ لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ
وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ ۝ قُلْ أَغَيْرَ اللَّهِ أَبْغِي رَبًّا
وَهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ۚ وَلَا تَكْسِبُ كُلُّ نَفْسٍ
إِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۚ ثُمَّ إِلَىٰ
رَبِّكُمْ مَرْجِعُكُمْ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيهِ تَخْتَلِفُونَ ۝
وَهُوَ الَّذِي جَعَلَكُمْ خَلَائِفَ الْأَرْضِ وَرَفَعَ بَعْضَكُمْ
فَوْقَ بَعْضٍ دَرَجَاتٍ لِيَبْلُوَكُمْ فِي مَا آتَاكُمْ ۗ إِنَّ
رَبَّكَ سَرِيعُ الْعِقَابِ وَإِنَّهُ لَغَفُورٌ رَحِيمٌ ۝

దుష్కార్యాన్ని తీసుకువచ్చేవారికి, వారు ఎంత తప్పు చేసారో అంతే శిక్ష పడుతుంది. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. (161) ఓ ప్రవక్తా ! ఇలా పలుకు నిస్సందేహంగా నా ప్రభువు నాకు రుజుమార్గాన్ని ప్రసాదించాడు. అది ధృఢమైన ధర్మం ఏకాగ్రత తో అవలంభించిన ఇబ్రాహీమ్ విధానం. అతడు ముష్రికుల్లాంటివాడు కాడు. (162) ఇలా పలుకు, ''నా నమాజ్, నా సకల సమర్పణలు, నా జీవితం, నా మరణం సమస్తమూ. సకలలోకాల ప్రభువైన అల్లాహ్ కే అంకితం. (163) ఆయనకు భాగస్వామి ఎవరూ లేరు. ఇదే విధంగా నాకు ఆదేశించబడింది. అందరికంటే ముందు విధేయత చూపేవాణ్ణి నేనే. (164) ఇలా పలుకు ! అల్లాహ్‌ను కాదని నేను వేరే ప్రభువును కోరుకోవాలా ? ప్రతి దానికీ ప్రభువు ఆయనే అయినపుడు ? ప్రతి వ్యక్తి తాను సంపాదించే దానికి తానే బాధ్యుడు. బరువును మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. చివరకు మీరంతా మీ ప్రభువు వద్దకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీ విభేదాల గురించి మీకు వివరిస్తాడు. (165) ఆయనే మిమ్మల్ని భూమికి ప్రతినిధులుగా చేసాడు. మీలో కొందరికి కొందరిపై ఉన్నత స్థానాలను ప్రసాదించాడు. మీకు ఇచ్చిన వాటితోనే మిమ్మల్ని పరీక్షించాలని నిస్సందేహంగా నీ ప్రభువు శిక్షించటంలో నేర్పుగలవాడు. అధికంగా మన్నించేవాడు కరుణించేవాడు.

---

వెనుకటి ఆయతుల్లో, హలాల్, హరామ్ గురించి ఆదేశించే హక్కు కేవలం అల్లాహ్‌కే ఉందని బోధించబడింది. తిరస్కారులు, విగ్రహారాధకులు కొన్ని వస్తువులను హలాల్ గా మరి కొన్నింటిని హరామ్‌గా చేసుకున్న నిర్ణయం చాలా పెద్ద పొరపాటు.

ఇప్పుడు ఈ ఆయతులలో మానవునికి ఏ ఏ విషయాలు నష్టం కలిగిస్తాయో వాటిని అల్లాహ్ హరామ్‌గా ఆదేశించడం జరిగింది. ఉదా : అల్లాహ్‌కి సాటి కల్పించటం, తల్లిదండ్రుల అవిధేయత, పేదరికం వల్ల సంతాన హత్య, అశ్లీలానికి దూరంగా ఉండాలి. అధర్మంగా హత్య చేయటం, అనాధల సొమ్ము దోచుకోవటం, కొలతల్లో తూనికల్లో మోసం చేయటం, వాగ్దానబంగం.

**వివరణ :** 151వ వాక్యంలో మరియు దాని ముందు వాక్యాలలో ముష్రికుల ''మేము మా తాత ముత్తాతలు అల్లాహ్‌కి సాటి కల్పిస్తూ ఉన్నాము. మేము ఇష్టపడిన వాటిని హరామ్‌గా పరిగణిస్తున్నాము. ఇదంతా అల్లాహ్ సంకల్పంవల్లే జరుగుతుంది.'' అనే ఈ వాదనను ఖండించబడింది. ఇప్పుడు ఈ ఆయతుల్లో అల్లాహ్ తన ప్రవక్త (స) ను వాస్తవంగా అల్లాహ్ నిషేధించిన వాటిని పేర్కొనమని ఆదేశించడం జరిగింది. మూడు ఆయతులలో పది ముఖ్యమైన మరియు నిషేధించిన వాటిని పేర్కొనడం జరిగింది.

మొదటి వాక్యంలో అయిదు విషయాల గురించి పేర్కొనడం జరిగింది. (1) అల్లాహ్ కు సాటి కల్పించుట (ముస్నద్, అహ్మద్, తిర్‌మిజీ, దార్మీ) అబూజర్ (ర) ఒక హదీసె ఖుదుసీ లో ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''అల్లాహ్ ఇలా అంటున్నాడు. ''ఓ ఆదమ్ కుమారుడా ! నీవు నన్ను ప్రార్థించినా, వేడుకున్నా నేను క్షమిస్తాను. తెలీక చేసిన పాపాలను క్షమిస్తాను. భూమి నిండా పాపాలు చేసినా దానికి సమానంగా నేను క్షమించగలను. షరతు ఏమిటంటే నీవు ఇతరులను నాకు సాటి కల్పించకూడదు. (2) తల్లిదండ్రుల అవిధేయత దీన్ని గురించి అల్లాహ్ ఈ ఆయత్‌లో వారిని గురించి ప్రస్తావించి వివరించాడు. అల్లాహ్ ఖుర్ఆన్‌లోని చాలా ఆయతుల్లో తన విధేయత

తర్వాత తల్లిదండ్రుల విధేయతను గూర్చి పేర్కొన్నాడు. బుఖారీ, ముస్లింలలో ఇబ్నె మస్ఊద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ఒక సారి నేను ప్రవక్త (స) తో సత్కార్యాలలో ఏది ఉత్తమం అని ప్రశ్నించాను. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. నమాజును దాని సమయంలో పాటించడం, ఆ తరువాత అని నేను ప్రశ్నించాను. దానికి సమాధానంగా తల్లిదండ్రుల విధేయత అని అన్నారు. ఆ తరువాత అని నేను అడగ్గా, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయుట ''అని సమాధానం ఇచ్చారు. (3) సంతాన హత్య దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదు. అజ్ఞాన కాలంలో అరబ్బులు పేదరికం వల్ల తమ సంతానాన్ని హత్య చేసేవారు. మరియు తమ కూతుళ్ళను అవమానంగా భావించి సజీవ ఖననం చేసేవారు. బుఖారీ, ముస్లింలలో ఇబ్నెమస్ఊద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ఒక సారి ప్రవక్త (స) తో అన్నిటికంటే మహాపాపం ఏది అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్‌కి ఎవరిని సాటి కల్పించకు. ఎందుకంటే అతనే నిన్ను సృష్టించాడు. మళ్ళీ అడిగాను. దానికి సమాధానంగా మీతో పాటు తింటుందని మీరు మీ సంతానాన్ని చంపేస్తారా ? అని అన్నారు. మేము మీకూ వారికీ ఇద్దరికీ ఆహారాన్ని ప్రసాదిస్తామని అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఉపదేశించాడు. ఎందుకంటే సేవకుల ఆహారానికి వాళ్ళ యజమానలే బాధ్యులు. (4) అశ్లీలానికి దూరంగా ఉండాలి. వ్యాఖ్యానకర్తలు దీన్ని వ్యభిచారంగా పరిగణిస్తున్నారు. ముగీరాబిన్ షోబా ఇలా ఉల్ళేఖిస్తున్నారు.'' సఅద్‌బిన్ ఉబాదా ఇలా అన్నారు.'' నేను ఒక వేళ నా భార్యను పరాయి మగవానితో చూస్తే ఆమెను కరవాలంతో నరికి వేస్తాను.'' ఈ విషయం ప్రవక్త (స) కి తెలిసిన వెంటనే ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' నీవు సఅద్ పౌరుషాన్ని శంకిస్తున్నావా ? అల్లాహ్ సాక్షి నేను సఅద్ కన్నా పౌరుషం గలవాడిని. ఇంకా అల్లాహ్ నా కన్నా పౌరుషం గలవాడు. అందువల్లే అల్లాహ్ తఆలా గుప్తమైన, బహిరంగమైన వ్యభిచారాన్ని మరియు అశ్లీల విషయాలన్నింటిని నిషేధించాడు. (5) అధర్మంగా హత్య చేయటం. బుఖారీ, ముస్లిమ్‌లలో ఇబ్నెమస్ఊద్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. '' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' ముస్లిం వ్యక్తి రక్తాన్ని అల్లాహ్ నిషేధించాడు. ఎందుకంటే అతను అల్లాహ్ తప్ప ఎవరూ ఆరాధ్యులు లేరని మరియు నేను ప్రవక్తనని సాక్ష్యమిస్తున్నాడు. కాని ముగ్గురు వ్యక్తులు తప్ప వివాహిత వ్యభిచారి, ప్రాణానికి బదులు ప్రాణం, ఇస్లాం నుండి వెనుతిరిగిన వ్యక్తి తప్ప.

152 వ ఆయత్‌లో నాలుగు రకాలకు చెందిన నిషిద్ధాలు పేర్కొనబడ్డాయి. (1) అనాథల సొమ్మును అధర్మంగా ఖర్చు చేయటం, అనాథల సంరక్షకులకు అనాథల సొమ్ము బధ్రత, వ్యాపారంలో వేసి దాన్ని అధికం చేయాలని, మరియు అనాథలు యుక్త వయస్సుకు చేరగానే వారి ధనాన్ని వారికి అప్పగించాలని ఆదేశించబడింది. (2) తూనికల్లో కొలతల్లో మోసం చేయటం. తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకోవటం, కాని ఇచ్చేటప్పుడు మోసం చేయటం ఇది నైతికంగా చాలా నీచగుణం. షుఐబ్ (అ) జాతిలో ఈ నీచగుణం ఉండేది. ఇదే వారి నాశనానికి దారి తీసింది. ఈనాడు ఈ నీచగుణం సర్వసామాన్యమై పోయింది. అల్లాహ్ మనందరికీ దీన్నుండి కాపాడు గాక. ఆమీన్ (3) ఆజ్ఞాపాలనలో హెచ్చుతగ్గులు, సూరేనిసాలో అల్లాహ్ ఇలా ఉపదేశించాడు.

ఓ విశ్వాసులారా న్యాయంగా వ్యవహరించండి. అల్లాహ్ ప్రీతి కొరకు సత్యమైన సాక్ష్యం ఇచ్చేవారవ్వండి. అది మీకు వ్యతిరేకమైనా సరే లేదా మీ బంధువులదైనా సరే అల్లాహ్ ఎల్లప్పుడు న్యాయంగా ధర్మంగా వ్యవహరించమని ఆదేశిస్తున్నాడు. (4) వాగ్దానాన్ని భంగం చేయుట. చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా చేయటం. అది అల్లాహ్‌తో కాని, లేదా మానవునితోగాని, (తైసీరుర్రహ్మాన్)

153 వ వాక్యంలో ఖుర్ఆన్ లేదా ఇస్లాం లేదా, ఆదేశాలు, అని అర్థం ఇవి ప్రత్యేకంగా ఈ సూరాలో పేర్కొనబడ్డాయి. అవి, ఏకత్వం, దైవదౌత్యం ఇవే ఇస్లాం యొక్క ముఖ్యమైన ధర్మాలు, వీటి పైనే ఇస్లాం ఆధారపడి ఉంది. ఏ అర్థం తీసుకున్నా దాని భావం ఒక్కటే. ఇంకా ఇందులో సిరాతెముస్తఖీమ్'' ని పేర్కొనడం జరిగింది. ఎందుకంటే అల్లాహ్ మార్గం , ఖుర్ఆన్ మార్గం, ప్రవక్త (స) మార్గం అందరి మార్గం ఒక్కటే. అందువల్లే ఈ మార్గాన్నే అనుసరించాలి. దీనిపైనే ముస్లిముల వ్యక్తిగత సామూహిక జీవితం ఆధారపడి ఉంది. దీన్ని అవలంభించని ముస్లిం సమాజం వర్గాల్లో చీలిపోయింది. ముస్లిం సమాజాన్ని ఇతర మార్గాలను అనుసరించవద్దని హెచ్చరించబడింది. ఇంకో చోట అల్లాహ్ ఇలా ఆదేశించాడు. --(الشوری) (ان اقیموالدین ولا تتفرقوا)---- ధర్మాన్ని స్థాపించండి. అందులో చీలికలు కల్పించకండి. ధర్మంలో విభేదాలకు, చీలికలకు ఎటువంటి అనుమతి లేదు. దీన్ని గురించే ఒక హదీసులో ప్రవక్త (స) ఈ విధంగా విశదపరిచారు. ప్రవక్త (స) తన చేత్తో ఒక గీతను గీసారు. ఇది సన్మార్గం అని అన్నారు. దానికి ఇరువైపులా గీతలు గీసారు. ఇలా అన్నారు. ఈ మార్గాల్లో షైతాన్ కుర్చొని ఉన్నాడు. వాడు. వాటి వైపు ప్రజలను పిలుస్తూ ఉంటాడు. మరల ప్రవక్త (స) ఈ వాక్యాన్నే పఠించారు. ముస్నద్ అహ్మద్, ఇబ్నెకసీర్‌ల ఉల్లేఖనాల్లో ఇలా ఉంది. 'రెండు వైపులా రెండు గీతలు గీసారు. మొత్తం 4 గీతలు గీసారు. వాటిని షైతాన్ మార్గాలుగా చూపారు. కాని ఈనాడు కూడా చాలా మంది రుజుమార్గం ఒకటి కాదు 4 ఉన్నాయి. అంటున్నారు. నాలుగుమార్గాలూ రుజుమార్గాలే అంటున్నారు. అయితే అల్లాహ్ ఇలా ఉపదేశిస్తున్నాడు.'' -----------(سورہ یونس ۳۲) (فَمَاذَا بَعْدَ الْحَقِّ اِلَّا الضَّلَال)---------------- సత్యమార్గం తప్పితే మిగతావన్నీ వక్రమార్గాలే''

158 వ వాక్యం లో ఖుర్ఆన్‌ను అవతరింపజేసి, ముహమ్మద్ (స) దైవదౌత్యం ప్రసాదించి, మా బాధ్యతను మేము పూర్తి చేసామని చెప్పబడింది. దీని తరువాత కూడ వీళ్ళు అజ్ఞానాంధకారాల నుండి వేరు కాకపోతే వీళ్ళు వీరి వద్దకు దైవదూత రావాలని, లేదా వారి ప్రభువు వారి వద్దకు రావాలని, లేదా అల్లాహ్ సూచన ఏదైనా రావాలని వేచి ఉండి, ఇలా చేస్తున్నారు అంటే చాలా తెలివి తక్కువ పని చేస్తున్నట్లే. ఎందుకంటే అల్లాహ్ సూచన ప్రత్యక్షమైన తరువాత విశ్వసించుట, పశ్చాత్తాపపడటం అనేవి స్వీకరించబడవు. ఒక సహీ హదీసులో ఇలా ఉంది. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' సూర్యుడు పడమర నుండి ఉదయించనంతవరకు ప్రళయం రాదు. అలా జరిగినప్పుడు ప్రజలు విశ్వసించడం ప్రారంభిస్తారు'' మరల ప్రవక్త (స) ఈ వాక్యాన్నే పఠించారు. అరబిక్----- అంటే అప్పుడు విశ్వసించటం వారికి ఏ మాత్రం లాభం చేకూర్చదు. (బుఖారీ) అంటే అప్పుడు తిరస్కారి ఇస్లాం స్వీకరిస్తే స్వీకరించబడదు. పాపాత్ముడు పశ్చాత్తాపపడినా, క్షమాపణ కోరి అతని మొర ఆలకించబడదు. ఈ సూచన తరువాత సత్కార్యం స్వీకరించబడదు. హదీసుల్లో కూడా దీన్ని గురించి వివరించబడింది. ఈ హదీసులో విశ్వసించని వారికి, పశ్చాత్తాపపడని వాళ్లకు హెచ్చరించబడింది.

160 వ వాక్యంలో అల్లాహ్ అనుగ్రహాల గురించి, అతని ప్రసాదాలను గురించి వివరించబడింది. ఇవి కేవలం విశ్వాసులకే లభిస్తాయి. వారికి ఒక దానికి పదింతలు పుణ్యం ప్రసాదిస్తాడు. ఇది కనిష్ఠ ప్రతిఫలం. ఖుర్ఆన్ మరియు హదీసులో కొన్ని సత్కార్యాలకు వందరెట్లు, వెయ్యిరెట్లు, లక్షరెట్లు వరకు అధికం చేసి ప్రతిఫలం ఇవ్వబడుతుందని వివరణలో ఉన్నాయి. పాపాలు చేసి ఉండి, పశ్చాత్తాపం పడకుండా ఉండి, సత్కార్యాలు పాపాల కన్నా తక్కువగా ఉండి, అల్లాహ్ కరుణ లభించకుండా ఉండి, ఉంటే అల్లాహ్ వారి పాపాలకు తగినట్లుగానే శిక్షిస్తాడు.

# సూరతుల్ ఆరాఫ్ (మక్కీ)

సూరేఅన్ఆమ్‌లో ఖురైషులను ఇస్లాం వైపుకు బలమైన సాక్ష్యాధారాల ఆధారంగా ఆహ్వానించడం జరిగింది. ఇంకా కేవలం అల్లాహ్‌ను పూజించడమే ఇబ్రాహీమ్ మతమని ఎందుకంటే ఇబ్రాహీమ్ కేవలం అల్లాహ్‌నే ప్రార్థించేవారు. విగ్రహాలను ఆరాధించేవారు కారు. అని ఉపదేశించడం జరిగింది. సూరే ఆరాఫ్‌లో ''ఓ అరబ్బులారా ! అల్లాహ్ మీ నుండే మీ వద్దకు ఒక ప్రవక్తను పంపించాడు. అతను మీకు కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి విగ్రహాలను పూజించకండని ఇబ్రాహీమ్ మతాన్నే గుర్తుచేస్తున్నాడు. మళ్ళీ మీరు ఒకవేళ విగ్రహారాధనను, అల్లాహ్‌కు సాటి కల్పించడాన్ని అవలంభిస్తే ఏ విధమైన శిక్ష మీ కంటే ముందు జాతులపై వచ్చిందో అలాంటిదే మీ పై కూడా వచ్చి పడుతుంది. ఉదా :- నూహ్ జాతి, హూద్‌జాతి, సాలెహ్ జాతి, లూత్ జాతి, షుఐబ్‌జాతి.

ఆ జాతుల వారు తమ ప్రవక్తలను తిరస్కరించారు. ఇంకా ఏకత్వాన్ని తిరస్కరించారు. అల్లాహ్‌కు సాటి-కల్పించడంలో నిమగ్నమయి ఉండేవారు. అప్పుడు అల్లాహ్ వారి పై శిక్షను అవతరింపజేసాడు. వెంటనే వాళ్ళు నాశనం అయిపోయారు. సూరేఆరాఫ్‌లో ఆహ్వానించటం కన్నా హెచ్చరికనే అధిక ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. అంటే విగ్రహారాధకులను ''ఒక వేళ మీరు విగ్రహారాధనను వీడకపోతే దైవ శిక్షకు గురయ్యారనే అనుకోండి'' అని హెచ్చరించడం జరిగింది. ఆ దైవ శిక్ష మీ పై ఎప్పుడైనా రావచ్చు, రాత్రయినా, పగలయినా, మీరు పడుకున్నప్పుడైనా, మిమ్మల్ని అల్లాహ్ శిక్ష నుండి రక్షించడం ఎవరి తరమూ కాదు.

## సూరతుల్ ఆరాఫ్

1-30

(1) అలిఫ్-లామ్-మీమ్-సాద్ (2) ఇది ఒక గ్రంథం. నీ వైపునకు అవతరించబడింది. కనుక ఓ ప్రవక్తా ! దీన్ని గురించి నీ మనస్సులో ఎలాంటి అనుమానమూ ఉండరాదు. దీని ద్వారా నీవు హెచ్చరించాలనీ, ఇంకా విశ్వాసులకు హితోపదేశం కావాలనీ దీని ఉద్దేశం. (3) ప్రజలారా ! మీ ప్రభువు తరపు నుండి మీ పై అవతరించబడిన దానిని అనుసరించండి. మీ ప్రభువును కాదని ఇతర సంరక్షకులను అనుసరించకండి. కాని మీరు చాలా స్వల్పంగా హితభోధను స్వీకరిస్తున్నారు. (4) మేము నాశనం చేసిన నగరాలు చాలా ఉన్నాయి. వాటిపై మా శిక్ష హఠాత్తుగా రాత్రి సమయంలో విరుచుకుపడింది. లేదా పగటి సమయంలో వారు విశ్రాంతి

(٧) سُورَةُ الْأَعْرَافِ مَكِّيَّةٌ (٣٩)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓصٓ ۚ كِتٰبٌ اُنْزِلَ اِلَيْكَ فَلَا يَكُنْ فِيْ صَدْرِكَ
حَرَجٌ مِّنْهُ لِتُنْذِرَ بِهٖ وَذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ۝
اِتَّبِعُوْا مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوْا مِنْ
دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۗ قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ۝ وَكَمْ مِّنْ
قَرْيَةٍ اَهْلَكْنٰهَا فَجَآءَهَا بَاْسُنَا بَيَاتًا اَوْ هُمْ قَآئِلُوْنَ ۝
فَمَا كَانَ دَعْوٰىهُمْ اِذْ جَآءَهُمْ بَاْسُنَآ اِلَّآ اَنْ قَالُوْٓا
اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ۝ فَلَنَسْـَٔلَنَّ الَّذِيْنَ اُرْسِلَ اِلَيْهِمْ
وَلَنَسْـَٔلَنَّ الْمُرْسَلِيْنَ ۝ فَلَنَقُصَّنَّ عَلَيْهِمْ بِعِلْمٍ وَّمَا
كُنَّا غَآئِبِيْنَ ۝

తీసుకుంటూ ఉండగా వచ్చిపడింది.(5) మా శిక్ష వారిపై వచ్చిపడినపుడు వారి నోటి నుండి నిజంగానే మేము దుర్మార్గులం'' అనే రోదన తప్ప మరేమీ రాలేదు. (6) మేము ఎవరి వద్దకు ప్రవక్తలను పంపామో వారిని మేము ప్రశ్నిస్తాము. ఇంకా ప్రవక్తలను కూడా ప్రశ్నిస్తాము. (7) స్వయంగా మేమే మొత్తం గాథను సంపూర్ణ జ్ఞానంతో వారి ముందు పెడతాము. మేము ఎంత మాత్రం అదృశ్యంగా లేము. (8) బరువు ఆ రోజున సత్యానిదే అవుతుంది. ఎవరి తూనిక పళ్ళాలు బరువుగా ఉంటే వారే సాఫల్యం పొందేవారు. (9) ఎవరి తూనిక పళ్ళాలు తేలికగా ఉంటాయో వారే తమమ్మతాము నష్టానికి గురి చేసుకునేవారు. ఎందుకంటే వారు మా ఆయతులను తిరస్కరిస్తూ ఉండేవారు. (10) మేము మిమ్మల్ని భూమిపై అధికారాలతో నివశింపజేసాము. మీ కొరకు ఇక్కడ ఉపాధి వసతులను ఏర్పాటు చేసాము. కాని మీరు బహు స్వల్పంగానే కృతజ్ఞతలు తెలుపుతున్నారు. (11) మేము మిమ్మల్ని సృష్టించాము. తరువాత మిమ్మల్ని తీర్చిదిద్దాము. ఆ తరువాత ఆదమ్‌కు సాష్టాంగ పడండని దైవదూతలను ఆజ్ఞాపించాము. వెంటనే వారందరూ సాష్టాంగపడ్డారు. కాని ఇబ్లీసు ఎంతమాత్రం సాష్టాంగపడలేదు. (12) అల్లాహ్ ఇలా ప్రశ్నించాడు. ''నిన్ను నేను ఆదేశించినప్పటికీ సాష్టాంగం నుండి నిన్ను నిరోధించింది ఏమిటి. ఇలా అన్నాడు. '' నేను అతనికంటే ఉన్నతుడ్ని. నీవు నన్ను అగ్నితో సృష్టించావు. అతన్ని మాత్రం మట్టితో సృష్టించావు. (13) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు.'' అయితే సరే ఇక్కన్నుంచి క్రిందికి దిగు. ఇక్కడ గర్వంగా మాట్లాడే హక్కు నీకు ఎంత మాత్రం లేదు. అందువల్ల ఇక్కడి నుండి వెళ్ళిపో. నిశ్చయంగా నీవు నీచమైనవాడవు. (14) ఇలా అన్నాడు.'' వారందరూ లేపబడే రోజు వరకు నాకు గడవునివ్వు (15) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు.'' నీకు గడువు ఇవ్వబడుతుంది. (16) ఇలా అన్నాడు.'' నీవు నన్ను మార్గభ్రష్టత్వానికి

وَالْوَزْنُ يَوْمَئِذِ ِالْحَقُّ ۚ فَمَنْ ثَقُلَتْ
مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿٨﴾ وَمَنْ خَفَّتْ
مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ بِمَا كَانُوْا
بِاٰيٰتِنَا يَظْلِمُوْنَ ﴿٩﴾ وَلَقَدْ مَكَّنّٰكُمْ فِي الْاَرْضِ وَ
جَعَلْنَا لَكُمْ فِيْهَا مَعَايِشَ ۭ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ﴿١٠﴾
وَلَقَدْ خَلَقْنٰكُمْ ثُمَّ صَوَّرْنٰكُمْ ثُمَّ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ
اسْجُدُوْا لِاٰدَمَ ڰ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۭ لَمْ يَكُنْ مِّنَ
السّٰجِدِيْنَ ﴿١١﴾ قَالَ مَا مَنَعَكَ اَلَّا تَسْجُدَ اِذْ اَمَرْتُكَ ۭ
قَالَ اَنَا خَيْرٌ مِّنْهُ ۚ خَلَقْتَنِيْ مِنْ نَّارٍ وَّخَلَقْتَهٗ مِنْ
طِيْنٍ ﴿١٢﴾ قَالَ فَاهْبِطْ مِنْهَا فَمَا يَكُوْنُ لَكَ اَنْ
تَتَكَبَّرَ فِيْهَا فَاخْرُجْ اِنَّكَ مِنَ الصّٰغِرِيْنَ ﴿١٣﴾ قَالَ
اَنْظِرْنِيْٓ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ﴿١٤﴾ قَالَ اِنَّكَ مِنَ
الْمُنْظَرِيْنَ ﴿١٥﴾ قَالَ فَبِمَآ اَغْوَيْتَنِيْ لَاَقْعُدَنَّ لَهُمْ
صِرَاطَكَ الْمُسْتَقِيْمَ ﴿١٦﴾ ثُمَّ لَاٰتِيَنَّهُمْ مِّنْۢ بَيْنِ
اَيْدِيْهِمْ وَمِنْ خَلْفِهِمْ وَعَنْ اَيْمَانِهِمْ وَعَنْ
شَمَاۗىِٕلِهِمْ ۭ وَلَا تَجِدُ اَكْثَرَهُمْ شٰكِرِيْنَ ﴿١٧﴾ قَالَ
اخْرُجْ مِنْهَا مَذْءُوْمًا مَّدْحُوْرًا ۭ لَمَنْ تَبِعَكَ
مِنْهُمْ لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنْكُمْ اَجْمَعِيْنَ ﴿١٨﴾ وَيٰٓاٰدَمُ
اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ فَكُلَا مِنْ حَيْثُ شِئْتُمَا
وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ﴿١٩﴾
فَوَسْوَسَ لَهُمَا الشَّيْطٰنُ لِيُبْدِيَ لَهُمَا مَا وٗرِيَ عَنْهُمَا
مِنْ سَوْاٰتِهِمَا وَقَالَ مَا نَهٰىكُمَا رَبُّكُمَا عَنْ
هٰذِهِ الشَّجَرَةِ اِلَّآ اَنْ تَكُوْنَا مَلَكَيْنِ اَوْ تَكُوْنَا
مِنَ الْخٰلِدِيْنَ ﴿٢٠﴾ وَقَاسَمَهُمَآ اِنِّىْ لَكُمَا لَمِنَ
النّٰصِحِيْنَ ﴿٢١﴾ فَدَلّٰىهُمَا بِغُرُوْرٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ
بَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ

గురిచేసినట్లు నేను కూడా నీ రుజుమార్గం పై వీరి కొరకు మాటు వేసి కూర్చుంటాను. (17) ముందూ, వెనుకా, కుడీఎడమ వైపుల నుండి వారిని చుట్టుముడతాను. వారిలో అధికులను కృతజ్ఞులుగా పొందవు. (18) ఇలా సెలవిచ్చాడు.''వెళ్ళిపో ఇక్కన్నుండి నీచుడవై, అవమానితుడవై, వారిలో నిన్ను అనుసరించే వారందరితో నిన్ను కలిపి నరకాన్ని నింపుతాను. (19) ఓ ఆదమ్ ! నీవూ, నీ భార్యా ఇద్దరూ స్వర్గంలో నివసించండి. ఎక్కడ ఏది మీ మనస్సు కోరినా దానిని తినండి. కాని ఈ వృక్షం దరిదాపులకు కూడా పోవద్దు. పోతే దుర్మార్గుల్లో కలిసిపోతారు. (20) తరువాత షైతాను వారిని ప్రేరేపించాడు. పరస్పరం గుప్తంగా ఉన్నవారి మర్మాంగాలను వారి ముందు బహిర్గతం చేసేందుకు. వాడు వారితో ఇలా అన్నాడు.'' మీ ప్రభువు మిమ్మల్ని ఈ వృక్షం వద్దకు పోవద్దని వారించటానికి కారణం, మీరు దైవదూతలు అయిపోతారనేదే. లేదా మీకు శాశ్వత జీవితం లభిస్తుందనేదే (21) ఇంకా వాడు ప్రమాణం చేసి వారితో ''నేను మీ నిజమైన శ్రేయోభిలాషిని'' అని అన్నాడు. (22) ఈ విధంగా వారిద్దరినీ తన వైపునకు త్రిప్పుకున్నాడు. చివరకు వారు ఆ వృక్షాన్ని రుచి చూడగానే, వారి మర్మాంగాలు వారి ముందు ప్రత్యక్షమయ్యాయి. వెంటనే వారు తమ శరీరాలను ఆకులతో కప్పుకోసాగారు. వారి ప్రభువు వారిని పిలిచి ఇలా అన్నాడు. ''నేను మిమ్మల్ని వారించ లేదా. ఆ చెట్టు వద్దకు పోవద్దని ? చెప్పలేదా షైతాను మీకు బహిరంగ శత్రువని ? (23)వారు ఉభయులూ ఇలా వేడుకున్నారు. ''ఓ మా ప్రభూ ! మమ్మల్ని మేము అన్యాయం చేసుకున్నాము. నీవు గనుక మమ్మల్ని మన్నించకపోతే, కనికరించకపోతే మేము నిశ్చయంగా సర్వ నాశనం అయిపోతాము. (24) అల్లాహ్ ఇలా అన్నాడు. ''దిగిపోండి, మీరు పరస్పరం శత్రువులు ఒక నిర్ణీత కాలం వరకు మీకు భూమిలోనే నివాసము ఉపాధి సదుపాయాలు ఉంటాయి.'' ఇలా

وَّرَقِ الْجَنَّةِ ۖ وَنَادٰىهُمَا رَبُّهُمَآ اَلَمْ اَنْهَكُمَا عَنْ
تِلْكُمَا الشَّجَرَةِ وَاَقُلْ لَّكُمَآ اِنَّ الشَّيْطٰنَ لَكُمَا عَدُوٌّ
مُّبِيْنٌ (22) قَالَا رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ٚ وَاِنْ لَّمْ
تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ (23) قَالَ
اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِى الْاَرْضِ
مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ (24) قَالَ فِيْهَا تَحْيَوْنَ وَ
فِيْهَا تَمُوْتُوْنَ وَمِنْهَا تُخْرَجُوْنَ (25) يٰبَنِىْٓ اٰدَمَ
قَدْ اَنْزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا يُّوَارِىْ سَوْاٰتِكُمْ وَرِيْشًا ۖ
وَلِبَاسُ التَّقْوٰى ۙ ذٰلِكَ خَيْرٌ ۚ ذٰلِكَ مِنْ اٰيٰتِ اللّٰهِ
لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ (26) يٰبَنِىْٓ اٰدَمَ لَا يَفْتِنَنَّكُمُ الشَّيْطٰنُ
كَمَآ اَخْرَجَ اَبَوَيْكُمْ مِّنَ الْجَنَّةِ يَنْزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا
لِيُرِيَهُمَا سَوْاٰتِهِمَا ۗ اِنَّهٗ يَرٰىكُمْ هُوَ وَقَبِيْلُهٗ مِنْ
حَيْثُ لَا تَرَوْنَهُمْ ۗ اِنَّا جَعَلْنَا الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ
لِلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ (27) وَاِذَا فَعَلُوْا فَاحِشَةً قَالُوْا
وَجَدْنَا عَلَيْهَآ اٰبَآءَنَا وَاللّٰهُ اَمَرَنَا بِهَا ۗ قُلْ
اِنَّ اللّٰهَ لَا يَأْمُرُ بِالْفَحْشَآءِ ۗ اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ
مَا لَا تَعْلَمُوْنَ (28) قُلْ اَمَرَ رَبِّىْ بِالْقِسْطِ ۟ وَاَقِيْمُوْا
وُجُوْهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِيْنَ
لَهُ الدِّيْنَ ۚ كَمَا بَدَاَكُمْ تَعُوْدُوْنَ (29) فَرِيْقًا هَدٰى
وَفَرِيْقًا حَقَّ عَلَيْهِمُ الضَّلٰلَةُ ۗ اِنَّهُمُ اتَّخَذُوا
الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ اللّٰهِ وَيَحْسَبُوْنَ
اَنَّهُمْ مُّهْتَدُوْنَ (30)

అన్నాడు.(25) మీరు అక్కడే జన్మిస్తారు, అక్కడే మరణిస్తారు. చివరకు అక్కడి నుండే తీయబడతారు '' (26) ఓ ఆదము సంతానమా! మేము మీపై దుస్తులును అవతరింపచేసాము అవి మీ మర్మాంగాలను కప్పుతాయి. మీ అలంకరణకు సాధనంగా ఉంటాయి. భయభక్తుల దుస్తులే మంచి దుస్తులు, ఇవి అల్లాహ్ సూచనల్లో ఒక సూచన, ప్రజలు దీని ద్వారా హితబోధను గ్రహిస్తారని (27) ఓ ఆదము సంతానమా! షైతాను మీ మాతాపితలను స్వర్గం నుంచి బహిష్కరింపజేసినట్లు, వారి మర్మాంగాలు పరస్పరం బహిర్గతం కావటానికి వారి వస్త్రాలను, వారి పై నుండి తొలగింపజేసినట్లు మళ్ళీ మిమ్మల్ని వాడు ఆపదకు గురి చెయ్యటం అనేది జరక్కూడదు. వాడూ, వాడి సహచరులూ, మీరు వారిని చూడలేని ప్రదేశం నుండి మిమ్మల్ని చూస్తారు. మేము ఈ షైతానులను విశ్వసించని వారి కొరకు సంరక్షకులుగా చేసాము. (28) ఏదైనా సిగ్గుమాలిన పని చేసినప్పుడు వీళ్ళు ఏమంటారంటే, ''ఈ పద్ధతినే మా తాత ముత్తాతలు అవలంభిస్తూ ఉండగా మేము చూసాము. ఇలా చెయ్యండి. అని అల్లాహ్‌యే మమ్మల్ని ఆదేశించాడు. ఇలా అను, ''అశ్లీలమైన పనిని అల్లాహ్ ఎన్నడూ ఆదేశించడు. మీకు తెలియని వాటిని గురించి మీరు అల్లాహ్‌కు అంటగడుతున్నారేమిటి ? (29) ఇలా అను, ''నా ప్రభువు సత్యాన్ని, గురించి ఆదేశించాడు, ఇంకా మీరు ప్రతి ఆరాధనలో మీ ముఖాన్ని సరిగ్గా ఉంచుకోండి, అతన్నే వేడుకోండి. ధర్మాన్ని అతనికే అంకితం చేస్తూ, ఆయన మిమ్మల్ని పుట్టించిన విధంగానే మళ్లీ మీరు పుట్టించబడతారు. (30) ఒక వర్గానికి రుజుమార్గం ప్రసాదించాడు, ఇంకోవర్గానికి మార్గభ్రష్టత్వం పట్టుకుంది. ఎందుకంటే, వారు అల్లాహ్‌కు బదులుగా షైతానులను తమ సంరక్షకులుగా చేసుకున్నారు. అయినా వారు ''మేము రుజుమార్గంలోనే ఉన్నాం'' అనే భావిస్తున్నారు.

---

**వ్యాఖ్యానం :** సూరే ఆరాఫ్ మక్కాలో అవతరించబడింది. ఇది ఖుర్‌ఆన్ సూరాల్లో ఏడవది. ఇందులో 206 వాక్యాలు, 24 రుకూలు గలవు. ఆరాఫ్ అంటే ఎత్తయిన ప్రదేశము లేదా కట్టడము అని అర్థం. 47, 146 వాక్యాల్లో ఆరాఫ్‌లో ఉన్న వారి గురించి ప్రస్తావించబడింది. సూరే అన్‌ఆమ్ అవతరించబడినపుడే సూరే ఆరాఫ్ కూడా అవతరించబడింది. అయితే ఏది ముందు అవతరించబడిందనే విషయం మాత్రం చెప్పలేం. కాని పరిశీలిస్తే మాత్రం రెండు ఒకే సమయంలో అవతరించబడ్డాయని తెలుస్తుంది. సూరే అన్‌ఆమ్, సూరే ఆరాఫ్ రెండూ వివరణాత్మకమైన సూరాలు, ఇక్కడ మక్కీ సూరాల అవతరణకు కారణాలను ప్రస్తావించటం తప్పనిసరి అనిపిస్తుంది. మదనీ సూరాలు కొంచెం ప్రయత్నిస్తే వాటి అవతరణా, కారణాలు, కాలాలు తెలుసుకోవచ్చును.

ఇంకా చాలా సూరాల వివరాలు అయితే ప్రామాణిక హదీసుల్లో చాలా సులభంగా లభిస్తాయి. కాని మక్కా సూరాల గురించి మన వద్ద పూర్తి వివరాలు లేవు. తెలిసినా అవి చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఎందుకంటే ఆ కాలం తేదీలు, దినాలు వివరంగా లిఖించబడి లేవు. అందువల్ల మక్కీ సూరాల గురించి చారిత్రక ఆధారాల కన్నా వాటి కారణాల వైపు సూచనలిచ్చే ఆధారాలను మాత్రమే నమ్మవలసివస్తుంది. వీటి ద్వారానే ఒక వాక్యం గురించైనా లేదా ఒక సూరా గురించైనా మనం ఇది ఫలానా తేదీన లేదా, ఫలానా సందర్భంలో లేదా ఫలానా రోజు అవతరించబడింది. అని ఖచ్చితంగా చెప్పలేము. సాధ్యమైనంతవరకు ఒక వైపు మక్కీ సూరాలలోపలి ఆధారాలు, మరొకవైపు ప్రవక్త (స) మక్కి జీవితాన్ని ముందు ఉంచి రెంటి పై విచారించి ఏ సూరాకి ఏ కాలంతో సంబంధం ఉంది అని నిర్ణయిస్తాము. ఇలాంటి ఆలోచనా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవక్త (స) మక్కి జీవితాన్ని గురించి ఆలోచిస్తే ఇస్లాం సందేశం రిత్యా మనకు నాలుగు కాలాలు కనబడతాయి. (1) మొదటి

కాలం దైవదౌత్యం నుండి దౌత్య ప్రచారం వరకు, సుమారు మూడు సంవత్సరాలు, ఇందులో సందేశ ప్రచారం రహస్యంగా ప్రత్యేక వ్యక్తులకు చేయడం జరిగేది. ఈ విషయం మక్కాలోని సామాన్యులకు తెలిసేది కాదు. (2) రెండవకాలం దైవదౌత్య ప్రచారం నుండి అత్యాచారాలు, దుర్మార్గాలు, అల్లర్లు ప్రారంభం వరకు - సుమారు రెండు సంవత్సరాల వరకు ఈ కాలంలో మొదట వ్యతిరేకత మొదలయింది . ఆ తరువాత తిరస్కారంగా రూపు దాల్చింది.

క్రమంగా హేళన, ఎగతాళి, అపోహలు, తిట్లు, అబద్ధపు అభాండాలు, ధిక్కారం , బహిష్కరణ వరకు పరిస్థితి వచ్చింది. చివరికి పేద, బలహీనులైన అనాథ ముస్లింలు హింసకు గురయ్యారు. (3) మూడవ రకం ఉపద్రవాల ప్రారంభం (దైవదౌత్యం) నుండి అబూతాలిబ్ మరియు ఖదీజా మరణం వరకు (దైవదౌత్యం 10) సుమారు 5 లేక 6 సంవత్సరాలు, ఇందులో వ్యతిరేకత చాలా తీవ్ర రూపం దాల్చింది. చాలా మంది ముస్లిములు అవిశ్వాసుల అత్యాచారాలను, దుర్మార్గాలను భరించలేక హబ్షావైపు వలసపోయారు. ప్రవక్త (స) మరియు అతని కుటుంబ సభ్యులతో ఇతర ముస్లిములతో సామాజిక, ఆర్థిక సంబంధాలను త్రెంచుకున్నారు. (బహిష్కరణకు గురయ్యారు.) ప్రవక్త (స) తన అనుచరులతో, స్నేహితులతో కలసి షుఐబ్ అబీతాలిబ్ లో (బంధించి) ఉంచబడ్డారు. (4) నాల్గవరకం (దైవదౌత్యం 10) నుండి (దైవదౌత్యం 13 వరకు, సుమారు మూడు సంవత్సరాలు . ఇది ప్రవక్త (స), అతని అనుచరులకు కఠినమైన కష్టకాలంగా పరిణమించింది. మక్కాలో జీవించడం. దుర్భరమైపోయింది. తాయిఫ్‌వెళ్ళారు. అక్కడ కూడా రక్షణ లభించలేదు. హజ్ కాలంలో ప్రతి తెగవారితో ఇస్లాం స్వీకరించమని మరియు తనకు సహాయం చేయమని ప్రాధేయపడేవారు. కాని అన్నివైపుల నుండి తిరస్కారమే వినవలసి వచ్చింది. ఇటు మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స) ని చంపటానికి లేదా బంధించటానికి, లేదా అతన్ని బహిష్కరించడానికి కుట్రలు పన్నుతున్నారు. చివరికి అల్లాహ్ దయ వలన అన్సార్ల హృదయాలు ఇస్లాం కొరకు తెరుచుకున్నాయి. వారి ఆహ్వానం పై ప్రవక్త (స) మదీనా వలసపోయారు. ప్రతి కాలంలో అవతరించబడిన సూరాలు అంశాలరిత్యా వివరించే పద్ధతి రిత్యా, ఇతర సూరాలకు వేరుగా ఉంటాయి. వీటిలో చాలా స్థానాల్లో కొన్ని సూచనలు కారణాలను కాలాలను సూచిస్తాయి. ప్రతి కాలం యొక్క ప్రత్యేకతల ప్రభావం ఆ కాలంలో అవతరించబడిన ఆయతులలో చాలా వరకు కనబడుతుంది. ఈ సూరా ప్రధానాంశం దైవదౌత్యం. వెనుకటి సూరాలో ఏకత్వం గురించి చర్చించబడింది. తిరస్కారులను దైవప్రవక్తకు విధేయులయ్యేటట్లు వారిని వత్తిడికి గురిచేయటమే ప్రధానమైన విషయం.

2 వ ఆయత్ ఈ వాక్యం ద్వారా ప్రవక్త (స) ను నిర్భయంగా తన బాధ్యత నిర్వర్తించమని ప్రోత్సహించటం జరిగింది. ఈ కాలంలో అవిశ్వాసులు వ్యతిరేకతను తమ ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు. అవిశ్వాసులు తమకు సాధ్యమైన అన్నీ మార్గాలను అవలంభించడానికి సిద్ధమయ్యారు. ఈ గ్రంథం ద్వారా తీర్పుదినం గురించి వివరంగా తెలుపమని, వాళ్ళు విశ్వసిస్తారు, విశ్వసించరు ఈ విషయం గురించి మిమ్మల్ని ప్రశ్నించటం జరగదని మీపై కేవలం సందేశాన్ని అందజేయవలసిన బాధ్యత మాత్రమే ఉందని ప్రవక్త (స) ని ఉపదేశించడం జరిగింది.

4,5 వాక్యాల్లో అల్లాహ్ శిక్ష రాత్రి సమయంలోనూ, రావచ్చు పగటి సమయంలోనూ, రావచ్చు. ఏ సమయంలో వచ్చినా దాన్ని ఎవరూ ఆపలేరు, దాన్నుండి ఎవరూ తప్పించుకోలేరు.కేవలం అల్లాహ్ రక్షించిన వారే తప్పించుకున్నారు. ఇక్కడ ఖురైషులను హెచ్చరించబడింది. ఎన్నో జాతులపై రాత్రి వేళైనా లేదా పగటి

వేళైనా అల్లాహ్ ఎప్పుడు తలచుకుంటే అప్పుడే శిక్షను పంపడం జరిగింది. అవినాశనం చేయబడ్డాయి. వారిలో ఎవరూ అల్లాహ్ కు ఎదురుగా నిలబడలేకపోయారు. ఇంకా ప్రతి జాతివారు తమ నేరాన్ని ఒప్పుకుంటూ తన్ను తాను దైవశిక్షకు గురిచేసుకున్నారు. ఉద్దేశం ఏమిటంటే ఒకవేళ మీరు కూడా ఈ అవతరించబడిన దానిని అనుసరించకపోతే మీ పర్యవసానం కూడా ఇదే అవుతుంది. అని హెచ్చరించబడింది. 6 వ వాక్యంలో ఉమ్మతీలను'' మీ వద్దకు ప్రవక్తలు వచ్చారా ? వారు మీకు మా సందేశాన్ని అందించారా ?'' అని ప్రశ్నించబడుతుంది. అక్కడ వాళ్ళు ఇలా సమాధానమిస్తారు. ''ఓ అల్లాహ్ నిస్సందేహంగా నీ ప్రవక్తలు మా వద్దకు వచ్చారు కాని మా జాతకం బాగులేక మేము వారిని అనుసరించలేదు.'' ఇంకా ప్రవక్తలను ఇలా ప్రశ్నించడం జరుగుతుంది.'' మీరు మా సందేశాన్ని మీ ఉమ్మతీలకు అందజేసారా ?, వారు దాని పట్ల ఏ విధంగా ప్రవర్తించారు.

ప్రవక్తలు ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తారు. 9,8 వాక్యాలలో సత్కార్యాలను, దుష్కార్యాలను తూచే విషయాన్ని గురించి తెలుపబడింది. ఇది తీర్పుదినం జరుగుతుంది. దీన్ని గురించి ఖుర్ఆన్‌లో చాలాచోట్ల పేర్కొనడం జరిగింది. హదీసుల్లో కూడా చాలా చోట్ల దీని ప్రస్తావన వచ్చింది. దీని అర్థం ఏమిటంటే కర్మలు తూనికలో తూయబడతాయి. ఎవరి సత్కార్యాల వళ్ళెం బరువుగా ఉంటుందో వారే సాఫల్యం పొందుతారు. ఎవరి సత్కార్యాల వళ్ళెం తేలికగా ఉంటుందో వారే సాఫల్యం పొందరు. ఈ కార్యాలు ఎలా తూయబడతాయి. ఎందుకంటే ఇవి ఘనపదార్థాలు కావు. వాటికి ఆకారం లేదు, ఈ విషయంలో ఒకరి అభిప్రాయం ఏమిటంటే అల్లాహ్ తీర్పుదినం నాడు వాటిని శారీరక ఆకారం కల్పించి వాటిని తూయడం జరుగుతుంది. రెండవ అభిప్రాయం ఏమిటంటే వారి కర్మలు వ్రాయబడి ఉన్న చిట్టాలు తూయబడతాయి. మూడవ అభిప్రాయం ఏమిటంటే ఆ కర్మలు చేసిన వారినే తూయడం జరుగుతుంది. ఈ అభిప్రాయాలన్నింటికీ సహీ హదీసుల్లో సరైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. అందువల్ల ఇమామ్ ఇబ్నె కసీర్ ఈ మూడు సాధ్యం కావచ్చు అని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా త్రాసు, పాపపుణ్యాలు తూయబడటం అనేది ఖుర్ఆన్ హదీసుల్లో ధృవీకరించబడింది. దీన్ని తిరస్కరించేవారు దీన్ని గురించి కల్పనలు చేసేవారు మార్గభ్రష్టతకు గురవుతారు. అయితే ఈ ఆధునిక యుగంలో దీన్ని ఎంత మాత్రం తిరస్కరించలేము. ఆకారం, ఘనరూపం, బరువులేని వస్తువులను కూడా తూయటం జరుగుతుంది. 10 వ వాక్యంలో అల్లాహ్ తన లెక్కలేని అనుగ్రహాలను గుర్తుచేసి తన దాసులను తన ఆజ్ఞాపాలన చేయాలని, నిషిద్ధాలకు దూరంగా ఉండాలని ప్రోత్సాహించబడింది. సృష్టికర్త మానవుల కొరకు భూమిని శాంతి బద్రతల నిలయంగా చేసాడు. దానిపై పర్వతాలను నియమించాడు. నదులను ప్రవహింపజేసాడు. సుందరమైన భవనాలు నిర్మించటం నేర్పాడు. భూమిపై ఉండేవస్తువుల, జంతువుల వినియోగాన్ని ధర్మ సమ్మతంచేసాడు. ఆహారపానీయాల ఏర్పాటు చేసాడు. వీటిని అనుభవిస్తూ మానవుడు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలపాలి. ఇంకా అతన్ని అధికంగా ప్రార్థిస్తూ ఉండాలి. కాని వాస్తవ మేమిటంటే చాలా మంది మానవులు చాలా స్వల్పంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 11 వ వాక్యంలో అల్లాహ్ ఆదమ్ (అ) గౌరవాన్ని ఉన్నతస్థానాన్ని, ప్రత్యేకతలను పేర్కొన్న తరువాత సర్వ మానవాళిని ఇబీసు వారి బద్ధ శత్రువు అని హెచ్చరించటం జరిగింది. ఇబ్లీసు ఆదమ్ (అ) కాలం నుండే వారి, వారి సంతానం పట్ల ఈర్ష్య భావం కలిగి ఉన్నాడు. ఇంకా వారిని ఇహపరాల రిత్యా నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నాడు. అందువల్ల వాడి నుండి తమ్ము తాము కాపాడుకోవడం తప్పనిసరి వాక్యంలో --خَلَقْنَاكُمْ-----------

బహువచనాన్ని ఉపయోగించడం జరిగింది. కాని ఆదమ్ (అ) ని ఉద్దేశించి ఉంది. అంటే ఆదమ్ (అ) మానవులందరికి తండ్రివంటివారు. అల్లాహ్ ఆదమ్ (అ) ని మట్టితో తన చేతులతో సృష్టించి మానవ రూపం ప్రసాదించన తరువాత అతనిలో ఆత్మను ఊదాడు. ఆ తరువాత దైవదూతలందరిని అతనికి సాష్టాంగ ప్రమాణం చేయమని ఆదేశించాడు. వెంటనే దైవదూతలందరూ సాష్టాంగప్రమాణం చేసారు. కాని ఇబ్లీసు సాష్టాంగ ప్రమాణం చేయడానికి తిరస్కరించాడు. అప్పుడు అల్లాహ్ ''నేను సజ్దా చేయమని ఆదేశించినా నిన్ను సజ్దా చేయకుండా ఆపిందెవరు ?'' అని ప్రశ్నించారు. అప్పుడు ఇబ్లీసు ఇలా అన్నాడు.'' నేను అతని కన్నా గొప్పవాడిని, నన్ను నువ్వు అగ్నితో సృష్టించావు. అగ్ని మట్టి కన్నా ఉన్నతమైనది'' ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ఇబ్లీసు అగ్ని మరియు మట్టి యొక్క ధర్మాలపై తన దృష్టిని కేంద్రీకరించాడు. అతన్ని అల్లాహ్ సృష్టించాడనీ, ఇంకా అతనిలో ఆత్మను ఊదాడని మరచిపోయాడు. మీరందరూ అతనికి సాష్టాంగప్రమాణం చేయండి. అనే ఆదేశాన్ని తన వృథా కల్పనల ద్వారా తిరస్కరించాడు. ఈ విధంగా దైవకారుణ్యం నుండి బహిష్కరించబడ్డాడు.

''అగ్ని మట్టి కన్నా ఉన్నతమైనది. అనే వాడి వాదనకూడా సరైనది కాదు. ఎందుకంటే మట్టిలో నమ్రత, వివేకం, ఆలోచనా మరియు నిలకడలాంటి స్వభావాలు ఉన్నాయి. మట్టిలో అనేక రకాల మొక్కలు, చెట్లుపండుతాయి. ఇందులో మానవుల, జంతువుల ఆహారం ఉంది. దీనికి విరుద్ధంగా అగ్ని వస్తువులను నాశనం చేస్తుంది. ఇంకా అందులో ఆగ్రహం, ఆవేశం, వేగం మొదలైన స్వభావాలు ఉన్నాయి. ఈ కారణంగానే ఇబ్లీసు అగ్నివల్ల మోసపోయాడు. ఆదమ్ (అ) మట్టితో సృష్టించబడినందువల్ల అతను అల్లాహ్ ముందు వినయవిధేయతలతో ప్రవర్తించాడు. తన అపరాధాన్ని అంగీకరించి మన్నించమని వేడుకున్నాడు. 13 వ వాక్యంలో ఇబ్లీస్ ఇలా అన్నాడు.'' ఓ ప్రభూ ! ఆదమ్ మరియు అతని సంతానం సజీవం చేయబడే తీర్పు దినం వరకు నాకు వ్యవధి నివ్వు. అల్లాహ్ వాడికి ప్రళయం వరకు గడువు ఇచ్చాడు. సూరతుల్ హిజ్ర్ (38-37) లో ఇలా ఉంది.
وَإِلَىٰ يَوْمِ الْوَقْتِ الْمَعْلُومِ --- ఇక్కడ నిర్ణీత సమయం అంటే ప్రళయం అని అర్థం. ఇబ్లీస్ ఉద్దేశం ఆదమ్ సంతానంలోని అధికులను మార్గభ్రష్టులుగా చేయుట మాత్రమే. ఈ విధంగా ఆదమ్ తో ప్రతీకారం తీర్చుకున్నట్టు అవుతుంది. ఆదమ్ వల్లే ఇబ్లీస్ దైవకారుణ్యానికి దూరమయ్యాడు. ఎప్పుడైతే అల్లాహ్ ఇబ్లీస్ కోరికను సరేనన్నాడో గర్వంగా ముందుకు వచ్చి ఇలా అన్నాడు. నీవు నన్ను మార్గభ్రష్టుడ్ని, చేసి వేసావు సరే నేను మానవులను శాంతంగా బ్రతకనివ్వను. వారిని పీడిస్తాను. వారిని నీ మార్గానికి దూరం చేసివేస్తాను. వారిని అన్ని వైపుల నుంచి చుట్టుముడతాను, సత్కార్యాల నుండి ఆపుతాను, చెడును ఆకర్షణీయంగా చేసి వారి ముందుంచుతాను. దీని వల్ల వారు అహంభావానికి గురవుతారు. వారిలో చాలా మంది కృతఘ్నుతకు పాల్పడతారు. నిన్ను పార్థించరూ ఏకత్వం పైనిలకడగా ఉండరు.

దైవలీల చూడండి. ఇబ్లీస్ యొక్క ఈ అనుమానం ఈ వాదన వాస్తవమే అనిపిస్తుంది. చాలా మంది మానవులు ఇబ్లీస్‌ను అనుసరించారు. అల్లాహ్ సూరే సబా (20) లో ఇలా ఉపదేశించాడు. ------అరబిక్------- ఇంకా ఇబ్లీసు ఆదమ్ సంతానం పట్ల తన అనుమానాన్ని నిజం చేసి చూపించాడు. విశ్వాసుల్లోని ఒక వర్గం తప్ప అందరూ అతన్ని అనుసరించారు. అందువల్లే ప్రవక్త (స) షైతాన్ నుండి అన్నీ వైపుల నుండి అల్లాహ్ శరణు వేడుకుంటూ ఉండేవారు. అహ్మద్, అబూదావూద్, నసాయి, ఇబ్నె మాజా, ఇబ్నెహిబ్బాన్ మొదలైన వారు అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (ర) నుండి ఇలా ఉల్లేఖించారు. ''ప్రవక్త (స) ఉదయం, సాయంత్రం ఎప్పుడూ దీన్ని

విడిచిపెట్టేవారు اَللّٰهُمَّ اِنِّیْ اَسْئَلُکَ الْعَفْوَ وَالْعَافِیَةَ فِیْ دِیْنِیْ وَدُنْیَایَ وَاَهْلِیْ وَمَالِیْ اَللّٰهُمَّ اسْتُرْ దుఆలో ప్రవక్త (స) షైతానుల చెడు నుండి అల్లాహ్ శరణు కోరడం జరిగింది. 18 వ వాక్యంలో అల్లాహ్ షైతాన్‌ని శపిస్తూ దైవ కారుణ్యం నుండి దూరం చేస్తూ మరోసారి'' నీవు ఇక్కడ నుండి పరాభవము చెంది నీ చూడవై వెళ్ళిపో'' అయితే నువ్వు నీ అనుచరులు దీన్ని మాత్రం గుర్తుంచుకోండి. ''వాళ్ళు నిన్ను అనుసరిస్తే నేను మీ అందర్నీ నరకంలో పడవేస్తాను.''. అని అన్నాడు. 20 వ వాక్యంలో ఆదమ్ హవ్వాల వృత్తాంతం అంతా సూరే బఖరాలో పేర్కొనబడింది. ఖుర్‌ఆన్ 23 సం.లలో అవతరించబడింది. ఈ కాలంలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వివిధ జాతులవారు వస్తుండేవారు. అందువల్లనే ఖుర్‌ఆన్ లో ఒకే సంఘటనను అనేక సార్లు వివిధ రూపాల్లో వివరించడం జరిగింది. వినేవారు దాన్నుండి వారికి అనుగుణంగా హితబోధ గ్రహించాలని, అల్లాహ్ ఇబ్లీస్‌ని దైవదూతల వర్గం నుండి బహిష్కరించాడు. ఇంకా ఆదమ్ అతని భార్య హవ్వాల కొరకు స్వర్గంలోని అనుగ్రహాలను ఫలాలను ధర్మసమ్మతం చేసాడు. కేవలం ఒక్క వృక్షం నుండి తినరాదని వారిని వారించడం జరిగింది. ఇంకా ''చూడండి వేళ మీరు దీని దరిదాపులకు పోయినా మీ పై మీరు అన్యాయం చేసుకున్నవారిలా అయిపోతారని హెచ్చరించడం జరిగింది. షైతాన్ వారిని స్వర్గంలో చూసిన వెంటనే వారొపై అతని ఈర్ష్య కట్టలు త్రెంచుకుంది.

వారిని ఎలాగైనా మోసగించాలని నిర్ణయించుకున్నాడు. దీని ద్వారా వాళ్ళు అనుభవిస్తున్న అనుగ్రహాల నుండి వారు ధరించిన రమణీయమైన దుస్తులను వారు పోగొట్టుకోవాలని, కుట్రపన్నాడు. దీనికి గాను షైతాను వారితో అల్లాహ్‌పై అబద్ధాలు పలుకుతూ'' మీ ప్రభువు మిమ్మల్ని ఈ చెట్టు దరిదాపులకు పోకూడదని ఎందుకు వారించాడంటే ఒక వేళ మీరు దాన్ని తింటే దైవదూతలైపోతారు. లేదా అమరులైపోతారు. మీరు స్వర్గంలో నిరంతరం ఉంటారు. అని అన్నాడు. ఇబ్లీసు తన మాట ధృవీకరణకు అల్లాహ్‌పై ప్రమాణం చేసి నేను మీ శ్రేయోభిలాషిని అని అందువల్లే ఈ రహస్యాన్ని మీకు చెప్తున్నాను. అని అన్నాడు. 22 వ వాక్యంలో షైతాన్ వారిద్దరినీ ఉన్నత స్థానం నుండి నీచ స్థానానికి దిగజార్చాడు. దీన్ని గురించి ఈ విధంగా కూడా వ్యాఖ్యానించబడింది. ''షైతాన్ వారిద్దరినీ పాపకార్యం చేయమని ప్రోత్సహించాడు. వారు షైతాన్ మోసానికి గురై నిషేధించబడిన వృక్షం నుండి తిన్నారు. వెంటనే దైవ అవిధేయతకు తగిన ప్రతిఫలం వారి ముందుకు రానే వచ్చింది. వారి దుస్తులు వారి శరీరాల నుండి అదృశ్యమైనాయి. వారికి వారి మర్మాంగాలు కనబడ్డాయి. వెంటనే వారు ఆకులతో తమ శరీరాలను కప్పుకోసాగారు. అప్పుడు అల్లాహ్ ఆగ్రహిస్తూ ఇలా అన్నాడు. ''నేను మిమ్మల్ని ఆ చెట్టు వద్దకు పోవద్దని వారించలేదా ? ఇంకా షైతాన్ మీ బద్ధ శత్రువని అనలేదా ? అప్పుడు వారిద్దరూ తమ తప్పును ఒప్పుకున్నారు. అల్లాహ్ వారిని తమ పొరపాటు క్షమాపణ కొరకు ఈ దుఆ పఠించమని నేర్పాడు.

కొందరు వ్యాఖ్యానకర్తలు ఆదమ్ (అ) లో అయిదు మంచిగుణాలు ఉండేవని అవి ఆదమ్ (అ) తన తప్పును అంగీకరించారని, దానిపై పశ్చాత్తాపపడ్డారని, తన్ను తాను నిందించుకున్నారని వెంటనే క్షమాపణ వేడుకున్నారని దైవకారుణ్యం నుండి నిరాశ చెందలేదని అలాగే ఇబ్లీసులో అయిదు చెడుగులు ఉండేవని అవి తన తప్పును అంగీకరించలేదని, దానిపై పశ్చాత్తాపపడలేదని, తన్ను తాను నిందించుకోలేదని, తన ప్రభువునే అభ్యంతరం తెలిపాడు. ఇంకా క్షమాపణ వేడుకోలేదు. దైవ కారుణ్యం నుండి నిరాశ చెందాడు. వ్యాఖ్యానించారు. 24 వ వాక్యంలో ఆదమ్ మరియు హవ్వాలను అల్లాహ్ క్షమించాడు. కాని వారితో అవిధేయతకు పాల్పడినందుకు స్వర్గంలో చోటు లేదని, ఇబ్లీసు సాష్టాంగ ప్రమాణం చేయడాన్ని తిరస్కరించాడని మీరిద్దరూ నిషిద్ధ వృక్షం

నుండి తిని అవిధేయతకు పాల్పడ్డారని, అందువల్ల మీ నివాసం భూమి మాత్రమేనని, ప్రపంచం ఉన్నంత వరకు మీకీ మీ సంతానానికి మరియు ఇబ్లీసుకి వారి సంతానానికి మధ్య శతృత్వం ఉంటుందని మీరందరూ భూమి పైనే ఉంటారని, మరియు ప్రపంచంలో స్వల్ప కాలిక అనుగ్రహాలను చావు వచ్చేవరకు లాభం పొందుతారని, అక్కడే సజీవంగా ఉంటారని, అక్కడే చనిపోతారని తీర్పుదినం కూడా అక్కడే లేవబడతారని ఆదేశించాడు. హాఫీజ్ ఇబ్నెకసీర్ వ్యాఖ్యానకర్తలు అసత్యమైన ఇస్రాయిలీ ఉల్లేఖనలను కూడా పేర్కొంటూ ఆదమ్, హవ్వా, ఇబ్లీస్, మొదలైన వారు దిగిన ప్రదేశాలను కూడా సూచించారు. ఒక వేళ వాటిని పేర్కొనడంలో ఏ మాత్రం లాభం ఉంటే వాటిని అల్లాహ్ తన గ్రంథంలో, లేదా ప్రవక్త (స) వివరించేవారే. అని అన్నారు. 26 వ వాక్యంలో అల్లాహ్ మానవునికి భూమిపై నివసించటానికి నివాసం ఏర్పాటు చేసాడని అన్న పానీయాల కొరకు అనేక రకాల వస్తువులను ప్రసాదించాడని స్వర్గం దుస్తులు కోల్పోయిన తరువాత దుస్తులను ప్రసాదించాడని దాని ద్వారా మానవుడు శరీరాన్ని కప్పుకుంటాడని ఇంకా అందాన్ని, అలంకరణ సమకూర్చుకుంటాడని ఉంది. వీటన్నిటినీ అనుభవించి కృతజ్ఞుతుడై అల్లాహ్‌ని విశ్వసించాలి. షిర్క్ మరియు పాపాల నుండి పశ్చాత్తాపపడాలి. రుజుమార్గాన్ని అవలంభించాలి. అందువల్లే అల్లాహ్ దీని తర్వాత దైవభీతి గల దుస్తులు ధరించాలనీ, అంటే విశ్వసించి సత్కార్యాలు చేస్తూ జీవితం గడపాలనీ ఎల్లప్పుడు అల్లాహ్‌కు భయపడుతూ గడితే చాలా మంచిదని ఆదేశించాడు. 27 వ వాక్యంలో అల్లాహ్ తఆలా మరోసారి మానవులనుద్దేశించి వారిని షైతాన్ చెడు నుండి హెచ్చరించాలనీ, వాడి కుట్రలకు గురికాకుండా కాపాడుకోవాలని ఆదేశించాడు. ఆ తరువాత అల్లాహ్ ఇబ్లీసు గురించి ఈ విధంగా తెలిపాడు. ''ఇబ్లీస్ మరియు వాడి సైన్యం మిమ్మల్ని చూస్తున్నారు. కాని మీరు మాత్రం వారిని చూడలేరు. దీని ఉద్దేశం మానవులను హెచ్చరించటానికే, ఎందుకంటే వారికి కనబడని శత్రువు వారికోసం పొంచి ఉన్నాడు. ఇలాంటి శత్రువు చాలా ప్రమాదకరమైనవాడు. ఇలాంటి వారి నుండి రక్షించుకోవటం చాలా కష్టమైన పని. మాలిక్ బిన్ దీనార్ ఇలా అనేవారు.'' మీకు కనబడకుండా మిమ్మల్ని చూస్తున్నవాడు బద్ధ శత్రువు అవుతాడు. ఇలాంటి వారిని ఎదుర్కోవడం చాలా కష్టమైన పని. ఎవర్ని అల్లాహ్ రక్షిస్తారో వారే వీరి అల్లర్ల నుండి రక్షించబడతారు. దీని ఆధారంగా కొందరు షైతాన్‌ని ఎవరూ చూడలేరు అని వాదిస్తారు. కాని సత్యమైన హదీసుల ఆధారంగా మానవుడు షైతాన్‌ని కూడా చూడగలడని ఋజువవుతుంది. కొన్ని సమయాల్లో షైతాన్ మానవున్ని చూస్తాడు. కాని మానవుడు షైతాన్‌ని చూడలేడు. దీని తరువాత అల్లాహ్ మరోసారి హెచ్చరిస్తూ అల్లాహ్ అవిశ్వాసులపై షైతానులను నియమిస్తాడని, వారు వారి మనసుల్లో ఉన్న విశ్వాసం వెలుగును హరిస్తారని ఇంకా వారిని అల్లర్లకు ఉపద్రవాలకు గురి చేస్తారని, వారి కళ్ళకు గంతలు కట్టడం జరుగుతుంది. అప్పుడు వారికి సత్కార్యాల పట్ల భయం, దుష్కార్యాల పట్ల ఆశక్తి అధికమవుతుంది. వాళ్ళు షైతాన్ ప్రాణ స్నేహితుల్లా మారిపోతారు. 28వ వాక్యంలో అరబ్ ముష్రికుల్లో నీచమైన దురాచారం ఒకటి ఉండేది. అది ఏమిటంటే ఖురైష్‌లు తప్ప ఇతర ముష్రికులందరూ (స్త్రీలు, పురుషలూ) బైతుల్లాహ్ చుట్టూ నగ్నంగా తవాఫ్ చేసేవారు. అల్లాహ్ దాస్యంలో ఇతరులను భాగస్వాములుగా నిలబెట్టేవారు ఇంకా ఇతర పాపాలు కూడా చేసేవారు. ఇంకా మా తాతముత్తాతలను ఇలాగే చేస్తూ ఉండగా చూసాము. అల్లాహ్ మాకు ఇలాగే చేయమని ఆజ్ఞాపించాడు. ఒక వేళ అల్లాహ్ కి మాయీ పనులు ఇష్టం లేకపోతే మా మనసుల నుండి వాటి పట్ల గల శ్రద్ధ, ఆసక్తులను మాయం చేసేవాడు. ముష్రికుల ఈ రెండు సాక్ష్యాలుకూడా సరైనవి కావు. అందువల్ల మొదటి సాక్ష్యం అజ్ఞానులను అనుసరించుట అవుతుంది. జ్ఞానవంతులు ఎప్పుడూ, అంధానుసరణకు పాల్పడరు. ఇంకా రెండవది అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించటం, అందువల్లే అల్లాహ్ దీన్ని ఖండిస్తూ అల్లాహ్ ఏనాడూ దుష్కార్యాలను గురించి ఆదేశించడు.

ఆయన కేవలం సద్గుణాల గురించి ఆదేశిస్తాడని చెప్పడం జరిగింది. ఇమామ్ షౌకానీ (ర) ఈ వాక్యంలో రుజుమార్గాన్ని వదలి తాతముత్తాతలను అనుసరించేవాళ్ళను కఠినంగా హెచ్చరించబడింది. ఎందుకంటే ఇది సత్యవంతుల అనుసరణ కాదు ఇది అవిశ్వాసులను అనుసరించినట్లు అవుతుంది. ఎందుకంటే అవిశ్వాసులు మాత్రమే ఇలా అనేవారు. ----------- انا وجدنا اباء نا على امة و انا على اثارهم مهتدون:------- నిస్సందేహంగా మేము మా తాతముత్తాతలను ఈ పద్ధతినే అనుసరిస్తూ ఉండగా చూసాము. మేము వారి అడుగుజాడల్లోనే నడుస్తాం. (జుఖ్రుఫ్-22) ఇంకా అరబిక్ ------------------ మేము మా తాత ముత్తాతలను ఈ పద్ధతినే అనుసరిస్తూ చూసాము. అల్లాహ్ కూడా మమ్మల్ని ఈ మార్గం గురించే ఆదేశించాడు. (అల్‌ఆరాఫ్- 28). అనుసరించేవాడు కూడా మా తాతముత్తాతలు ఈ పద్ధతినే అనుసరించేవారు ఇంకా, అల్లాహ్ దీన్ని గురించే ఆదేశించాడు. అనే చెడు ఆలోచన లేకపోతే దాన్ని అనుసరించడు. ఈ చెడుగుణం వల్లనే యూదులు తమ పద్ధతినీ క్రైస్తవులు తమ పద్ధతిని, బిద్అతీ తన కల్పనలను అనుసరిస్తున్నారు. ఇంతకంటే మార్గభ్రష్టత్వం ఏముంటుంది. ఈ అనుచరులు దైవగ్రంథం ప్రవక్త సాంప్రదాయం ఉండగా ఇతరుల మాటలను, ఉద్దేశాలనూ అనుసరిస్తున్నారు. 29 వ వాక్యంలో హాఫిజ్ ఇబ్నె కసీర్ అరబిక్ -- దీన్ని గురించి అనేక అర్థాలు నిర్వచించారు. చివరగా ఇబ్నె అబ్బాస్ (ర) వ్యాఖ్యానానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎలాగైతే అల్లాహ్ ఆదమ్ సంతానాన్ని విశ్వాసి, అవిశ్వాసిగా సృష్టించాడు. ఇంకోచోట ఇలా ఉంది. هُوَ الَّذِي خَلَقَكُمْ فَمِنكُمْ كَافِرٌ وَمِنكُم مُّؤْمِنٌ ''అతనే మిమ్మల్ని సృష్టించారు, మీలో విశ్వాసులూ ఉన్నారు, అవిశ్వాసులు ఉన్నారు. (అత్తగాబున్) ఇదే విధంగా తీర్పు దినం నాడు వారిని విశ్వాసులుగా, అవిశ్వాసులుగా లేపుతాడు. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థిస్తూ అనేక హదీసుల్లో ఉన్నాయి. వాటి భావం ఏమిటంటే అల్లాహ్ మానవున్ని ప్రారంభంలోనే స్వర్గవాసి లేదా నరకవాసిగా సృష్టిస్తాడు. అతని జాతకంలో ఉన్నట్లు గానే అతని మరణం సంభవిస్తుంది. అదే విధంగా తీర్పు దినం నాడు మళ్ళీ సజీవం చేయబడతాడు. కాని బుఖారీ, ముస్లిం హదీసులు ఇలా తెలుపుతున్నాయి. శిశువు తన ప్రకృతి ఆధారంగా జన్మించును. తరువాత వారి తల్లిదండ్రులు అతన్ని యూదుడు లేదా క్రైస్తవునిగా లేదా నాస్తికునిగా చేసివేస్తారు. ఈ వాక్యాలను హదీసులను ఒక చోట చేర్చి అల్లాహ్ మానవులందరినీ ఒకే విధంగా సృష్టించాడు. ప్రతి మానవునిలో ''అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడనే'' విషయం ధృడంగా నిలిచి ఉంది. కాని దానికి తోడు మానవుల్లో అదృష్టవంతులు దురదృష్టవంతులు, విశ్వాసులు, అవిశ్వాసులు ఉంటారు. అందువల్లే అల్లాహ్ ఇలా ఆదేశించాడు. فَرِيقًا هَدَىٰ وَفَرِيقًا حَقَّ عَلَيْهِمُ الضَّلَالَةُ- ' అల్లాహ్ ఒక సమూహాన్ని రుజుమార్గం చూపాడు. ఇంకో సమూహాన్ని మార్గభ్రష్టులుగా చేసాడు. ఆ తరువాత అల్లాహ్ దానికి కారణం కూడా తెలిపాడు. ఇలా ఎందుకయ్యిందంటే వాళ్ళు అల్లాహ్‌కి బదులు షైతానులను తమ స్నేహితులుగా, సహచరులుగా చేసుకున్నారు అయితే మేము సన్మార్గంలోనే ఉన్నామని ఊహించేవారు.

31-51 వాక్యాలు

(31) ఓ ఆదము సంతానమా ! ప్రతి ప్రార్థనా సమయంలో మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి. తినండి, త్రాగండి, హద్దులు దాటకండి, అల్లాహ్ హద్దులు మీరే వారిని ప్రేమించడు. (32) ఇలా అను : అల్లాహ్ తన దాసుల కొరకు ప్రభవింపజేసిన సుందరమైన వస్త్రాలను, పరిశుద్ధ వస్తువులను నిషేధించింది ఎవరు ? ఇలా అను, ఇవన్నీ ఇహపరాల్లో కేవలం విశ్వాసుల కొరకే, ఈ విధంగా మేము మా సూచనలను జ్ఞానవున్న వారి కొరకు విశదపరుస్తున్నాము. (33) ఇలా అను , నా ప్రభువు నిషేధించినవి కేవలం సిగ్గుమాలిన పనులు అవి బహిర్గతమైనవైనా, గుప్తమైనవైనా, దుష్కార్యాలు, సత్యధిక్కారం, ఎటువంటి ప్రమాణం లేకుండా ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పించుట, మీకు తెలియని విషయాన్ని గురించి మీరు అల్లాహ్ పై అభాండాలు వేయటం. (34) ప్రతి జాతికి ఒక గడువు నిర్ణయించబడి ఉంది. వారి గడువు పూర్తవగానే, ఒక్క ఘడియ కూడా వెనకా ముందూ అవటం అసంభవం. (35) ఓ ఆదము సంతానమూ ! గుర్తుంచుకోండి ఒక వేళ మీ వద్దకు మీ నుండే నా వాక్యాలను బోధించే ప్రవక్తలు వచ్చినపుడు అవిధేయతకు దూరంగా ఉంటూ తన్ను తాను సంస్కరించుకునే వారికి భయంకానీ, దుఃఖం కాని కలగదు. (36) మా వాక్యాలను తిరస్కరించి వాటి పట్ల తలబిరుసుతనంగా ప్రవర్తించేవారే నరకవాసులౌతారు. వారు అక్కడే శాశ్వతంగా ఉంటారు. (37) అల్లాహ్ పై అసత్యపు అభాండాలు వేసే వానికంటే లేదా అతని వాక్యాలను తిరస్కరించేవాని కంటే పరమ దుర్మార్గుడెవరు ? ఇటువంటి వారు త విధి వ్రాత ప్రకారం తమ భాగాన్ని పొందుతారు. చివరికి వారి ఆత్మలను తీయుటకు మా దైవ దూతలు వచ్చి ఇలా అంటారు. ''మీరు అల్లాహ్‌కు బదులుగా వేడుకునే ఆ ఆరాధ్యదైవాలు ఎక్కడున్నారు.'' వారిలా అంటారు. ''వారంతా మా

يٰبَنِيْٓ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ
كُلِّ مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا ۚ اِنَّهٗ
لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ﴿٣١﴾ قُلْ مَنْ حَرَّمَ زِيْنَةَ اللّٰهِ الَّتِيْٓ
اَخْرَجَ لِعِبَادِهٖ وَالطَّيِّبٰتِ مِنَ الرِّزْقِ ۭ قُلْ هِيَ
لِلَّذِيْنَ اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا خَالِصَةً يَّوْمَ
الْقِيٰمَةِ ۭ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿٣٢﴾
قُلْ اِنَّمَا حَرَّمَ رَبِّيَ الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا
وَمَا بَطَنَ وَالْاِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ وَاَنْ تُشْرِكُوْا
بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّاَنْ تَقُوْلُوْا عَلَي
اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿٣٣﴾ وَلِكُلِّ اُمَّةٍ اَجَلٌ ۚ فَاِذَا جَاۗءَ
اَجَلُهُمْ لَا يَسْتَاْخِرُوْنَ سَاعَةً وَّلَا يَسْتَقْدِمُوْنَ ﴿٣٤﴾
يٰبَنِيْٓ اٰدَمَ اِمَّا يَاْتِيَنَّكُمْ رُسُلٌ مِّنْكُمْ يَقُصُّوْنَ
عَلَيْكُمْ اٰيٰتِيْ ۙ فَمَنِ اتَّقٰى وَاَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ
وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٣٥﴾ وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
وَاسْتَكْبَرُوْا عَنْهَآ اُولٰۗىِٕكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا
خٰلِدُوْنَ ﴿٣٦﴾ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰي عَلَي اللّٰهِ
كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ۭ اُولٰۗىِٕكَ يَنَالُهُمْ نَصِيْبُهُمْ
مِّنَ الْكِتٰبِ ۭ حَتّٰٓي اِذَا جَاۗءَتْهُمْ رُسُلُنَا يَتَوَفَّوْنَهُمْ ۙ
قَالُوْٓا اَيْنَ مَا كُنْتُمْ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ۭ قَالُوْا
ضَلُّوْا عَنَّا وَشَهِدُوْا عَلٰٓي اَنْفُسِهِمْ اَنَّهُمْ كَانُوْا
كٰفِرِيْنَ ﴿٣٧﴾ قَالَ ادْخُلُوْا فِيْٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ
قَبْلِكُمْ مِّنَ الْجِنِّ وَالْاِنْسِ فِي النَّارِ ۭ كُلَّمَا دَخَلَتْ
اُمَّةٌ لَّعَنَتْ اُخْتَهَا ۭ حَتّٰٓي اِذَا ادَّارَكُوْا فِيْهَا جَمِيْعًا ۙ
قَالَتْ اُخْرٰىهُمْ لِاُوْلٰىهُمْ رَبَّنَا هٰٓؤُلَاۗءِ اَضَلُّوْنَا
فَاٰتِهِمْ عَذَابًا ضِعْفًا مِّنَ النَّارِ ڛ قَالَ لِكُلٍّ
ضِعْفٌ وَّلٰكِنْ لَّا تَعْلَمُوْنَ ﴿٣٨﴾

నుండి తప్పిపోయారు. ''ఇంకా నిజంగానే మేము సత్య తిరస్కారులం'' అని తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యం ఇస్తారు. (38) అల్లాహ్ ఇలా సెలవిస్తాడు.''మీకు పూర్వం గతించిన జిన్నాతుల, మానవుల వర్గాలు పోయి చేరిన ఆ నరకానికే మీరుపోండి, ప్రతివర్గము నరకంలో ప్రవేశించేటప్పుడు తన పూర్వపు వర్గాన్ని శపిస్తుంది, చివరకు వారంతా అక్కడకు చేరిన వెంటనే, తరువాత వచ్చిన ప్రతి వర్గము తన పూర్వపువర్గాన్ని గురించి ఇలా అంటుంది. '' ఓ మా ప్రభూ ! మమ్మల్ని మార్గభ్రష్టత్వానికి గురి చేసిన వారు వీరే. కనుక వీరికి రెట్టింపు అగ్ని శిక్ష విధించు ''ఇలా సమాధానమివ్వబడుతుంది'' ప్రతి ఒక్కరికీ రెట్టింపు శిక్షే పడుతుంది. కాని దాన్ని మీరు గ్రహించ లేరు. (39) మొదటి వర్గం రెండోవర్గంతో ఇలా అంటుంది. ''మీరు మాత్రం మా కంటే ఏం బాగున్నారు, మీరు మీ సంపాదనకు ఫలితంగా శిక్షను అనుభవించండి.'' (40) మా వాక్యాలను తిరస్కరించిన వారి కొరకూ, వాటి పట్ల అహంకారంగా ప్రవర్తించిన వారి కొరకూ ఆకాశ ద్వారాలు ఎంత మాత్రం తెరువబడవు. సూది రంధ్రం గుండా ఒంటె పోవటం ఎంత అసంభవమో, వారు స్వర్గంలోనికి పోవటం కూడా అంతే అసంభవం మేము అపరాధులకు ఇటువంటి ప్రతిఫలమే ప్రసాదిస్తాము. (41) నరకమే వారి పాన్పు, నరకమే వారి దుప్పటి అవుతుంది. మేము దుర్మార్గులకు ఇటువంటి ప్రతిఫలమే ప్రసాదిస్తాము. (42) దీనికి విరుద్ధంగా మా వాక్యాలను విశ్వసించి సత్కార్యాలు చేసేవారు. మేము ప్రతి వ్యక్తికి అతని శక్తి సామర్థ్యాలకు అనుగుణంగానే బాధ్యతను అప్పగిస్తాము. వారే స్వర్గనివాసులు అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. (43) వారి మనస్సులలో పరస్పరం ఏదైనా శత్రుభావం ఉన్నా దాన్ని మేము తొలగిస్తాము. వారి క్రింది సెలయేర్లు ప్రవహిస్తూ ఉంటాయి. వారు ఇలా అంటారు.''మమ్మల్ని ఈ మార్గం చూపిన

وَقَالَتْ أُولٰىهُمْ
لِأُخْرٰىهُمْ فَمَا كَانَ لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍ
فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْسِبُونَ ﴿٣٩﴾ إِنَّ
الَّذِينَ كَذَّبُوا بِآيٰتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا لَا تُفَتَّحُ
لَهُمْ أَبْوَابُ السَّمَاءِ وَلَا يَدْخُلُونَ الْجَنَّةَ حَتّٰى
يَلِجَ الْجَمَلُ فِي سَمِّ الْخِيَاطِ ۚ وَكَذٰلِكَ نَجْزِي
الْمُجْرِمِينَ ﴿٤٠﴾ لَهُمْ مِنْ جَهَنَّمَ مِهَادٌ وَمِنْ فَوْقِهِمْ
غَوَاشٍ ۚ وَكَذٰلِكَ نَجْزِي الظّٰلِمِينَ ﴿٤١﴾ وَالَّذِينَ اٰمَنُوا
وَعَمِلُوا الصّٰلِحٰتِ لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا
أُولٰئِكَ أَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ فِيهَا خٰلِدُونَ ﴿٤٢﴾ وَ
نَزَعْنَا مَا فِي صُدُورِهِمْ مِنْ غِلٍّ تَجْرِي مِنْ
تَحْتِهِمُ الْأَنْهٰرُ ۚ وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِي هَدٰىنَا
لِهٰذَا ۗ وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَا أَنْ هَدٰىنَا اللّٰهُ ۚ
لَقَدْ جَاءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ۚ وَنُودُوا أَنْ
تِلْكُمُ الْجَنَّةُ أُورِثْتُمُوهَا بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾
وَنَادٰى أَصْحٰبُ الْجَنَّةِ أَصْحٰبَ النَّارِ أَنْ قَدْ
وَجَدْنَا مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا فَهَلْ وَجَدْتُمْ مَا
وَعَدَ رَبُّكُمْ حَقًّا ۚ قَالُوا نَعَمْ ۚ فَأَذَّنَ مُؤَذِّنٌ
بَيْنَهُمْ أَنْ لَعْنَةُ اللّٰهِ عَلَى الظّٰلِمِينَ ﴿٤٤﴾ الَّذِينَ
يَصُدُّونَ عَنْ سَبِيلِ اللّٰهِ وَيَبْغُونَهَا عِوَجًا ۚ
وَهُمْ بِالْاٰخِرَةِ كٰفِرُونَ ﴿٤٥﴾ وَبَيْنَهُمَا حِجَابٌ ۚ
وَعَلَى الْأَعْرَافِ رِجَالٌ يَعْرِفُونَ كُلًّا بِسِيمٰىهُمْ ۚ
وَنَادَوْا أَصْحٰبَ الْجَنَّةِ أَنْ سَلٰمٌ عَلَيْكُمْ ۚ لَمْ
يَدْخُلُوهَا وَهُمْ يَطْمَعُونَ ﴿٤٦﴾ وَإِذَا صُرِفَتْ أَبْصَارُهُمْ
تِلْقَاءَ أَصْحٰبِ النَّارِ ۙ قَالُوا رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ
الْقَوْمِ الظّٰلِمِينَ ﴿٤٧﴾ وَنَادٰى أَصْحٰبُ الْأَعْرَافِ

رِجَالًا يَّعْرِفُوْنَهُمْ بِسِيْمٰهُمْ قَالُوْا مَآ اَغْنٰى عَنْكُمْ
جَمْعُكُمْ وَمَا كُنْتُمْ تَسْتَكْبِرُوْنَ ﴿٤٨﴾ اَهٰٓؤُلَآءِ
الَّذِيْنَ اَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ اللّٰهُ بِرَحْمَةٍ ۭ اُدْخُلُوا
الْجَنَّةَ لَا خَوْفٌ عَلَيْكُمْ وَلَآ اَنْتُمْ تَحْزَنُوْنَ ﴿٤٩﴾
وَنَادٰٓى اَصْحٰبُ النَّارِ اَصْحٰبَ الْجَنَّةِ اَنْ اَفِيْضُوْا
عَلَيْنَا مِنَ الْمَاۗءِ اَوْ مِمَّا رَزَقَكُمُ اللّٰهُ ۭ قَالُوْٓا اِنَّ
اللّٰهَ حَرَّمَهُمَا عَلَي الْكٰفِرِيْنَ ﴿٥٠﴾ الَّذِيْنَ اتَّخَذُوْا
دِيْنَهُمْ لَهْوًا وَّلَعِبًا وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا ۚ
فَالْيَوْمَ نَنْسٰىهُمْ كَمَا نَسُوْا لِقَاۗءَ يَوْمِهِمْ هٰذَا ۙ وَمَا
كَانُوْا بِاٰيٰتِنَا يَجْحَدُوْنَ ﴿٥١﴾

అల్లాహ్‌కేస్తోత్రాలు. ఆయన మాకు మార్గం చూపి ఉండకపోతే మేము మార్గం పొంది ఉండేవారం కాదు. వాస్తవంగా మా ప్రభువు తరపు నుండి పంపబడిన ప్రవక్తలు సత్యాన్నే తీసుకొని వచ్చారు. అప్పుడు వారికి దైవవాణి వినబడుతుంది. ''మీరు వారసులైన ఈ స్వర్గం మీరు చేస్తూ ఉన్న సత్కార్యాలకు ప్రతిఫలంగా మీకు లభించింది. (44) స్వర్గవాసులు నరకవాసులను పిలిచి ఇలా అంటారు. ''మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాలను సత్యమైనవిగా పొందాము ? మరి మీరు కూడా మీ ప్రభువు చేసిన వాగ్దానాలను సత్యమైనవిగా పొందారా ? వారు సమాధానంగా ''అవును'' అని పలుకుతారు. అప్పుడు ప్రకటించేవాడొకడు వారి మధ్య ఇలా ప్రకటిస్తాడు. (45) ప్రజలను అల్లాహ్ మార్గం నుండి నిరోధించే దానిని వక్రీకరించే పరలోకాన్ని తిరస్కరించే దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక ! ''(46) ఇరువర్గాల మధ్య ఒక తెర అడ్డుగా నిలుస్తుంది. ఎత్తైన ప్రదేశాలపై కొంతమంది ప్రజలు ఉంటారు. వారు ప్రతి ఒక్కరినీ వారి చిహ్నాల ద్వారా గుర్తుపడతారు. స్వర్గవాసులను పిలిచి ''మీ పై శాంతి కురియుగాక'' అని దీవిస్తారు. వారు స్వర్గంలోకి ప్రవేశించనేలేదు, కాని దానిని ఆశిస్తున్నారు. (47) వారి దృష్టి నరకవాసులవైపుకు మళ్ళినపుడు ఇలా అంటారు.'' ఓ మా ప్రభూ మమ్మల్ని మటుకు దుర్మార్గులలో చేర్చకు. (48) ఎత్తైన ప్రదేశాలపై ఉన్న ఈ ప్రజలు నరకంలో ఉన్న కొందరు వ్యక్తులను వారి చిహ్నాల ద్వారా గుర్తుపట్టి ఇలా అంటారు. చూసారా మీ అనుచర వర్గాలుగానీ, మీరు గొప్పగా భావించినవిగానీ మీకు ఏ విధంగానూ పనికి రాలేదుగా. (49) వీరికి అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏ మాత్రం ప్రసాదించడు'' అని మీరు ప్రమాణాలు చేసి అంటూ ఉండినవారు వీరే కదా. ఈ రోజు ''స్వర్గంలో ప్రవేశించండి. మీకు భయంగానీ దుఃఖంగానీ లేదు'' అని వారితో అనటం జరుగుతుంది. (50) నరకవాసులు స్వర్గవాసులతో ''దయ చేసి మాపై కొంచెం నీళ్ళు పొయ్యండి. లేదా అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో నుండైనా కొంత ఇవ్వండి'' అని మొరపెట్టుకుంటారు. ఇలా సమాధానం వస్తుంది.'' నిస్సందేహంగా అల్లాహ్ ఈ రెంటినీ తిరస్కారులకు నిషేధించాడు. (51) వారు తమ ధర్మాన్ని ఒక ఆటగా ఒక కాలక్షేపంగా చేసుకున్నారు. ఇంకా వారిని ఇహలోక జీవితం మోసగించింది. ''అల్లాహ్ ఇలా సెలవిస్తాడు'' వారు ఈనాటి సమావేశాన్ని మరచినట్టుగానే, మా వాక్యాలను తిరస్కరించిన విధంగానే మేమూ ఈనాడు వారిని మరచిపోతాము.''

---

వెనుకటి వాక్యాల్లో ఆదమ్ వృత్తాంతం, అతనిపైగల అల్లాహ్ అనుగ్రహాల గురించి పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ దాసులు మంచి దుస్తులు ధరించాలని, నమాజ్ సమయాలలో పరిశుద్ధమైన వస్త్రాలు ధరించి పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించబడింది. ఎందుకంటే అరబ్ ప్రజలు నగ్నంగా కాబతుల్లాహ్ తవాఫ్ చేసేవారు. ఈ వాక్యాల్లో ఇంకా తీర్పుదినం గురించి, పుణ్యాత్ములు స్వర్గంలో ప్రవేశిస్తారని, పాపాత్ములు నరకంలో ప్రవేశిస్తారని తెలుపబడింది.

ఒక ప్రదేశాన్ని ఆరాఫ్ అంటారు. అక్కడి ప్రజల పాపాలు, పుణ్యాలు సమానంగా ఉంటాయి. తరువాత వారందరినీ అల్లాహ్ కరుణించి స్వర్గంలో పంపించడం జరుగుతుంది.

వ్యాఖ్యానం:- 31 వ వాక్యంలో నగ్నంగా ''బైతుల్లాహ్'' ప్రదక్షణ చేసే విగ్రహారాధకులను ఖండించటం జరిగింది. ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''పురుషులు, స్త్రీలు అందరూ నగ్నంగా ''బైతుల్లాహ్'' ప్రదక్షణలు చేసేవారు. పురుషులు పగలు స్త్రీలు రాత్రి సమయంలో ప్రదక్షణలు చేసేవారు. (ముస్లిమ్ నసాయీ, ఇబ్నెమాజా) అప్పుడు అల్లాహ్ (త) ఈ వాక్యాన్ని అవతరింపజేసాడు. ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారంగా నమాజ్ లో పరిశుభ్రమైన మంచి దుస్తులు ధరించటం ఉన్నతమైనది. ప్రత్యేకించి జుమారోజు, ఈద్‌రోజు సువాసనను పరిమాళాలను ఉపయోగించుట అలంకరణలో ఒక భాగమే. మిస్వాక్ చేయటం కూడ ఇందులో ఒక భాగమే. ప్రామాణిక హదీసుల ప్రకారం తెల్లనిదుస్తులు ధరించుట ఉన్నతమైనది.

అల్లాహ్ (త) తన దాసులకు తినే త్రాగే అనుమతి ఇచ్చాడు. ఎందుకంటే ఇవి లేకుండా జీవించడం అసాధ్యం గనుక, అయితే హద్దు మీరి ప్రవర్తించటాన్ని నిషేధించాడు. ఈ వాక్యంలో ''ఇస్రాఫ్'' అనగా అధర్మసంపాదన, అనవసరంగా ఖర్చు చేయుట, ఆహారంలో అజాగ్రత్త అని గుర్తించటం జరిగింది. అనవసరంగా ఖర్చు చేయడం అనేది అల్లాహ్ వద్ద చాలా చెడ్డగుణం, ఇది మానవున్ని పేదరికానికి గురిచేస్తుంది. అజాగ్రత్త అనేది రోగాలకు మూలం. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' మనిషి తన పొట్టకన్నా మరే పెద్ద కంచంనింపడు. ఆదమ్ కుమారుడికి కొన్ని ముద్దలు చాలు, అతను ఆరోగ్యంగా ఉండటానికి, ఇంకా అధికంగా తినాలంటే, 1/3 వ వంతు ఆహారం, 1/3 వ వంతు నీళ్ళు, 1/3 వ వంతు ఊపిరి పీల్చుకోటానికి (ముస్నద్ అహ్మద్, నసాయీ, తిర్మిజీ) హారూన్ రషీద్ వద్ద ఒక క్రైస్తవ వైద్యుడు ఉండేవాడు. ఒకసారి అతను జైనుల్ ఆబిదీన్ అలీబిన్ అల్‌ఐన్‌తో ఇలా అన్నాడు. ''మీ గ్రంథమైన ఖుర్ఆన్‌లో వైద్యశాస్త్రానికి సంబంధించిన ఎలాంటి వివరాలు లేవని అన్నారు. అయితే శాస్త్రాలు రెండు రకాలుగా ఉన్నాయి. అవిధార్మిక శాస్త్రము, వైద్యశాస్త్రము అప్పుడు జైనుల్ ఆబిదీన్ ఇలా అన్నారు.''అల్లాహ్ తఆలా వైద్య శాస్త్రాన్నంతా సగం వాక్యంలో చేర్చివేసాడు.'' అప్పుడతను అది ఏ వాక్యం అని అడుగగా ఇలా అన్నారు. అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. అరబీ كلوا واشربوا ولا تسرفوا '' తినండి త్రాగండి మితిమీరి ప్రవర్తించకండి ! 32వ వాక్యంలో తమ మనోకాంక్షల వల్ల ఆహారపదార్థాలను హలాల్, హరామ్‌గా భావించే ముష్రికులను ఖండించడం జరిగింది. ఇబ్నెఅబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు.''ఖురైష్ ప్రజలు నగ్నంగా తవాఫ్ (ప్రదక్షణ) చేసేవారు. ఇంకా కేకలు, ఈలలు, చప్పట్లు కొట్టేవారు. (తబ్‌రానీ) అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. ముస్లిమ్‌లు మంచి దుస్తులు ధరించాలని ఆదేశించబడింది. ఈ వాక్యంలో ''జీనత్'' అంటే మానవుడు తన అలంకరణ కొరకు ఉపయోగించే ధర్మసమ్మతమైన మార్గం అని అర్థం. ఇంకా ''తఆమ్'' అంటే అల్లాహ్ తన దాసుల కొరకు ధర్మ సమ్మతం చేసిన ఆహారపదార్థాలు అని అర్థం. ఇబ్నే జరీర్ తబ్‌రీ ఇలా వ్రాస్తున్నారు. ''ఒకవేళ ఎవరైనా దూది, పట్టు దుస్తులను వదలి వెంట్రుకలు, ఉన్ని దుస్తులను ధరించడం ప్రారంభిస్తే అతను చాలా పెద్ద పొరపాటు చేసాడు. ఇంకెవరైనా గోధుమలు వదలి కేవలం కూరగాయలు, పప్పుమొదలైన వాటిని తిన్నా సరే -

34 వ వాక్యంలో మానవులందరి చావు, నాశనమయ్యే సమయం నిర్ణయించబడి ఉందని ఆ సమయం వస్తే దాన్ని ఎవరూ ఆపలేరని విశదపర్చబడింది. కొందరిని అల్లాహ్ శిక్షించి మరీ నాశనం చేస్తాడు. కొందరిని విడిచి పెడతాడు. చివరికి వారు సాధారణ చావుకు గురవుతారు. వారి శిక్షను తీర్పు దినానికి మార్చబడుతుంది. ఈ వాక్యంలో ప్రపంచంలో అవిశ్వాసులు, అవిధేయులు వారి దుష్కార్యాల వల్ల నాశనం అవుతారని సూచించబడింది. 35 వ వాక్యంలో అల్లాహ్ ప్రారంభంలోనే మానవులందరికీ '' వారి వద్దకు ప్రవక్తలను పంపించడం జరుగుతుందని, వారు ప్రజలకు అల్లాహ్ ఆదేశాలను వినిపిస్తారని, ఎవరు దైవభీతి, రుజుమార్గాన్ని అవలంభించునో తీర్పుదినం నాడు అతనికి ఎలాంటి భయంగానీ, విచారం గానీ ఉండదని, మరెవరు తిరస్కార భావంతో, అహంకారంగా జీవితం గడుపుతారో వారి నివాసస్థలం నరకం అవుతుందని తెలియపర్చాడని పేర్కొనబడింది. 37 వ వాక్యంలో అల్లాహ్ పై అబద్ధాలు పలికే వారి కన్నా అతని వాక్యాలను తిరస్కరించే వారి కన్నా పరమ దుర్మార్గులు ఎవరూ లేరని వివరించడం జరిగింది. అయినా ప్రపంచంలో వారి వయస్సు, ఆహారం, సత్కార్యాలు, దుష్కార్యాలు అన్నీ లిఖించబడి ఉన్నాయి. వాటిని తప్పకుండా వారికి ఇవ్వటం జరుగుతుంది. వారి చావు ఆసన్నమయినపుడు దైవదూతలు వారి ఆత్మలను బంధించి నరకంవైపు తీసుకుని వెళ్ళడం జరుగుతుంది. అప్పుడు దైవదూతలు కోపంగా వారితో'' మీరు ప్రార్థించే ఆ ఆరాధ్యులు ఎక్కడున్నారు వారు ఈనాడు మిమ్మల్ని నరకశిక్ష నుండి ఎందుకు రక్షించరు ? అని అంటారు. అప్పుడు వారు '' వారు మానుండి అదృశ్యమయ్యారు. ఇప్పుడు వారి నుండి మేము నిరాశ చెంది ఉన్నాము. మేము ప్రపంచంలో నిస్సందేహంగా అవిశ్వాసులమే అని ఒప్పుకుంటారు. 40 వ వాక్యంలో తిరస్కారుల కొరకు ఆకాశద్వారాలు తెరువబడవని తెలియపర్చబడింది. కొందరు వ్యాఖ్యాన కర్తలు ఇలా అభిప్రాయపడుతున్నారు. వారు మరణించిన తరువాత వారి ఆత్మల కొరకు ఆకాశద్వారాలు తెరువబడవు అనేది. ఒక అభిప్రాయం ఇంకొకరు.'' వారి పుణ్యాల కొరకు అని, ఇంకొకరు'' వారి ప్రార్థల కొరకని, ఇవన్నీ సంభవమే అనేది ఉన్నతమైన అభిప్రాయం. ఇబ్నె అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' వారి ఏ పుణ్యం కూడా ఆకాశం వైపు వెళ్ళదు. ఇంకా వారి ఏ ప్రార్థ కూడా స్వీకరించబడదు. పాపాత్ముని ఆత్మ కొరకు ఆకాశపు ద్వారాలు తెరువబడవని ప్రామాణిక హదీసుల్లో ఉంది. ఆ తరువాత అల్లాహ్ ''ఏ విధంగా ఒంటె సూది రంధ్రం లో నుండి రావడం అసంభవమో అదే విధంగా తిరస్కారి స్వర్గంలో ప్రవేశించడం కూడా అసంభవమే'' అని ఉపదేశించాడు. 42 వ వాక్యంలో అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో సాధారణంగా నరకం, నరకవాసుల గురించి ప్రస్తావించిన తరువాత స్వర్గం మరియు స్వర్గవాసుల గురించి ప్రస్తావించటం జరుగుతుంది. అయితే దీనికి వ్యతిరేకంగా కూడా జరుగుతుంది. ఇక్కడకూడా నరకవాసుల తరువాత స్వర్గ వాసుల ప్రస్తావన వచ్చింది.

---------------------- لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا - ---------- ఈ వాక్యం ద్వారా ''అల్లాహ్ ని విశ్వసించడం జీవితంలో సత్కార్యాలు చేయడం కష్టం కాదని, ఎందుకంటే అల్లాహ్ వ్యవస్థ దాసులను వారి శక్తి కి మించి ఆదేశించరు అని పేర్కొన్నాడు. 43 వ వాక్యంలో స్వర్గం అనుగ్రహాల్లో ఒక అనుగ్రహం ఏమిటంటే అల్లాహ్ స్వర్గవాసుల మనసుల నుండి, కపటం, ఈర్ష్య, శత్రుత్వం మొదలైన చెడు గుణాలను తీసివేస్తాడు. అక్కడ స్వర్గవాసులకు పరిపూర్ణ అనుగ్రహాలు ప్రసాదించబడుతాయి. స్వర్గవాసులు అల్లాహ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ ఇలా అంటారు. ''ఓ అల్లాహ్ నువ్వు మమ్మల్ని అనుగ్రహించావు. మమ్మల్ని విశ్వసించే సత్కార్యాలు చేసే భాగ్యాన్ని ప్రసాదించావు. ఈ కారణంగా మేము ఈనాడు స్వర్గంలో సుఖాలు అనుభవిస్తున్నాము. ''మీరాస్'' అనే పదం అర్థం ఏమిటంటే స్వర్గం సత్కార్యాల వల్ల లభించదని ఏ విధంగా వారసత్వం ఎటువంటి శ్రమ లేకుండా కేవలం బంధుత్వం వల్ల లభిస్తుందో స్వర్గం కూడా అదేవిధంగా లభిస్తుందని వివరించబడింది. ఒక ప్రామాణిక హదీసులో కూడా ఇలా ఉల్లేఖించబడింది.

ప్రవక్త (స) ఇలా అన్నారు. '' ఏ వ్యక్తీ అతని సత్కార్యాలవల్ల స్వర్గంలో ప్రవేశించడు'' ఈ ఆయత్‌ని సమర్థిస్తూ ముస్లిమ్‌లో అబూసయీద్ ఖుద్రీ (ర) ఇలా ఉల్లేఖించారు. '' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''స్వర్గవాసులు స్వర్గంలో ప్రవేశించిన తరువాత ఒక ప్రకటించేవాడు. ''నిస్సందేహంగా మీరు సజీవంగా ఉంటారని, చావురాదని, ఆరోగ్యంగా ఉంటారనీ, యవ్వనంలో ఉంటారనీ ముసలితనం రాదని, సుఖాలను అనుభవిస్తూ ఉంటారని, ఎన్నడూ కష్టాలకు గురి కారని, ప్రకటిస్తాడు. '' ఆతరువాత ఇలా అన్నారు. '' ఇదే అల్లాహ్ వాక్కు -- ونودوا ان تلكم الجنة - 44వ వాక్యంలో స్వర్గవాసులు స్వర్గంలో నరకవాసులు నరకంలో ప్రవేశించిన తరువాత స్వర్గవాసులు నరకవాసులతో ఎగతాళిగా ఇలా అంటారు. హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు. '' ప్రవక్త (స) బద్ర్ మైదానంలో అవిశ్వాసుల శవాలనుద్దేశించి ఇలా అన్నారు.'' ఒక్కొక్కరి పేరు పిలుస్తూ '' మీ ప్రభువు మీతో చేసిన వాగ్దానం మీకు లభించింది. నా ప్రభువు నాతో చేసిన వాగ్దానం నాకు లభించింది. అప్పుడు ఉమర్ (ర) ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అప్పుడు (స) ఇలా అన్నారు.'' అల్లాహ్ సాక్షి వారు మీ కన్నా బాగా వింటున్నారు. కాని వారు సమాధానం ఇవ్వలేరు. ఆ తరువాత వారిని అధికంగా శిక్షించటానికి అల్లాహ్ తరుపు నుండి ఒక దైవదూత (తమను, ఇతరులను అల్లాహ్ మార్గం నుండి నిరోధించే, కల్పనలు చేసే, తీర్పుదినాన్ని తిరస్కరించే దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక '' అని ప్రకటిస్తాడు.

46 వ వాక్యంలో స్వర్గ నరకాల మధ్య ఒక గోడ ఉందని దాన్ని ఖుర్‌ఆన్ ఆరాఫ్‌గా గుర్తించిందని దానిలో వలివైపు దైవకారుణ్యం , స్వర్గం ఉంటుందని వెలువలి వైపు నరకం, దాని శిక్ష ఉంటుందని ఆగోడనే ఆరాఫ్ అంటారని దాని అర్థం ఎత్తైన ప్రదేశం అని, ఆరాఫ్ అంటే స్వర్గ నరకాల మధ్య గోడపై ఎత్తైన భాగం అని అర్థం. ఆరాఫ్ వాసుల గురించి వ్యాఖ్యాన కర్తలు, సహాబా తాబియీన్ ల అభిప్రాయాలను ఇక్కడ పొందుపరిచారు. ఒక అభిప్రాయం ఏమిటంటే అక్కడ ఉన్నవారి సత్కార్యాలూ, దుష్కార్యాలూ రెండూ సమానంగా ఉంటాయి. ఇబ్నెమస్‌ఊద్ హుజైఫా బియమానీ, ఇబ్నెఅబ్బాస్ లు దీన్నే సమర్థిస్తున్నారు. కొన్ని హదీసులు దీన్ని సమర్థిస్తున్నాయి. విశ్వాసుల్లో ఉన్నతమైన వారు ఉంటారని ఒక అభిప్రాయం. అమరవీరులని ఒక అభిప్రాయం. ప్రవక్తలని ఒక అభిప్రాయం భూలోకంలో బాధితులు అని ఒక అభిప్రాయం. వీళ్ళు స్వర్గవాసులను, నరకవాసులను వారి చిహ్నాల ద్వారా గుర్తిస్తారు. వీరు స్వర్గశుభవార్త ఇవ్వబడిన ఇంకా స్వర్గంలో ప్రవేశించని వారికి సలామ్ చేస్తారు. నరకం వైపు చూసి ప్రపంచంలో తిరస్కారులై, అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ అహంకారంగా ఉన్నవారిని గుర్తుపట్టి భయపడుతూ నరకం నుండి అల్లాహ్ ను శరణు వేడుకుంటు ఇలా ప్రార్థిస్తారు. '' ఓ మా ప్రభూ మమ్మల్ని దుర్మార్గులతో పాటు నరకంలో పడవేయకు.''

48 వ వాక్యంలో ఆరాఫ్ వాళ్ళు అవిశ్వాసుల, తిరస్కారుల నాయకులను పిలిచి ఇలా అంటారు.''ఎక్కడుంది మీ వర్గం, మీ కుటుంబం, మీ వంశం, ఎక్కడుంది మీ అహంకారం ? మరల స్వర్గం వైపు చూస్తారు. అక్కడ అవిశ్వాసులు నీచులుగా భావించిన బలహీనులను చూస్తారు. వారినుద్దేశించి ''ఇప్పుడు మీరు స్వర్గంలో ప్రవేశించండి, ఎల్లప్పుడు అక్కడే ఉండండి మీకు ఎలాంటి భయంకాని దుఃఖం గానీ ఉండదు. '' అని అంటారు. 50 వ వాక్యంలో నరకవాసుల అత్యంతనీచమైన అవమానకరమైన దుస్థితిని వివరించబడింది. ప్రపంచంలోనైతే వీళ్ళు ముస్లిములను నీచులుగా చిన్న చూపు చూసేవారు అల్లాహ్ మమ్మల్ని వదలి వీరిని అనుగ్రహిస్తాడా అని అనేవారు. కాని ఇప్పుడు పరిస్థితి ఎలాగుందంటే తమ నీచ పరిస్థితిలో స్వర్గవాసులను పిలుస్తారు. వినయ

విధేయతలతో ఇలా అంటారు. కొద్దిగా మాకు నీళ్ళు ఇవ్వండి. ఇంకా అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారం నుండి కొంచెం మాకు ఇవ్వండి. అప్పుడు స్వర్గవాసులు ''అల్లాహ్ ఈ రెంటినీ నరకవాసులపై నిషేధించాడు. ''అని అసమాధానం ఇస్తారు. వీళ్ళు అల్లాహ్ ధర్మాన్ని ఆట్లాటగా హేళనగా చేసుకున్నారు. ప్రాపంచిక సౌందర్యంలో ఇరుక్కుపోయారు. తీర్పు దినాన్ని మరచిపోయారు.

ఆ తరువాత అల్లాహ్ ప్రపంచంలో వాళ్ళు మమ్మల్ని మరచిపోయినట్టుగానే ఈనాడు మనము వారిని మరచిపోదాము. వారిని నరకంలో నిత్యం ఉండటానికి వదలి వేద్దాము. తిర్మిజిలో అబూసయీద్, అబూహుర్రైరా ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''తీర్పు దినం నాడు ఒక వ్యక్తిని రప్పించడం జరుగుతుంది. అల్లాహ్ అతనితో నేను మీకు చెవులు, కళ్ళు, ధనం, సంతానం ఇవ్వలేదా ? నేను మీ కొరకు జంతువులు, పొలాలూ, సిద్ధం చేయలేదా ? నేను మీకు అధికారం, పెద్దరికం, ప్రసాదించలేదా ? తీర్పుదినం రానున్నదని మీరు భావించలేదా ? ఆ వ్యక్తి సమాధానంగా'' లేదు'' అని అంటాడు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు. ''మీరు ప్రపంచంలో నన్నెలా విస్మరించారో నేను అలాగే ఈనాడు మిమ్మల్ని విస్మరించాను.''

---

**అనువాదం 52-72**

(52) మేము ఈ ప్రజల వద్దకు ఒక గ్రంథాన్ని తీసుకొని వచ్చాము. దానిని మేము జ్ఞానం ఆధారంగా స్పష్టంగా చేసాము. అది విశ్వాసులకు మార్గదర్శకత్వం, కారుణ్యం (53) వీరు ఈ గ్రంథం తెలిపే ముగింపు కోసం కాక మరే విషయం కొరకు నిరీక్షిస్తున్నారు ? ఆ పర్యవసానం వచ్చే రోజున దానిని నిర్లక్ష్యం చేస్తూ ఉన్న వారే ఇలా అంటారు. ''యదార్థంగా మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తీసుకొని వచ్చారు. సిఫారసుదారులెవరైనా మా కొరకు సిఫారసు చేయటానికి లభిస్తారా ? లేదా మేము మళ్ళీ తిరిగి పంపబడతాము పూర్వం చేసిన దానికి బదులు మరో పని చేయటానికి ? వారు తమ్ము తాను నష్టానికి గురి చేసుకున్నారు. వారు సృష్టించిన వన్నీ వారి నుండే తప్పుకున్నాయి. (54) నిస్సందేహంగా మీ ప్రభువు అల్లాహ్ యే. అతనే ఆకాశాలనూ, భూమినీ ఆరు దినాలలో సృష్టించాడు. తరువాత తన సింహాసనాన్ని అలంకరించాడు. రాత్రిని పగటి పై కప్పివేస్తాడు, పగలు రాత్రి వెంట పరుగులు తీస్తుంది. ఇంకా సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. గుర్తుంచుకోండి.

وَلَقَدْ جِئْنٰهُمْ بِكِتٰبٍ
فَصَّلْنٰهُ عَلٰى عِلْمٍ هُدًى وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝
هَلْ يَنْظُرُوْنَ اِلَّا تَاْوِيْلَهٗ ؕ يَوْمَ يَاْتِيْ تَاْوِيْلُهٗ
يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ
رَبِّنَا بِالْحَقِّ ۚ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا
لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ ؕ قَدْ
خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ۝
اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۫ يُغْشِي
الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا ۙ وَّالشَّمْسَ وَالْقَمَرَ
وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍۭ بِاَمْرِهٖ ؕ اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ ؕ
تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝ اُدْعُوْا رَبَّكُمْ
تَضَرُّعًا وَّخُفْيَةً ؕ اِنَّهٗ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ۝
وَلَا تُفْسِدُوْا فِي الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا وَادْعُوْهُ خَوْفًا
وَّطَمَعًا ؕ اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ۝
وَهُوَ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَيْ

సృష్టి, ఆధిపత్యమూ ఆయనవే అనంతమైన శుభాలు
కలవాడు అల్లాహ్, సకలలోకాలకూ ప్రభువు. (55)
మీ ప్రభువును విలపిస్తూ, గోప్యంగానూ వేడుకోండి.
నిశ్చయంగా ఆయన హద్దు మీరి ప్రవర్తించేవారిని
ప్రేమించడు. (56) భూమిపై సంస్కరణ జరిగిన
తరువాత దానిపై కల్లోలాన్ని సృష్టించకండి.
భయపడుతూ, ఆశిస్తూ అతన్ని వేడుకోండి.
నిశ్చయంగా అల్లాహ్ కారుణ్యం పుణ్యాత్ములకు
సమీపంగానే ఉంది. (57) తన కారుణ్యానికి
ముందుగా శుభవార్తలను మోసుకు వచ్చే
వాయువులను పంపేది అల్లాహ్‌యే. తరువాత అవి
నీటితో నిండిన మేఘాలను ఎత్తుకొని పోయి వాటిని
నిర్జీవంగా పడి ఉన్న ప్రదేశం వైపుకు కదిలిస్తాడు.
అక్కడ వర్షం కురిపించి రకరకాల పండ్లను వెలికి
తీస్తాడు. ఇదే విధంగా మేము మృతులను నిర్జీవ స్థితి
నుండి సజీవం చేస్తాము. మీరు హితబోధ
గ్రహించాలనీ. (58) మంచి నేల తన ప్రభువు
ఆదేశానుసారం పుష్కలంగా పంటనిస్తుంది. చెడ్డ
నేలలో నాసిరకం పంట తప్ప మరేమీ పండదు.
కృతజ్ఞతలు తెలుపుకునే వారి కొరకు ఈ విధంగా
మేము సూచనలను వివరిస్తూ ఉంటాము. (59)
మేము నూహ్‌ను అతని జాతి వద్దకు పంపాము. అతను
ఇలా అన్నాడు. ''ఓ నాజాతి ప్రజలారా ! అల్లాహ్‌నే
ఆరాధించండి. అతను తప్ప మీకు మరో దేవుడు లేడు.
మీ విషయంలో ఒక భయంకరదినం నాటి శిక్షను
గురించి నేను ఆందోళన చెందుతున్నాను'' (60)
ఆయన జాతి నాయకులు ఇలా అన్నారు. '' నీవు
స్పష్టంగా వక్రమార్గానికి గురి అయినట్లు మేము
చూస్తున్నాము. (61) నూహ్ ఇలా అన్నాడు. ''నా
జాతి ప్రజలారా ! నేను ఏ వక్రమార్గానికీ గురి కాలేదు.
నిస్సందేహంగా నేను సర్వలోక ప్రభువునకు ప్రవక్తను.
(62) నా ప్రభువు సందేశాలను మీకు
అందజేస్తున్నాను. నేను మీ శ్రేయోభిలాషిని. మీకు
తెలియని విషయాలు నాకు అల్లాహ్ తరఫు నుండి

رَحْمَتِهٖ ؕ حَتّٰٓى اِذَآ اَقَلَّتْ سَحَابًا ثِقَالًا سُقْنٰهُ
لِبَلَدٍ مَّيِّتٍ فَاَنْزَلْنَا بِهِ الْمَآءَ فَاَخْرَجْنَا بِهٖ
مِنْ كُلِّ الثَّمَرٰتِ ؕ كَذٰلِكَ نُخْرِجُ الْمَوْتٰى لَعَلَّكُمْ
تَذَكَّرُوْنَ ۝٥٧ وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهٗ
بِاِذْنِ رَبِّهٖ ۚ وَالَّذِىْ خَبُثَ لَا يَخْرُجُ اِلَّا نَكِدًا ؕ
كَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ۝٥٨
لَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ
اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اِنِّىْۤ
اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝٥٩ قَالَ
الْمَلَاُ مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِىْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝٦٠
قَالَ يٰقَوْمِ لَيْسَ بِىْ ضَلٰلَةٌ وَّلٰكِنِّىْ رَسُوْلٌ
مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۝٦١ اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّىْ وَ
اَنْصَحُ لَكُمْ وَاَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝٦٢
اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى
رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ وَلِتَتَّقُوْا وَلَعَلَّكُمْ
تُرْحَمُوْنَ ۝٦٣ فَكَذَّبُوْهُ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ
مَعَهٗ فِى الْفُلْكِ وَاَغْرَقْنَا الَّذِيْنَ كَذَّبُوْا
بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا عَمِيْنَ ۝٦٤ وَاِلٰى
عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ
مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ۝٦٥ قَالَ
الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِىْ
سَفَاهَةٍ وَّاِنَّا لَنَظُنُّكَ مِنَ الْكٰذِبِيْنَ ۝٦٦ قَالَ
يٰقَوْمِ لَيْسَ بِىْ سَفَاهَةٌ وَّلٰكِنِّىْ رَسُوْلٌ مِّنْ
رَّبِّ الْعٰلَمِيْنَ ۝٦٧ اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّىْ وَاَنَا
لَكُمْ نَاصِحٌ اَمِيْنٌ ۝٦٨ اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ
ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ ؕ

وَاذْكُرُوٓا اِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ قَوْمِ
نُوْحٍ وَّزَادَكُمْ فِى الْخَلْقِ بَصْۜطَةً ۚ فَاذْكُرُوٓا
اٰلَآءَ اللّٰهِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ قَالُوٓا اَجِئْتَنَا
لِنَعْبُدَ اللّٰهَ وَحْدَهٗ وَنَذَرَ مَا كَانَ يَعْبُدُ
اٰبَآؤُنَا ۚ فَاْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ
الصّٰدِقِيْنَ ۝ قَالَ قَدْ وَقَعَ عَلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ
رِجْسٌ وَّغَضَبٌ ۚ اَتُجَادِلُوْنَنِىْ فِىْٓ اَسْمَآءٍ
سَمَّيْتُمُوْهَآ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ مَّا نَزَّلَ اللّٰهُ
بِهَا مِنْ سُلْطٰنٍ ۚ فَانْتَظِرُوٓا اِنِّىْ مَعَكُمْ مِّنَ
الْمُنْتَظِرِيْنَ ۝ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ بِرَحْمَةٍ
مِّنَّا وَقَطَعْنَا دَابِرَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
وَمَا كَانُوْا مُؤْمِنِيْنَ ۝

తెలుసు. (63) మీకు ఆశ్చర్యంగా ఉందా ? మీ వద్దకు స్వయంగా మీ జాతికి చెందిన ఒక మనిషి ద్వారా మీ ప్రభువు జ్ఞాపిక వచ్చిందని - మిమ్మల్ని హెచ్చరించటానికి, దైవభీతి పరులుగా ఉండటానికి, మీ పై దయ చూపటానికి (64) కాని వారు ఆయనను తిరస్కరించారు. చివరకు మేము అతన్నీ, అతని అనుచరులనూ ఒక నావ ద్వారా విముక్తి ప్రసాదించాము. మా వాక్యాలను తిరస్కరించిన వారినందరినీ మేము ముంచివేసాము. నిస్సందేహంగా వారు అంధులుగానే ఉండేవారు. (65) మరియు ఆద్‌జాతి వద్దకు మేము వారి సోదరుడు హూద్ ను పంపాము. అతను ఇలా అన్నాడు. '' ఓ నాజాతి ప్రజలారా ! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీరు దైవభీతిని అవలంభించరా ?'' (66) తిరస్కరించిన అతని జాతి నాయకులు ఇలా సమాధానం చెప్పారు. ''మేము నిన్ను బుద్ధిహీనునిగా భావిస్తున్నాము. ఇంకా నువ్వు అసత్యం పలికేవాడివని మాకు అనుమానంగా ఉంది. (67) అతను ఇలా అన్నాడు.''నా జాతి ప్రజలారా ! నేను బుద్ధి హీనున్ని మాత్రం కాను. నేను సమస్త లోకాల ప్రభువునకు ప్రవక్తను. (68) మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తున్నాను. నేను మీ నమ్మదగిన శ్రేయోభిలాషిని (69) మీ వద్దకు మిమ్మల్ని హెచ్చరించటానికి స్వయంగా మీ జాతికి చెందిన ఒక వ్యక్తి వద్దకు మీ ప్రభువు జ్ఞాపిక వచ్చిందని ఆశ్చర్యంగా ఉందా ? గుర్తుంచుకోండి ! మీ ప్రభువు నూహ్ జాతి తరువాత మిమ్మల్ని వారసులుగా చేసాడు. మీకు బలాన్ని ప్రసాదించాడు. కనుక అల్లాహ్ మహిమలను గుర్తుంచుకోండి. మీరు సాఫల్య భాగ్యం పొందవచ్చు. (70) వారు ఇలా సమాధానం ఇచ్చారు. ''మేము ఒక్క అల్లాహ్‌నే ఆరాధించాలనీ, మా తాత ముత్తాతలు ఆరాధిస్తూ వచ్చిన వాటిని విసర్జించాలనీ నీవు మా వద్దకు వచ్చావా ? సరే, నీవు సత్యవంతుడివే అయితే నీవు మమ్మల్ని హెచ్చరిస్తూ ఉన్న ఆ శిక్షను తీసుకురా ? (71) అతను ఇలా అన్నాడు. ''మీ ప్రభువు శాపం, ఆయన ఆగ్రహం మీపై ఇంతకు ముందే విరుచుకుపడ్డాయి. అల్లాహ్ ఏ సూచననూ పంపనీ, మీరూ మీ తాత ముత్తాతలూ పెట్టుకున్న పేర్ల విషయంలో మీరు నాతో ఘర్షణ పడుతున్నారా ? సరే, అయితే మీరూ నిరీక్షించండి, మీతోపాటూ నేనూ నిరీక్షిస్తాను. (72) చివరకు మేము మా కారుణ్యంతో హూద్‌నూ, అతని అనుచరులనూ రక్షించాము. మా వాక్యాలను తిరస్కరించిన వారినీ, విశ్వసించని వారినీ మేము సర్వనాశనం చేసాము.

---

వెనుకటి ఆయతుల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు తీర్పుదినం నాడు నాశనం అవుతారనీ, నరకంలో ప్రవేశిస్తారనీ పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ తన బాధ్యత పూర్తిగా నిర్వర్తించాడు. అల్లాహ్ ప్రవక్తల ద్వారా సత్యాన్ని విశదపరిచాడు. ఆకాశాన్నుండి గ్రంథాలను అవతరింపజేసాడు. ఇంకా మానవుడు సత్యాసత్యాలను

గ్రహించటానికి మనస్సు, బుద్ధి, కళ్ళూ, చెవులూ, ప్రసాదించాడు, ఇంత జరిగినా ఎవరు సత్యాన్ని వదలి అసత్యాన్ని, రుజుమార్గాన్ని వదలి వక్రమార్గాన్ని అవలంభిస్తారో వారే నేరస్తులు. అహంకారులూ, ధిక్కారులూ. అదే విధంగా ప్రపంచానికి వెలుగు కొరకు సూర్యున్ని సృష్టించాడు. సూర్యుడు ఉదయిస్తే వెలుగు ప్రపంచమంతా వ్యాపిస్తుంది. చూడటానికి కళ్ళు కూడా ప్రసాదించాడు. అయినా ఒక వ్యక్తి వెలుగులో తన కళ్ళతో చూస్తూ నలుపు, తెలుపులో నాకు ఏ విధమైన వ్యత్యాసం కనబడ్డం లేదని, నాకు తెలియదనీ, అంటే అలాంటి వ్యక్తిని మీరు అంధుడే అని అంటారు. ఖుర్ఆన్ కూడా తిరస్కారులను అంధులనే అంటుంది.

**వ్యాఖ్యానం :** 51 వ వాక్యంలో ఒక హదీసులో ఇలా ఉంది. తీర్పుదినం నాడు అల్లాహ్ తన దాసుడితో ఇలా అంటాడు. ''నేను నీకు భార్యాబిడ్డలు ప్రసాదించలేదా ? నీకు గౌరవమర్యాదలు, అనుగ్రహాలూ ప్రసాదించలేదా ? ఒంటెలూ, గుర్రాలూ నీకు మచ్చిక చేయలేదా ? పెద్దరికం చెలాయిస్తూ నువ్వు ప్రజల నుండి పన్నులు వసూలు చేయలేదా ? అప్పుడు దాసుడు తప్పకుండా ఇవన్నీ నిజమే అని అంటాడు. అప్పుడు అల్లాహ్ నీవు నాతో కలిసే రోజు వస్తుందని నమ్మేవాడివా ? అని ప్రశ్నిస్తాడు. అతను లేదు అని సమాధానం ఇస్తాడు. అప్పుడు అల్లాహ్ అంటాడు. ''సరే అప్పుడు నీవు ఎలా మరచిపోయావో ఈనాడు నేను కూడా నిన్ను మరచిపోతాను.'' (ముస్లిమ్).

ఈ వాక్యం వల్ల ఇహలోక జీవితం మోసగించిన వారే తమ ధర్మాన్ని క్రీడగా, తమాషాగా భావిస్తారని తెలుస్తుంది. ఇలాంటి మనసుల నుండి తీర్పు దినం ఆలోచన, అల్లాహ్ భీతి అన్నీ తొలగిపోతాయి. అందువల్ల వారు ధర్మంలో తమ ఇష్టం వచ్చినట్లుగా హెచ్చుతగ్గులు చేసుకుంటారు. ధర్మం విషయంలో హెచ్చుతగ్గులు చేయడం చాలా పెద్ద నేరం. దీని వల్ల ధర్మం ఒక ఆట వస్తువుగా అయిపోతుంది ధార్మిక ఆజ్ఞల ఆదేశాల ప్రాముఖ్యత తరిగిపోతుంది. 54 వ వాక్యంలో ఈ ఆరు దినాలు ఆదివారం సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం, శుక్రవారం నాడు ఆదమ్ (అ) ను సృష్టించటం జరిగింది. శనివారం దీన్ని సృష్టించటం జరగలేదు. అందువల్లే దాన్ని ''యౌముస్సబ్త్'' అంటారు. సబ్త్ అంటే కోయుట అని అర్థం ఈ దినం గురించి కేవలం అల్లాహ్‌కే తెలుసు. అంతా అల్లాహ్ చేతుల్లో ఉంది. అయినా అల్లాహ్ క్రమక్రమంగా సృష్టించాడు. కొందరు విద్వాంసులు ఏ పని చేసినా క్రమక్రమంగా చేయాలని భోధిస్తున్నారు. ''ఇస్‌తివా'' అంటే తన స్థానాన్ని అధిష్టించడం అల్లాహ్ తన సింహాసనాన్ని అధిష్టించాడు. ఎలా, ఎమిటి అనిగాని పోల్చడం గానీ మన వల్ల కాని పని మనకు తగదు కూడా. నయీమ్ బిన్ హమ్మాద్ ఇలా అభిప్రాయపడుతున్నారు. ''ఇస్తివా'' ను సృష్టితాలతో పోల్చేవారు. అవిశ్వాసులని దీన్ని, తిరస్కరించిన వారు, అల్లాహ్ ప్రవక్తను తిరస్కరించిన వారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్త యొక్క ఉపదేశాలను వివరించుట పోల్చడం ఎంత మాత్రం కాదు. అందువల్ల అల్లాహ్ గురించి సాక్షాధారాల ద్వారా తెలిసిన విషయాన్ని వెనకా ముందూ ఆలోచించకుండా, ఇతర వస్తువులతో పోల్చకుండా విశ్వసించడం తప్పనిసరి. (ఇబ్నెకసీర్).

55 వ వాక్యంలో అల్లాహ్ సర్వశక్తిమంతుడని, విశ్వసృష్టికర్త అని వివేచనాపరుడని అటువంటప్పుడు అతని దాసులు అతన్నే ప్రార్థించాలి. ఎల్లప్పుడూ అతన్నే వేడుకోవాలి, అతని ముందే చేతులు చాచాలని ఇది వారి బాధ్యత అని విశదపర్చడం జరిగింది. ఈ వాక్యంలో ''దుఆ'' కి సంబంధించిన రెండు షరతులు పేర్కొనడం జరిగింది. ఒకటి ఏమనగా దాసుడు తన ప్రభువు ముందు వినయవిధేయతలతో, తన నిస్సహాయతను బహిర్గతం చేయాలి.

హాఫిజ్ సుయూతీ ''అల్‌ఇక్‌లీల్'' అనే గ్రంథంలో చేతులు చాచడమే నిస్సహాయతను బహిర్గతం చేయడం అని అన్నారు. హాఫిజ్ బజ్జార్ అనస్ (ర) ద్వారా ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) అరఫాత్ మైదానంలో చేతులెత్తి దుఆ చేస్తుండేవారు. ఇంకా రెండవ షరతు ఏమిటంటే చూపుగోలు ఉద్దేశం లేకుండా నిశ్శబ్దంగా దుఆ చేయాలి. బుఖారీ, ముస్లింలో అబూమూసా అష్అరీ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రజలు శబ్దంతో దుఆ చేయసాగారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''ప్రజలారా ! నిశ్శబ్దంగా, వినయంగా దుఆ చేయండి. మీరు మూగవాడిని, చెవిటివాడిని, దూరంగా ఉన్నవాడిని వేడుకోవటం లేదు. మీరు వేడుకుంటున్నది. అందరికంటే అధికంగా వినేవాడూ అందరికంటే దగ్గరగా ఉన్నవాడిని హసన్ బస్రీ ఇలా అభిప్రాయపడుతున్నారు. పూర్వకాల ముస్లింలు దుఆ గురించి చాలా కష్టపడేవారు. ఏ మాత్రం శబ్దం వినిపించేది కాదు. వారు నిశ్శబ్దంగా దుఆ చేసేవారు. అల్లాహ్ (త) ఆదేశం అరబిక్ اذ نادى ربه نداء خفيا ఇంకా జకరియు (అ) గురించి ఇలా ఆదేశించాడు. అరబిక్ ------ అతను తన ప్రభువును మనసులో ప్రార్థించాడు. అందువల్లే వాక్యం చివర్లో ''మితిమీరి ప్రవర్తించేవారిని అల్లాహ్ ప్రేమించడు'' అని ఆదేశించాడు. అంటే ప్రజలు దుఆలలో వినయవిధేయతలో, నమ్రత అవలంభించడం లేదు. పెద్ద పెద్ద కేకలు వేసి దుఆ చేస్తున్నారు. ఇలాంటి వారిని అల్లాహ్ ప్రేమించడు. 56 వ వాక్యంలో 4 విషయాల గురించి ఉపదేశించబడింది. (1) అల్లాహ్‌ని నిశ్శబ్దంగా వేడుకోవాలి. దుఆ చేయాలి. (బుఖారీ, ముస్లిమ్) (2) దుఆలో మితిమీరరాదు అంటే తన స్తోమత కు మించి దుఆ చేయరాదు. (3) సంస్కరణ తర్వాత ఉపద్రవాన్ని కల్లోల్లాన్ని సృష్టించరాదు. అంటే అవిధేయతకు పాల్పడరాదు. (4) అతని శిక్షకు భయపడుతూ అతని కారుణ్యాన్ని ఆశిస్తూ ఉండాలి. ఈ విధంగా చేసేవారే అల్లాహ్ విధేయులు, అల్లాహ్ కారుణ్యం వారిపై ఉంటుంది.

(తఫ్సీర్‌అహ్‌సనుల్ బయాన్)

ఉపమానం (ఉదా) ఇది కూడా అవుతుంది. అంటే ఉపదేశాలను గ్రహించేవాడు. ఉపదేశాలను గ్రహించేవాడిని మంచినేలతో పోల్చబడింది. ఉపదేశాలను గ్రహించని వాడు బంజరు నేల వంటివాడు. బంజరు నేలలో ఎమీ పండదు. సారవంతమైన నేలపై వర్షం పడితే ఫలితం ఉంటుంది. బంజరునేలపై వర్షం పడినా, ఫలితం ఉండదు. ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''నాకు ప్రసాదించబడిన రుజుమార్గం వర్షం లాంటిది. అది సారవంతమైన భూమిపై పడితే పంట బాగా పండుతుంది. బంజరు భూమి పై పడినా అక్కడ నీరు నిలిచి ఉంటుంది. లోపలికి పోదు. దాని నుండి ప్రజలు లాభం పొందారు. పొలాల్లోకి పంపారు. వ్యవసాయం చేసారు. ఇంకో భాగం రాళ్ళురప్పలతో నిండి ఉంది. అక్కడ నీరూ నిలువలేదు ఎమీ పండలేదు. ఇలాంటి వ్యక్తి దైవధర్మాన్ని గ్రహించాడు. నాకు ఏ ధర్మం ఇచ్చి పంపడం జరిగిందో దాన్నుండి లాభం పొందాడు. తను జ్ఞానం సంపాదించాడు. ఇతరులకు కూడా విద్య నేర్పాడు, ఇంకో వ్యక్తి విధ్య అభ్యసించలేదు నేను తెచ్చినదాన్ని స్వీకరించనూ లేదు.

**(బుఖారీ) (అహ్‌సనుల్ బయాన్ )**

63 వ వాక్యంలో మూహ్ (అ) మరియు ఆదమ్ (అ) కి మధ్య 1000 సం. తేడా ఉందని నూహ్ (అ ) కి కొంత కాలం ముందు వరకు ప్రజలు ఇస్లామ్ పై నిలకడగా ఉండేవారని పేర్కోనబడింది. ఆ తరువాత మొట్టమొదట ఏకత్వాన్ని తిరస్కరించే సమయం ఈ విధంగా వచ్చింది. ఆ జాతిలో మహా పురుషులు మరణించారు. వారి అభిమానులు వారి సమాధులపై కట్టడాలను నిర్మించి వారిని పూజించసాగారు. వారి చిత్ర పటాలు కూడా అక్కడ వ్రేలాడగట్టారు. వారి ఉద్దేశం ఆరాధన సమయాల్లో వారిని కూడా గుర్తుంచుకోవాలని, మరికొంతకాలం గడిచిన తరువాత వారి విగ్రహాలను తయారుచేసి ప్రతిష్టించార. మరి కొంత కాలం తరువాత వాటిని పూజించటం

ప్రారంభించారు. ఇక వారిని పూజించడం, ఆరాధించడం మొదలయ్యింది. నూహ్ జాతి యొక్క ఈ మహా పురుషులు వుద్, సువా, యఊఖ్, యగూస్ నస్ర్, ఆరాధ్యులైపోయారు. ఈ పరిస్థితుల్లో అల్లాహ్ నూహ్ (అ) ని ప్రవక్తగా పంపించాడు. వీరు 950 సం.ల వరకు సందేశ ప్రచారం చేశారు. కొంత మంది తప్ప ఇంకెవరూ విశ్వసించలేదు. చివరికి విశ్వాసులను తప్ప మిగతావారినందరినీ ముంచి వేయడం జరిగింది. వారిలో నుండే ఒక వ్యక్తి ప్రవక్తగా వచ్చినందుకు నూహ్ జాతివారు చాలా ఆశ్చర్యపోయారు. అంటే దైవ దౌత్యానికి మానవులు యోగ్యులు కారని వారి అభిప్రాయం.

70 వ వాక్యంలో : తాత ముత్తాతలను అనుసరించుట ప్రతియుగంలో మార్గభ్రష్టత్వానికి గురి చేసింది. ఆద్‌జాతి కూడా ఇదే విధంగా వాదించింది. విగ్రహారాధనను వదలి రుజుమార్గాన్ని అవలంభించటానికి ఒప్పుకోలేదు. దురదృష్టవశాత్తు ముస్లిములలో కూడా తాతముత్తాల అనుసరణ అనే వ్యాధి సామాన్యమైపోయింది. ఈ వర్గానికి చెందినవారు ధార్మిక వ్యవహారాల్లో కొంతవరకు పట్టుఉంది. కాని వీరు తమ్ము తాము ఒక ప్రత్యేక వర్గంగా ఒక ప్రత్యేక వ్యక్తి అభిప్రాయాలను ప్రాధాన్యతనిస్తారు. వీళ్ళు అనుసరణ ను తమపై విధించుకున్నారు.

ఇస్లాం మతంలో ఇలాంటి ఏ ఆదేశము లేదు. ఈ అనుసరణే అనుచరులను ఎన్నో దైవ ప్రవక్త సాంప్రదాయాలకు దూరం చేసింది. ఎందుకంటే ఆ సాంప్రదాయాలు ఆ ప్రత్యేక వ్యక్తి అభిప్రాయాల్లో లేవు. వాటికి ప్రాధాన్యత ఇవ్వలేదు. గనుక ఇంకోవర్గం ధర్మానికి, దైవాదేశాలకు దూరంగా ఉంది. మూఢాచారాలే వారి మతం ఈ వర్గ వివాహ సమయాల్లోనూ, మరణ సమయాల్లోనూ ప్రతి సందర్భంలోనూ అజ్ఞాన మూఢాచారాలను తమ పై విధించుకుంటారు. స్వయం కల్పితాలు మూఢాచారాలకు ధార్మిక విధులు, ప్రవక్త సాంప్రదాయాల కన్నా అధికంగా ప్రాధాన్యతనిస్తారు. వీళ్ళు ధార్మిక విధులకు దూరంగా ఉంటారు. బిద్అత్‌లకు, మూఢాచారాలకు కట్టుబడి ఉంటూ వాటికి ప్రాధాన్యతనిస్తారు. వీరి వాదన కూడా వారి లాంటిదే. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

71 వ వాక్యంలో ''రిజ్స్'' అంటే వ్యర్థ పదార్థం అని అర్థం. అయితే ఇక్కడ కోపం, ఆగ్రహం, శిక్ష మొదలైన అర్థాల్లో ఉపయోగించటం జరిగింది.

నూహ్ జాతిలో అయిదు విగ్రహాలుండేవి. వాటి గురించి అల్లాహ్ ఖుర్ఆన్ లో పేర్కొన్నాడు. ఇదే విధంగా అరబ్ అవిశ్వాసుల విగ్రహాలు పేర్లు లాత్, ఉజ్జా, మనాత్, హుబుల్, మొదలైనవి. లేదా ఈనాడు మూఢనమ్మకాలు గలవారు పెట్టిన పేర్లు గంజ్‌బఖ్ష్, ఖాజా గరీబ్ నవాజ్, బాబా ఫరీద్ షకర్ గంజ్, ముష్కిల్ కుషా మొదలైనవి. వీటి గురించి వీరి వద్ద ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. (అహ్సనుల్ బయాన్).

73-87

(73) సమూద్ జాతి వద్దకు మేము వారి సోదరుడు
సాలిహ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు. '' ఓ
నా జాతి ప్రజలారా ! అల్లాహ్‌ను ఆరాధించండి.
ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీ వద్దకు
మీ ప్రభువు యొక్క స్పష్టమైన ప్రమాణం వచ్చింది.
అల్లాహ్ యొక్క ఈ ఆడ ఒంటె మీ కోసం ఒక
సూచనవంటిది. అల్లాహ్ భూమిపై అది స్వేచ్ఛగా
మేయడానికి దాని జోలికి పోకండి. దురుద్దేశంతో
దాన్ని ముట్టుకుంటే మిమ్మల్ని వ్యథాభరితమైన శిక్ష
పట్టుకుంటుంది. (74) ఆ సమయాన్ని గుర్తుకు
తెచ్చుకోండి. అల్లాహ్ ఆద్‌జాతి తరువాత మిమ్మల్ని
వారసులుగా చేసాడు. మీకు భూమి పై
నివసింపజేసాడు. మీరు దాని విశాలమైన మైదానాలలో
ఉన్నతమైన భవనాలను నిర్మిస్తున్నారు. కొండలను
గృహాలుగా చెక్కుతున్నారు. కనుక ఆయన సృష్టి
మహిమలను గుర్తుంచండి. భూమి పై సంక్షోభాన్ని
సృష్టించకండి. (75) హూద్ జాతికి చెందిన అవిశ్వాస
నాయకులు బలహీనులైన విశ్వాసులతో ఇలా అన్నారు.
''సాలిహ్ తన ప్రభువు పంపిన ప్రవక్త అని మీకు
నిజంగానే తెలుసా ?'' వారు ఇలా సమాధానం
ఇచ్చారు. ''నిస్సందేహంగా అతని ద్వారా పంపబడిన
సందేశాన్ని మేము విశ్వసిస్తున్నాము. (76) ఆ జాతి
నాయకులు ఇలా అన్నారు. ''మీరు విశ్వసించిన దాన్ని
మేము తిరస్కరిస్తున్నాము. (77) ఆ తరువాత ఆ ఆడ
ఒంటెను వారు చంపివేసారు. అహంకారంతో తమ
ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించారు. ఇలా అన్నారు. ''ఓ
సాలిహ్ ! నీవు నిజంగానే ప్రవక్తవైతే మమ్మల్ని
హెచ్చరిస్తూ వచ్చిన ఆ శిక్షను తీసుకురా '' (78)
వెంటనే కుదిపి వేసే ఒక భయంకరమైన ఆపద వారిని
చుట్టు ముట్టింది. వారు తమ ఇళ్ళలో బోర్లాపడి,
పడినట్లే ఉండిపోయారు. (79) సాలిహ్ ఈ విధంగా
అంటూ అక్కడి నుండి తిరుగు ప్రయాణమయ్యాడు.
''ఓ నా జాతి ప్రజలారా ! నేను నా ప్రభువు సందేశాన్ని

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ
صَٰلِحًا ۗ قَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟ ٱللَّهَ مَا لَكُم مِّنْ
إِلَٰهٍ غَيْرُهُۥ ۖ قَدْ جَآءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ هَٰذِهِۦ
نَاقَةُ ٱللَّهِ لَكُمْ ءَايَةً ۖ فَذَرُوهَا تَأْكُلْ فِىٓ أَرْضِ
ٱللَّهِ ۖ وَلَا تَمَسُّوهَا بِسُوٓءٍ فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيمٌ ۝
وَٱذْكُرُوٓا۟ إِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنۢ بَعْدِ عَادٍ وَ
بَوَّأَكُمْ فِى ٱلْأَرْضِ تَتَّخِذُونَ مِن سُهُولِهَا
قُصُورًا وَتَنْحِتُونَ ٱلْجِبَالَ بُيُوتًا ۖ فَٱذْكُرُوٓا۟ ءَالَآءَ
ٱللَّهِ وَلَا تَعْثَوْا۟ فِى ٱلْأَرْضِ مُفْسِدِينَ ۝ قَالَ
ٱلْمَلَأُ ٱلَّذِينَ ٱسْتَكْبَرُوا۟ مِن قَوْمِهِۦ لِلَّذِينَ
ٱسْتُضْعِفُوا۟ لِمَنْ ءَامَنَ مِنْهُمْ أَتَعْلَمُونَ أَنَّ
صَٰلِحًا مُّرْسَلٌ مِّن رَّبِّهِۦ ۚ قَالُوٓا۟ إِنَّا بِمَآ أُرْسِلَ
بِهِۦ مُؤْمِنُونَ ۝ قَالَ ٱلَّذِينَ ٱسْتَكْبَرُوٓا۟ إِنَّا بِٱلَّذِىٓ
ءَامَنتُم بِهِۦ كَٰفِرُونَ ۝ فَعَقَرُوا۟ ٱلنَّاقَةَ وَعَتَوْا۟
عَنْ أَمْرِ رَبِّهِمْ وَقَالُوا۟ يَٰصَٰلِحُ ٱئْتِنَا بِمَا تَعِدُنَآ
إِن كُنتَ مِنَ ٱلْمُرْسَلِينَ ۝ فَأَخَذَتْهُمُ ٱلرَّجْفَةُ
فَأَصْبَحُوا۟ فِى دَارِهِمْ جَٰثِمِينَ ۝ فَتَوَلَّىٰ عَنْهُمْ وَ
قَالَ يَٰقَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ رِسَالَةَ رَبِّى وَنَصَحْتُ
لَكُمْ وَلَٰكِن لَّا تُحِبُّونَ ٱلنَّٰصِحِينَ ۝ وَلُوطًا
إِذْ قَالَ لِقَوْمِهِۦٓ أَتَأْتُونَ ٱلْفَٰحِشَةَ مَا سَبَقَكُم
بِهَا مِنْ أَحَدٍ مِّنَ ٱلْعَٰلَمِينَ ۝ إِنَّكُمْ لَتَأْتُونَ
ٱلرِّجَالَ شَهْوَةً مِّن دُونِ ٱلنِّسَآءِ ۚ بَلْ أَنتُمْ قَوْمٌ
مُّسْرِفُونَ ۝ وَمَا كَانَ جَوَابَ قَوْمِهِۦٓ إِلَّآ أَن قَالُوٓا۟
أَخْرِجُوهُم مِّن قَرْيَتِكُمْ ۖ إِنَّهُمْ أُنَاسٌ يَتَطَهَّرُونَ ۝
فَأَنجَيْنَٰهُ وَأَهْلَهُۥٓ إِلَّا ٱمْرَأَتَهُۥ كَانَتْ مِنَ ٱلْغَٰبِرِينَ ۝

وَأَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا ۖ فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُجْرِمِينَ ﴿٨٤﴾ وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۗ قَالَ
يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ قَدْ
جَاءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ فَأَوْفُوا الْكَيْلَ وَ
الْمِيزَانَ وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ وَلَا تُفْسِدُوا
فِي الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن
كُنتُم مُّؤْمِنِينَ ﴿٨٥﴾ وَلَا تَقْعُدُوا بِكُلِّ صِرَاطٍ
تُوعِدُونَ وَتَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ
بِهِ وَتَبْغُونَهَا عِوَجًا ۚ وَاذْكُرُوا إِذْ كُنتُمْ
قَلِيلًا فَكَثَّرَكُمْ ۖ وَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُفْسِدِينَ ﴿٨٦﴾ وَإِن كَانَ طَائِفَةٌ مِّنكُمْ آمَنُوا بِالَّذِي
أُرْسِلْتُ بِهِ وَطَائِفَةٌ لَّمْ يُؤْمِنُوا فَاصْبِرُوا حَتَّىٰ
يَحْكُمَ اللَّهُ بَيْنَنَا ۚ وَهُوَ خَيْرُ الْحَاكِمِينَ ﴿٨٧﴾

మీకు అందజేసాను. నేను మీ క్షేమాన్నే అభిలషించాను. కాని మీకు శ్రేయోభిలాషులంటేనే గిట్టదు. (80) లూత్‌ను గుర్తుంచుకో అతను తన జాతితో ఇలా అన్నాడు. ''మీరింత అశ్లీలంగా ప్రవర్తిస్తున్నారు. మీకు పూర్వం ప్రపంచంలో ఎవ్వరూ చేయని బూతు చేష్టల్ని చేస్తున్నారు. (81) మీరు స్త్రీలను వదలి పురుషులతో మీ కామాన్ని తీర్చుకుంటున్నారు. వాస్తవంగా మీరు పూర్తిగా మితి మీరి ప్రవర్తిస్తున్నారు. (82) అతని జాతి వారికి ఈ సమాధానం తప్ప మరేమే తోచలేదు.'' ఇలా అన్నారు. ''గెంటివేయండి మీ పట్టణాల నుండి వీళ్ళను, మహా పవిత్రులట''. (83) చివరకు మేము లూత్‌నూ, అతని కుటుంబాన్నీ, అయితే వెనుక ఉండిపోయిన వారిలో ఉన్న అతని భార్యను తప్ప రక్షించాము. (84) ఇంకా వారిపై ఒక వర్షాన్ని కురిపించాము. చూడండి అపరాధుల ముగింపు ఎలా జరిగిందో. (85) మేము ''మద్‌యను'' జాతి వారి వద్దకు వారి సోదరుడు షుఐబ్‌ను పంపాము. అతను ఇలా అన్నారు. ''ఓ నా జాతి ప్రజలారా ! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీ వద్దకు మీ ప్రభువు యొక్క స్పష్టమైన సూచన వచ్చింది. కనుక తూకాన్ని, కొలతలను పూర్తిగా పాటించండి. ప్రజలకు వారి వస్తువుల విషయంలో నష్టం కలిగించకండి. భూమి సంస్కారం జరిగిన తరువాత, అందులో సంక్షోభాన్ని సృష్టించకండి. మీరు విశ్వాసులే అయితే దీనిలోనే మీ శ్రేయస్సు ఉంది. (86) ప్రజలను భయపెట్టటానికీ, విశ్వసించే వారిని అల్లాహ్ మార్గం నుండి నిరోధించటానికీ, రుజామార్గాన్ని వక్రీకరించడానికి, మార్గాలలో బందిపోటు దొంగల్లా పొంచి కూర్చోకండి.. గుర్తుకు తెచ్చుకోండి. ఆ కాలాన్ని అప్పుడు మీరు అల్ప సంఖ్యలో ఉండేవారు. అల్లాహ్ మిమ్మల్ని అధికం చేసాడు. కళ్ళు తెరచిచూడండి. కల్లోలం సృష్టించిన వారి పర్యవసానం ఏమి జరిగిందో. (87) ఏ మార్గదర్శకత్వాన్ని ఇచ్చి నన్ను పంపటం జరిగిందో దానిని మీలోని ఒక వర్గం విశ్వసించి, మరొక వర్గం విశ్వసించలేదు. సరే అల్లాహ్ మన మధ్య తీర్పు చేసేవరకు సహనంతో నిరీక్షించండి. ఆయనే అందరికంటే ఉత్తమంగా తీర్పు చేసేవాడు.

---

వెనుకటి ఆయతుల్లో ఆదమ్ వృత్తాంతం, దాని తరువాత ఏకత్వం, ఆరాధ్యుడు ప్రభువు గురించి పేర్కొనడం జరిగింది. దీని తరువాత తీర్పుదినం ఉందని మరణం తరువాత జీవితం ఉందని లెక్క తీసుకోవడం జరుగుతుందని, పుణ్యాత్ములు స్వర్గంలో ప్రవేశిస్తారని పాపాత్ములు నరకంలో ప్రవేశిస్తారని సాక్షాధారాలతో నిరూపించడం జరిగింది.

ఈ వాక్యాల్లో నూహ్, హూద్, షుఐబ్ మొదలైన ప్రవక్తల గురించి ప్రస్తావిస్తూ వీళ్ళు కూడా వారి జాతులకు ఏకత్వం, తీర్పుదినం కొరకు ఏర్పాట్లు చేసుకోవాలని సందేశం ఇచ్చారు. కాని ఆ జాతుల్లో అధికులు వారి ప్రవక్తలను తిరస్కరించారు. ఈ విధంగా వారు దైవశిక్షకు గురయ్యారు.

వ్యాఖ్యానం : 73 నుండి 87 వాక్యాల వరకు సాలిహ్ ప్రవక్త మరియు అతని సమూద్‌జాతి వృత్తాంతం పేర్కోనబడింది. అరబ్బుల్లోని ఒక వర్గానికి సమూద్ జాతి అని అంటారు. వీరు సమూద్ బిన్ ఆమిర్ యొక్క సంతానం. వీరు ఇబ్రాహీమ్ (అ) కి ముందు, ఆద్‌జాతి తరువాత కాలానికి చెందినవారు. వీరు హిజాజ్ మరియు షామ్ మధ్య భాగం. ''ఖురా'' ప్రాంతానికి చెందిన వారు. వీరు చాలా బలిష్టులుగా ఉండేవారు. వీరు తమ కండబలంతో కొండలను తొలిచి ఇళ్ళు నిర్మించేవారు. ప్రవక్త (స) 9 వ హిజ్రీలో తబూక్ వెళ్తూ వీరి పట్టణాల గుండా ప్రయాణం చేసారు. వీటిని మదాయన్ సాలిహ్ అని అంటారు. ముస్నద్ అహ్మద్ లో అబ్దుల్లాహ్‌బిన్ అమ్ర్ ఇలా వ్యాఖ్యానిస్తున్నారు. ''ప్రవక్త (స) తబూక్ వెళ్తూ సమూద్ జాతి ఇళ్ళ వద్ద ఆగారు. ప్రజలు అక్కడ బావుల్లోని నీళ్ళు త్రాగారు పిండి కలిసి వంటకాలు తయారు చేయసాగారు. కాని ప్రవక్త (స) వారిని వంటకాల గిన్నెలను తిరగవేయమని, పిండిని ఒంటెలకు పెట్టమని ఆదేశించారు. అక్కడ నుండి నడుస్తూ అల్లాహ్ ఒంటె నీరు త్రాగిన బావి వద్దకు వచ్చారు. ఇంకా ప్రవక్త (స) ప్రజలను సమూద్ జాతి గృహాల్లోకి ప్రవేశించవద్దని వారించారు. ఆపై ''అల్లాహ్'' శిక్ష ఎక్కడ మిమ్మల్ని ఆవరిస్తుందో అని భయపడుతున్నాను.'' అని అన్నారు. సాలిహ్ (అ) ఈ జాతిలోని ఒక సాంప్రదాయ కుటుంబంలో జన్మించారు. అల్లాహ్ అతన్ని ఆతని జాతి మార్గదర్శకత్వానికి ప్రవక్తగా నియమించాడు. అతను తన జాతిని ఇతర ప్రవక్తల వలే ఏకత్వాన్ని గురించి ఉపదేశించారు. కాని చాలా తక్కువ మంది, బలహీనమైనవారు అతన్ని విశ్వసించారు. సాలిహ్ (అ) వారిని హెచ్చరించి, దైవభీతిని గురించి ఉపదేశించిన తరువాత వారు ఒక సూచన గురించి డిమాండు చేసారు. '' కొండ లోపలి నుండి ఒంటె బయటికి రావాలి '' అలాగే జరిగింది. కాని మళ్ళీ వారు విశ్వసించలేదు. అధికులు అహంకారంగా, గర్వంగా ప్రవర్తించారు. ఆ ఒంటెను నరికి వేసారు. అప్పుడు సాలిహ్ (అ) ఇలా అన్నారు. ఇప్పుడు మీరందరూ దైవశిక్ష గురించి ఎదురు చూడండి. అల్లాహ్ వారికి బుధవారం, గురువారం, శుక్రవారం మూడు రోజులు గడువు ఇచ్చాడు. దీన్ని గురించి సూరే హూద్ 65 వ వాక్యంలో పేర్కోనడం జరిగింది. అరబిక్............... సాలిహ్ (అ) వారితో మీరు మూడు రోజుల వరకు మీ ఇళ్ళలో లాభం పొందండి. శనివారం నాడు ఉదయం ఒక దైవదూత వారి మధ్య భయంకరమైన కేకవేసాడు. వారి గుండెలు పగిలిపోయాయి. అందరూ చనిపోయారు. ఆ తరువాత సాలిహ్ (అ) శవాల మధ్య నిలబడి ఇలా అన్నారు. ''ఓ నా జాతి ప్రజలారా ! నేను మీకు దైవ సందేశాన్ని అందజేసాను. మీకు లాభం చేకూర్చడంలో ఎటువంటి లోటూ చేయలేదు. కాని మీరు మీ శ్రేయోభిలాషులంటే అయిష్టంగా ప్రవర్తించారు. ఆ తరువాత అక్కడి నుండి వెళ్ళిపోయారు. ప్రవక్త (స) బద్ర్ యుద్ధం తరువాత బావిలో ఉన్న ఖురైష్ శవాలనుద్దేశించి ఇదే విధంగా అనడం జరిగింది.

80 వ వాక్యంలో లూత్ జాతి యొక్క గర్వం, నీచత్వం గురించి ప్రస్తావించడం జరిగింది. ఈనాడు ''ఉర్దున్'' అని పిలువబడే ప్రాంతంలో ఈ జాతి నివసించేది. ఈ ప్రాంతం ఇరాక్ మరియు ఫలస్తీన్ కి మధ్యలో ఉంది. బైబిలులో ఈ జాతి ముఖ్యపట్టణం 'సదూమ్'' గా పేర్కోనబడింది. ఇదే కాకుండా ఇంకా నాలుగు పట్టణాలు ఉండేవి. ఈ పట్టణాల మధ్య మైళ్ళ తరబడి పార్కులుండేవి. లూత్ (అ) కి ఇబ్రాహీమ్ (అ) చిన్నాన్న అవుతారు. చిన్నాన్న తో పాటు ఇరాఖ్ నుండి బయలుదేరి, కొంతకాలం వరకు షామ్, ఫలస్తీన్, ఈజిప్టు ప్రాంతాలలో దైవసందేశ ప్రచారం చేసారు. ఆ తరువాత ప్రవక్త పదవి లభించిన తరువాత మార్గం తప్పిన జాతి సంస్కరణలో నిమగ్నమయిపోయారు. ఖుర్‌ఆన్‌లో చాలా చోట్ల ఈ జాతి నైతిక దురాగతాలనుపేర్కోనడం జరిగింది. కాని ఇక్కడ అన్నిటి కంటే ఘోరమైన నేరాన్ని మాత్రమే పేర్కోనడం జరిగింది. దీని వల్ల అల్లాహ్ శిక్ష వారిని ఆవరించింది. వీరు స్వలింగసంపర్కం చేసేవారు. ఇది మహా పెద్ద నేరం, మహాపాపం, ఇది ప్రకృతికి

విరుద్ధమైనది. అల్లాహ్ సృష్టిలోని జీవులన్నిటిలో ఆడ, మగ, లింగబేధాలు ఉంచాడు. ఆడమగ కలిసి తమ సంతానాన్ని వృద్ధి పరుస్తారు. దీన్నే కుటుంబం అంటారు. కాని వీరు సిగ్గుమాలిన పనులకు, హీనచరిత్రకు, దుర్గుణాలకు అనైతికతకు గురయ్యారు. వీరు నీచ దశకు చేరుకున్నారు. వారిని సంస్కరించడం కూడా కష్టంగా కనబడింది. పరిశుభ్రత అనేది వారిలో నామమాత్రం కూడా లేకుండా పోయింది.

ఈ స్థితికి చేరిన తరువాత వారిని నాశనం చేయడమే తగిన పరిష్కారంగా నిర్ణయించబడింది. సామాజిక జీవితంలో పరిశుభ్రత, నైతిక విలువలు లేని సమాజానికి భూమి పై బ్రతికుండే హక్కు ఏ మాత్రం లేదు. కుళ్ళిపోయిన పండ్లబుట్టలో కొన్ని మంచి పండ్లు ఉన్నంతవరకు ఆ బుట్టను ఉంచడం జరుగుతుంది. అవీ కుళ్ళిపోతే ఆ బుట్టను పారవేయడం జరుగుతుంది. కేవలం లూత్ బంధువుల్లోని కొందరు మాత్రమే అతన్ని విశ్వసించారు. ఆ జాతిలోని మిగతా వారందరూ ఈ దురాగతానికి పాల్పడ్డారు. అతని జాతి వారన్నారు. ''వీరు మమ్మల్ని అపరిశుభ్రమైన వారు అని అంటున్నారు. మరి చెడ్డవాళ్ళలో మంచి వారికేం పని. వీళ్ళు ఇక్కడ నుండి వెళ్ళిపోవాలి. అసలు వీరు ప్రగల్భాలు అహంకారం కారణంగా పలుకుతున్నారు. వీరు తమ్ము తాము అధికులుగా భావించినందువల్ల ఇలా అనే ధైర్యం వీరికి వచ్చింది.

ప్రతి చోట బలవంతులు బలహీనుల్ని ఇలాగే బోధిస్తూ ఉంటారు. మాకు నచ్చనివారు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి అని అంటారు ఫలితం చివరి వాక్యాల్లో వచ్చింది. మేము లూత్‌ని, అతని అనుచరులను రక్షించాము. అతని భార్య వెనుక ఉండిపోయేవారితో ఉండిపోయింది. ఇంకోచోట క్లుప్తంగా ఉంది. లూత్ (అ) భార్య అతని జాతికే చెందినది. కాని ఆమె అవిశ్వాసులవైపే సమర్థించేది. చివరి వరకు వారి వంతే పాడింది. అందువల్లే శిక్ష అవతరించకముందు లూత్‌ను అతని అనుచరులను వలసపొమని ఆదేశిస్తూ అతని భార్యను వెంట తీసుకువెళ్ళొద్దని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత ఆ జాతిపై వర్షం కురిసింది. ఇక్కడ వర్షం అంటే నీళ్ళ వర్షం కాదు. రాళ్ళ వర్షం అని అర్థం. దీని గురించి ఖుర్‌ఆన్‌లో వేరే చోట వివరించడం జరిగింది. ఇదే విధంగా వాళ్ళ పట్టణాలు తిరగవేయబడ్డాయని నాశనం చేయబడ్డాయని తెలియ జేయటం జరిగింది.

87 వ వాక్యంలో షుఐబ్ మరియు అతని జాతి వారిని గురించి ప్రస్తావించడం జరిగింది. మద్‌యన్ అనేది వారి జాతి పేరు. అంటే మద్‌యన్ బిన్ ఇబ్రాహీమ్ అరి అర్థం. షుఐబ్ (అ) ఈ జాతికి చెందినవారే. ఇతని తండ్రిపేరు మీకీల్ వీరి పట్టణం హిజాజ్ మార్గంలో ''మఆన్'' కి సమీపంగా ఉండేది. ఇబ్నెకసీర్ (ర) వీరినే ఖుర్‌ఆన్‌లో ''అయ్‌కావారు'' అని అనడం జరిగిందని వ్యాఖ్యానించారు. కాని ఇక్రమా మరియు సుదీషుఐబ్ ని రెండు జాతులవైపు పంపడం జరిగిందని వ్యాఖ్యానించారు. మద్‌యన్‌వారి ని నిప్పురవ్వలు గల ఒక మేఘం ద్వారా నాశన చేయడం జరిగింది. ఈ జాతి సాటి కల్పించడంతో పాటు ఇతర సామాజిక రుగ్మతల్లో, రోగాల్లో చిక్కుకుంది. వీరితూనికల్లో, కొలతల్లో మోసం చేసేవారు మార్గాల్లో ప్రజలను భయపెట్టి వారి ధనాన్ని దోచుకునేవారు వారి నుండి బలవంతంగా పన్ను వసూలు చేసేవారు. షుఐబ్ (అ) బోధనలను వినగోరే వారిని అడ్డగించి అనేక విధాలుగా హింసించే వారు షుఐబ్ (అ) వారిని ఏకత్వం గురించి బోధించారు. సాటి కల్పించడం నుండి వారించారు. వారిలో అనేక సామాజిక నైతిక బలహీనతలు, దురలవాట్లు ఉండేవి. వారి తప్పులు వారికి తెలియపర్చి వారి ని విసర్జించాలని ప్రోత్సహించడం జరిగింది. వారికి అల్లాహ్ అనుగ్రహాల్ని గుర్తుచేయటం జరిగింది. వారి సంఖ్య చాలా తక్కువగా ఉండేది. అల్లాహ్ వారి సంతతిని వృద్ధి చేసి అధికంగా చేయడాన్ని గుర్తు చేయడం జరిగింది.

# ఎవరు దరిద్రుడు ?

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"దరిద్రుడు అంటే ఎవరో తెలుసా మీకు ?"
సహాబాలు విన్నవించుకున్నారు, "దిర్హములు, దీనార్లు వస్తుసామగ్రి ఏమీలేని వాడిని మేము దరిద్రుడు అని భావిస్తున్నాము."
దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"నా ఉమ్మత్‌లో దరిద్రుడు ఎవరంటే
అంతిమదినం నాడు నమాజ్, రోజా జకాత్‌లతో సహా అన్నిరకాల ఆరాధనల్ని తనవెంట తెచ్చుకుంటాడు కాని వాటితో పాటే అతడు ఎవరినైనా తిట్లు తిట్టి ఉండవచ్చు, ఎవరిపైనైనా అపవాదు వేసి వుండవచ్చు. ఒకరి సొమ్ము హరాం మార్గంలో తిని ఉండవచ్చు. ఒకరి రక్తాన్ని అధర్మంగా చిందించి ఉండవచ్చు, ఎవరినైనా అకారణంగా కొట్టి ఉండవచ్చు, అటువంటప్పుడు అతని పుణ్యాలు ఆ హక్కుదారులకు ఇచ్చి వేయబడతాయి. ఒకవేళ (అతని) పుణ్యాలు అన్నీ ఖర్చయిపోయిన తర్వాత కూడ హక్కులు తీరకపోతే, బాధితుల పాపాలు అతని ఖాతాకు జమ అవుతాయి.
ఇక అతడ్ని నరకంలో పడవేయడం జరుగుతుంది.
(సహీహ్ ముస్లిం గ్రంథంలో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనం)